WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత


# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
ఆదివారం, 15 జూన్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 167
పేజీలు: 08 | వెల: రూ.2:00



## జి-7 సదస్సులో పాల్గొననున్న ప్రధాని మోడీ

**నేటినుంచి మూడ్రోజుల పాటు విదేశీ పర్యటన**

న్యూఢిల్లీ,జూన్14(సాక్ష్యం): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం నాడు మూడు దేశాల పర్యటనకు వెళ్తున్నారు. ఈనెల 15-16 తేదీల్లో సైప్రస్ లో పర్యటిస్తారు. 16-17 తేదీల్లో కెనడాలోని జీ-7 సదస్సులో పాల్గొంటారు. 18న క్రొయేషియా లో పర్యటిస్తారు. కేంద్ర విదేశాంగ శాఖ శనివారంనాడు

మిగతా 2 లో..



## శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్రకు రెడీ

**19న స్పేస్ స్టేషన్‌కు ముహూర్తం ఖరారు**

న్యూఢిల్లీ,జూన్14(సాక్ష్యం): ఇండియన్ ఆస్ట్రోనాట్ గ్రూపు కెప్టెన్ శుభాన్ను శుక్లా అంతరిక్ష ప్రయాణానికి ముహూర్తం ఖరారైంది. జూన్ 19వ తేదీన ఆయన అంతరిక్ష ప్రయాణం చేయనున్నారు. ఫాల్కన్ 9 రాకెట్‌లో ఇంటర్‌నేషనల్ స్పేస్ స్టేషన్‌కు వెళ్లనున్నారు. అక్కడే

మిగతా 2 లో..

# డజన్ల కొద్దీ క్షిపణి దాడులు

పశ్చిమాసియా మరోసారి భగ్గుమంటుంది. నిన్న ఉదయం నుంచి ఇజ్రాయిల్ ఇరాన్ పై బాంబుల వర్షం కురిపిస్తుంది. క్షిపణి, డ్రోన్ దాడులు నేపథ్యంలో ఇరాన్ అను కేంద్రాలు కూలిపోయినట్లు సమాచారం. ఇజ్రాయిల్ పై ఇరాన్ కూడా ప్రతి గాడుల దాడులు జరుపుతోంది. ఈ నేపథ్యంలో మిస్సైల్ దాడులతో ఇరాన్‌లోని టెహ్రాన్ ఎయిర్‌పోర్ట్ కూడా భారీగా మంటలతో ఎగసిపడుతున్న వీడియో వైరల్ అవుతుంది.

### ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య దాడులు తీవ్రతరం

- ఇజ్రాయెల్‌పై క్షిపణులతో విరుచుకుపడిన ఇరాన్
- ఇజ్రాయెల్ దాడులకు ఇరాన్ ప్రతి దాడులు
- బాంబుల వర్షం కురిపించిన టెల్ అవీవ్
- టెల్ అవీవ్, జెరూసలెం లక్ష్యంగా మిస్సైళ్ల దాడి
- అధునాతన ఎఫ్-35 స్టెల్త్ ఫైటర్ జెట్ కూల్చివేత



జెరూసలెం,జూన్14(సాక్ష్యం): ఇరాన్‌పై ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరుతో ఇజ్రాయెల్ చేసిన దాడితో పశ్చిమాసియా భగ్గుమంది. అయితే ఇజ్రాయెల్ దాడులతో తీవ్రంగా దెబ్బతిన్న ఇరాన్, ప్రతిస్పందన దాడులు మొదలుపెట్టింది. టెల్ అవీవ్, జెరూసలెం లక్ష్యంగా మిస్సైళ్ల దాడి చేసింది. పలు లక్ష్యాలపై డజన్ల కొద్దీ క్షిపణి దాడులు చేపట్టింది. వాటిని అడ్డుకునేందుకు ఇజ్రాయెల్ ఇంటర్‌సెప్టార్ కిపణులను ప్రయోగించింది. దీంతో ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య దాడులు తీవ్రమయ్యాయి. అయితే ఇరాన్ చేపట్టిన మిసైల్ దాడుల్లో టెల్ అవీవ్, జెరూసలెంలో పలుచోట్ల బాంబులు పేలుళ్లు చోటుచేసుకోగా, కొందరు గాయపడ్డారు. ఇరాన్ దాడులతో ఇజ్రాయెల్ భూభాగంలో ఒక్కసారిగా సైరన్లు మోగాయి. తమ పౌరులే లక్ష్యంగా ఇరాన్ దాడి చేపట్టినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. తమ దేశ ప్రజలకు ముప్పు పొంచి ఉన్నట్లు చెప్పింది. ఇరాన్ 100కు పైగా క్షిపణులను ప్రయోగించిందని తెలిపింది. వాటిలో చాలా వాటిని కూల్చినట్లు పేర్కొంది. రెండు ఇజ్రాయెల్‌కు చెందిన ఫైటర్ జెట్‌లను కూల్చినట్లు ఇరాన్ చెప్పగా, వాటిని ఖండించింది. అదే సమయంలో ఇరాన్ ప్రతిస్పందన దాడులు

మిగతా 2 లో..

## ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు

- ముడిచమురు ధరలు భారీగా పెరిగే ప్రమాదం
- విమాన రాకపోకలకు సైతం తీవ్ర అంతరాయాలు

జెరూసలెం,జూన్14(సాక్ష్యం): ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు మరో యుద్ధానికి దారి తీస్తాయనే ఆందోళనలు అంతకంతకూ తీవ్రమవుతున్నాయి. ఈ పరిణామాలతో ముడిచమురు ధరలు భారీగా పెరిగే ప్రమాదం ఉండగా, విమాన రాకపోకలకు సైతం తీవ్ర అంతరాయాలు ఏర్పడనున్నాయి. అమెరికాతో ఇరాన్ అణు చర్చలు కూడా నిలిచిపోయినట్లేనని ప్రపంచ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇజ్రాయెల్ చేపట్టిన ఆపరేషన్ లయన్, తర్వాత ఇరాన్ ప్రతీకార దాడులు పూర్తిస్థాయి యుద్ధానికి దారితీస్తుండగా, ఇది ప్రపంచ దేశాలపై అనేక ప్రతికూల ప్రభావాలకు కారణం అవుతున్నాయి. ముఖ్యంగా ముడిచమురు

మిగతా 2 లో..



# ప్రణాళికలు రచించండి

- మీకు ఏం కావాలో నాకు చెప్పండి
- రాష్ట్ర ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది
- ఐటీ పరిశ్రమలాగే సినీ పరిశ్రమను ప్రోత్సహిస్తా
- భారతీయ సినీ పరిశ్రమ అంటే తెలుగు సినీ పరిశ్రమ
- తెలుగు సినీ పరిశ్రమకు హైదరాబాద్ వేదికైంది
- రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా కనిపిస్తుంది
- కానీ అభిమానంగా చూసుకుంటుంది
- అభివృద్ధికి నూటికి నూరు శాతం తోడ్పాటు
- ప్రభుత్వం నడిపేటప్పుడు కొన్ని నిర్ణయాలు తీసుకున్నా
- అవి మిమ్మల్ని ప్రోత్సహించడానికి మాత్రమే
- మీకు సముచిత స్థానం కల్పించడానికి ప్రయత్నం
- పదేళ్ల తరువాత నేడు గద్దర్ పేరుతో అవార్డులు
- గద్దర్ అవార్డుల వేడుకలో సీఎం రేవంత్ రెడ్డి
- **సినీ పరిశ్రమకు రేవంత్ రెడ్డి భరోసా**

హైదరాబాద్,జూన్14(సాక్ష్యం): సినీ పరిశ్రమకు అందించిన గద్దర్ అవార్డుల వేడుకలో రేవంత్ రెడ్డి కీలక ప్రసంగం చేశారు. నంది అవార్డుల స్థానంలో తెలంగాణ గద్దర్ సినిమా అవార్డులను నెలకొల్పినట్లు తెలిపారు. 14 ఏళ్ల తర్వాత ఈ అవార్డులు అందించామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా కనిపిస్తుంది కానీ అభిమానంగా చూసుకుంటుంది. అభివృద్ధికి నూటికి నూరు శాతం తోడ్పాటు అందిస్తుంది. ప్రభుత్వం నడిపేటప్పుడు కొన్ని నిర్ణయాలు తీసుకున్నా అవి మిమ్మల్ని ప్రోత్సహించడానికి.. మీకు సముచిత స్థానం కల్పించడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తుంది' అని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రణాళికలు


మిగతా 3 లో..

## హైటెక్స్‌లో సినీ సందడి

- అట్టహాసంగా గద్దర్ అవార్డుల వేడుక
- తరలివచ్చిన తెలుగు తారా లోకం
- అల్లు అర్జున్, బాలకృష్ణలకు రేవంత్ అవార్డుల అందచేత
- గద్దర్ సినీ అవార్డుల వేడుకలో ఆసక్తికర ఘటన
- సిఎం రేవంత్‌ను ఆలింగనం చేసుకున్న అల్లు అర్జున్
- తగ్గేదేలే అంటూ పుష్ప డైలాగ్..

హైదరాబాద్,జూన్14(సాక్ష్యం): తెలంగాణ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవం హైటెక్స్‌లో ఘనంగా మొదలైంది.

మిగతా 3 లో..



## దుబాయ్ స్కైస్క్రాపర్ అపార్టుమెంట్‌లో భారీ అగ్నిప్రమాదం

మంటల్లో చిక్కుకున్న వేల మంది!?

న్యూఢిల్లీ,జూన్14(సాక్ష్యం): దుబాయ్ 67 అంతస్తుల టైగర్ టవర్ రెసిడెన్షియల్ స్కైస్క్రాపర్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. దుబాయ్ కాలమానం

మిగతా 2 లో..

## సత్తా చాటిన తెలుగు విద్యార్థులు

- నీట్ యూజీ-2025 ఫలితాలు విడుదల
- తెలంగాణ విద్యార్థికి 18వ ర్యాంక్
- రాష్ట్రం నుంచి ఏకంగా 41,584 మంది అర్హత



న్యూఢిల్లీ,జూన్14(సాక్ష్యం): దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నీట్ యూజీ 2025 పరీక్ష ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) అధికారులు ఈ ఫలితాలను అధికారికంగా

మిగతా 2 లో..

## కాళేశ్వరం ముందు అంతా కాకమ్మ కబుర్లు

- అంచనాలు పెంచడంపై కమిషన్ నిజాలు రాబట్టాలి
- మాజీ ఎమ్మెల్సీ ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ డిమాండ్

హైదరాబాద్,జూన్14(సాక్ష్యం): కాళేశ్వరంపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట విచారణకు ఇటీవల హాజరైన వ్యక్తులు.. క్యాబినెట్ నిర్ణయం మేరకే అంతా జరిగిందని చెప్పారని భాజపా నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. తప్పించుకోవడానికే ఇలా కాకమ్మ కథలు చెప్పారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ బహిరంగ విచారణ వద్దని అనడంలోనే అసలు ఉద్దేశం

మిగతా 2 లో..

# విమాన ప్రమాద ఘటనపై ఐదుగురితో కమిటీ

- వివిధ రంగాల నిపుణులతో ఉన్నతస్థాయి దర్యాప్తు
- బ్లాక్‌బాక్స్ విశ్లేషించాక అసలు విషయాలు గుర్తింపు
- భవిష్యత్‌లో ప్రమాదాలు జరక్కుండా లోతుగా అధ్యయనం
- **కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు**



న్యూఢిల్లీ,జూన్14(సాక్ష్యం): అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన దుర్ఘటనను పౌర విమానయాన శాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. విమానయాన భద్రతపై శనివారం ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం దిల్లీలో మీడియాతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలిలో సహాయచర్యలు చేపట్టినట్లు తెలిపారు. గుజరాత్ ప్రభుత్వం, పౌరవిమానయాన శాఖ సంయుక్తంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ఘటన జరిగిన వెంటనే మంటలార్పి.. మృతదేహాలను అక్కడి నుంచి తరలించాం. దుర్ఘటనపై విచారణకు తక్షణమే ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశాం. అవసరమైతే మరికొంత మంది సభ్యులనూ బృందంలో చేరుస్తాం. శుక్రవారం సాయంత్రం ఘటనాస్థలిలో బ్లాక్స్‌బాక్స్ దొరికింది. దానిని విశ్లేషించిన తర్వాత ఏం జరిగిందనేది పూర్తిగా తెలుస్తుందని అన్నారు. అందులో ఏముందో తెలుసుకునేందుకు మేమూ ఆతృతగా ఎదురుచూస్తున్నాం. దుర్ఘటనలో

మిగతా 3 లో..

## విమాన ప్రమాదాలు జరక్కుండే అప్రమత్తం

- అంతర్గత ఆడిటింగ్‌లు.. ప్రత్యేక తనిఖీలు
- ఎయిరిండియా బోర్డు నిర్ణయం
- ప్రమాద బాధితులకు 25లక్షల తక్షణ సాయం

న్యూఢిల్లీ,జూన్14(సాక్ష్యం): గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదం ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై యావత్ ప్రపంచం దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోంది. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఎయిరిండియా బోర్డు అప్రమత్తమైనట్లు తెలుస్తోంది. తమ అన్ని విమానాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు- సంబంధిత వర్గాలు వెల్లడించాయి. విమాన ప్రమాదంలో 274 మంది ప్రాణాలు కోల్పోయిన

మిగతా 3 లో..

# బనకచర్ల దోపిడీని అడ్డుకోవడంలో విఫలం

ముఖ్యమంత్రి, నీటిపారుదల మంత్రుల నిర్లక్ష్యం

కేంద్రం చేయూతనిస్తుంటే ఎంపిలు ఏం చేస్తున్నారు?

**నిలదీసిన మాజీమంత్రి హరీష్ రావు**



హైదరాబాద్,జూన్14(సాక్ష్యం): గోదావరి జలదోపిడీ జరుగుతుంటే ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లుగా ఉందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. దీనిని తక్షణమే అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. కృష్ణా జలాలను అక్రమంగా తరలించడానికి పోతిరెడ్డిపాడు ఎలా మారిందో.. గోదావరి జలాలను తరలించుకుపోవడానికి బనకచర్ల అలా ఉపయోగపడుతుందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌పై హరీశ్‌రావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఏపీ ప్రభుత్వం ముందుకెళుతుంటే తెలంగాణ సీఎం,

మిగతా 3 లో..

## బనకచర్లపై మేము అప్రమత్తంగానే ఉన్నాం

**హరీష్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్**

హైదరాబాద్,జూన్14(సాక్ష్యం): నదీ జలాల హక్కులపై తెలంగాణకు నష్టం చేసింది బీఆర్ఎస్ పార్టీనే అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కృష్ణానది వాటాను కేవలం 299 టిఎంసిలకే పరిమితం చేశారని.. బిఆర్ఎస్ హయాంలోనే


మిగతా 3 లో..

# సంపాదకీయం

## విమానయాన రంగం పురోగమించాలి !

అహ్మదాబాద్ విమాన దుర్ఘటన నుంచి మనం ఎన్నో పాఠాలు నేర్చుకోవాల్సి ఉంది. ప్రధానంగా సాంకేతికంగా మరింత నైపుణ్య సాధించాలి. విమానయాన రంగంలో నైపుణ్యాలకు పెద్దపీట వేయాలి. విమానాలు బయలుదేరే ముందు కనీసం దాని సామర్థ్యం, లోపాలను పరిశీలించి ఓకే చేసిన తరవాతనే ప్రయాణానికి అనుమతి ఇవ్వాలి. ఇప్పటి వరకు అలాగే జరుగుతున్నా తాజా ఘటనతో లోపాలను వెలికి తీయాలి. అలాగే ఎయిరిండియా విమానం కూలడానికి రెండు ఇంజిన్లు ఫెయిల్ అయ్యాయని అంటున్నారు. అది ఢిల్లీ నుంచి బయలుదేరి వచ్చిందని అంటున్నారు. అలాంటప్పుడు ఈ ప్రమాదం ఎలా జరిగిందన్న దానిపై లోతుగా విశ్లేషణ చేయాలి. ఇకపోతే విమానయానరంగ నిపుణులను తయారు చేసుకునే అవసరం ఇప్పుడు వచ్చింది. ఈ రంగంలో ఇంజనీర్లయిన నిపుణుల కొరత ఉన్నట్లు తెలుస్తోంది. 146 కోట్లు ఉన్న దేశ జనాభాకు తగ్గట్లుగా ఇప్పటికీ విమానాలు లేవు. ఉన్నకొద్ది విమానాలు సామాన్యుల అవసరానికి అనుగుణంగా లేవు. ఇంకా విమానాశ్రయాలు నిర్మించాల్సి ఉంది. స్పీడ్ యుగంలో ప్రజలకు విమానయాన ప్రయాణం అందుబాటులోకి రావాలి. నాణ్యమైన సేవలు అందించేలా ఈ రంగాన్ని తీర్చిదిద్దాలి. ఇవన్నీ తర్కిస్తూ...తాజా ప్రమాద ఘటనపై విశ్లేషణ చేయాలి. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై నిపుణులతో చర్చించాలి. ఈ ఘటన ఎందుకిలా జరిగిందో లోతుగా అధ్యయనం చేయాలి. నిజానికి అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన ఒళ్ళు జలదరింపచేస్తోంది. ఆ పెనువిషాదం గుండెలను పిండేస్తున్నది. వందల కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. ఎందరో కలలను చిదిమేసింది. ఎయిరిండియా తప్పిదానికి వందలాది ప్రాణాలు గాల్లో కలిసి పోయాయి. అలవోకగా సముద్రాలను అధిగమించి, సునాయాసంగా వేలాదికిలోమీటర్లు దూసుకుపోవాల్సిన ఈ విమానం నేలకూలడంతో బతుకలు ఛిద్రం అయ్యాయి. నిత్యం వదదలాది విమానాలు క్షేమంగా గమ్యం చేరుస్తున్నాయి. వేలాది మంది తమ గమ్యాన్ని చేరుకుంటున్నారు. ఇలా ఎన్నో కలలతో తమ గమ్యానికి చేరుకుంటామన్న వారి జీవితాలు బుగ్గిగా మారాయి. ఎన్నో ఆశలు, ఆశయాలతో బయలుదేరిన వారంతా అర్థంతరంగా జీవితం చాలించారు. ఇందులో మరో విషాదమేమంటే ఏమీ తెలియని వైద్యవిద్యార్థులు భోజనానికి కూర్చున్న సమయంలో అనుకోని ప్రమాదం పిడుగులా దూసుకువచ్చిపడింది. దీంతో దాదాపు 33మంది మృతి చెందారని అంటున్నారు. నిజంగా వీరికోసం ఎందరో తల్లదండ్రులు కలలుకన్నారు. ఈ ప్రమాంతో ఇప్పటి వరకు 274మంది మృత్యువాత పడ్డారు. మరికొందరు ఇంకా ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వీరంతా అతివిషాదంగా తమ జీవితాన్ని ముగించాల్సివచ్చింది. మహాశక్తిమంతమైన ఇంజన్లు కలిగిన , అత్యాధునిక సాంకేతిక వ్యవస్థలు ఉన్న టాటాలు నడుపుతున్న విమానం లండన్‌లో నిక్షేపంగా దిగడానికి బదులు వందల అడుగులు లేవకుండానే కూలిన ఘటన మనకు గుణపాఠం కావాలి. మొత్తం విమానయాన రంగాన్ని ఆత్మపరిశీలనచేసుకోవాలి. విమానాల ఉత్పత్తి మొదలు సాంకేతకిత వరకు అన్నీ సమగ్ర అధ్యయనం చేయాలి. మాటలకు అందని మహావిషాదం ఇది. పట్టుమని తొమ్మిదివందల అడుగులు కూడా లేవలేక విమానం కుప్పకూలింది. విమాన ప్రమాదాల్లో సగానికి పైగా టేకాఫ్, లాండింగ్ సందర్భాల్లోనే జరుగుతాయి. తొలుత పక్షి ఢీకొన్నదేమోనన్న అనుమానాలూ ఉన్నాయి. టేకాఫ్ సక్రమంగా జరగలేదని, అందుకు తగినంత శక్తి సమకూరలేదని అర్థమవుతూనే ఉంది. ట్యాంక్ నిండా ఇంధనం ఉన్నా, సరఫరా వ్యవస్థల్లో లోపం ఉంటే, ఇంధనం సరిగా చేరక ఇంజన్ విఫలమవుతుంది. ఇంజన్ మీద అత్యంత భారం పడే టేకాఫ్ సందర్భం పైలట్ల నైపుణ్యానికీ, అనుభవానికీ కూడా ఓ విషమపరీక్ష. నిండుగా ఉన్న ఇంధనం నిక్షేపంగా గమ్యానికి చేర్చాల్సింది పోయి విమానం మొత్తం క్షణాల్లో భగ్గున మండేలా తోడ్పడింది. ఆ విమానం వైద్యవిద్యార్థుల హాస్టల్ మీద పడి, అనేక మంది ప్రాణాలు తీసింది. సమగ్ర పరీక్షలు చేయనిదే, ప్రయాణానికి నూరుశాతం అర్హమైనదని నిర్ధారణ కానిదే ఏ విమానమూ గాలిలోకి ఎగరదు. అత్యంత అనుభవజ్ఞులైన పైలట్, కోపైలట్‌కు ఏ మాత్రం అనుమానం కలిగినా ఈ ప్రయాణానికి అంగీకరించేవారే కాదు. ఇంతటి ఘోర ప్రమాదం జరిగిన తరువాత, మొత్తంగా బోయింగ్‌మీద, ప్రత్యేకించి ఈ తరహా విమానాలమీద అనుమానాలు ప్రచారంలోకి రావడం సహజం. ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో ఈ విమానాలు నిక్షేపంగా తిరుగుతున్నాయి. ఎయిర్ ఇండియాను కొనుగోలు చేసిన సందర్భంలో టాటా సంస్థకు సంక్రమించిన విమానాల్లో కొన్నింటికి కాలం చెల్లడంతో వాటి ఆధునికీకరణ కూడా సాగుతోందని అంటారు. గత నెలలోనే నాలుగు వందల మిలియన్ డాలర్ల వ్యయంతో అది మలిదశ కార్యక్రమానికి నడుంబిగించింది. ఈ ప్రమాదం నేపథ్యంలో ఎయిర్ ఇండియా తన విమానాల సంపూర్ణ ప్రక్షాళనకు సిద్ధపడక తప్పదు. విమానాల ఆధునికీకరణకు సంబంధించి దేశీయ విమానయాన సంస్థలు ఎదుర్కొం టున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకొని వాటి తరఫున విదేశాలతో వ్యవహరించడం అవసరం. సాంకేతిక వైఫల్యాల నుంచి మానవ నిర్లక్ష్యం వరకూ ఈ ప్రమాదానికి దోహదం చేసిన అంశాలన్నింటినీ నిక్కచ్చిగా గుర్తించి, కఠినమైన చర్యలను చేపట్టడంతో పాటు, సరైన పరిష్కారాలను సాధించడం అవసరం. దేశీయంగా విమాన సాంకేతికతను బలోపేతం చేసుకోవాల్సిన అసవరం కూడా ఏర్పడింది. మనదశంలో ఐఐటిలు మొదలు అనేక ఇంజనీరింగ్ కాలజీల్లో చదువుతున్న లక్షల మంది యువ విద్యార్థుల్లో విమానరంగ విద్యపై శిక్షణ ఇవ్వాల్సి ఉంది. అలాంటి కోర్సులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఈ రకంగా విద్యకు, ఉపాధికి లంకె వేసి దేశీయంగా విమానయాన రంగాన్ని బలోపేతం చేయాలి. మరిన్ని విమానాశ్రయాలను నిర్మించాలి. ప్రమాదాలపై తక్షణం అధ్యయనం చేయాలి. వాటిని ఆచరించి ముమ్మందు అలాంటివి జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడే మనం సమర్థంగా ముందుకు సాగగలం.

# డజన్ల కొద్దీ క్షిపణి దాడులు



మొదటిపేజీ తరువాయి..

చేపట్టకుముందు ఇజ్రాయెల్ మరోసారి దాడులకు దిగింది. ఇస్ఫహాన్ అణుస్థావరంపై విరుచుకుపడింది. మొత్తం 200 లక్ష్యాలపై దాడిచేసింది. ఎయిర్‌ఫోర్స్ ఫైటర్ జెట్‌లు ఇస్ఫహాన్ ప్రాంతంలోని అణుస్థావరంపై ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రతిస్పందన దాడుల విషయంలో ఆ దేశ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ స్పందించారు. ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారం తీర్చుకుంటానని ప్రతిజ్ఞ చేశారు. తమ సైన్యం దాడికి సిద్ధంగా ఉందని ఖమేనీ అన్నారు. "వారు దాడి చేస్తే అది ముగిసిపోయిందని కీలకమైన ఇజ్రాయెల్ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని క్షిపణి దాడుల తరంగాన్ని ప్రారంభించింది. పశ్చిమాసియా అంతటా ఈ వివాదం తీవ్రమైంది, దీనివల్ల రెండు దేశాలు భారీ నష్టాలను చవిచూశాయి. ఇజ్రాయెల్ వైమానిక దాడులు టెహ్రాన్ సమీపంలోని అణు మరియు %ఖీ%-35 ఫైటర్ జెట్‌లను, మరికొన్ని డ్రోన్‌లను విజయవంతంగా కూల్చివేసినట్లు తెలిపింది. ప్రస్తుతం విమాన పైలట్‌లకు ఏమైంది అనే దానిపై దర్యాప్తు కొనసాగుతోందని, త్వరలో పూర్తి వివరాలు వెల్లడిస్తామని పేర్కొంది. %ఖీ%-35 ఫైటర్ జెట్ ఐదవ తరం అత్యంత అధునాతనమైనదిగా, స్టెల్త్ టెక్నాలజీతో కూడుకున్నదిగా ప్రచారం జరుగుతోంది. దీనిని కూల్చివేయడం ఏ దేశానికైనా గొప్ప సైనిక శక్తి ప్రదర్శనగా చెప్పుకుంటారు. ఈ రకమైన విమానాన్ని కూల్చివేసిన మొదటి దేశంగా ఇరాన్ నిలిచింది. ఈ ఆరోపణలను ఇజ్రాయెల్ సైన్యం ఖండించింది. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ అరబిక్ ప్రతినిధి అవిచై అడ్రై ఒక ప్రకటనలో మాట్లాడుతూ, "ఇరాన్ మీడియా అబద్ధాలు ప్రచారం చేస్తోంది. ఈ వార్త పూర్తిగా నిరాధారమైనది" అని అన్నారు. ఇరాన్ మీడియా నివేదికల ప్రకారం, శుక్రవారం నాడు ఇజ్రాయెల్ కు చెందిన రెండు %ఖీ%-35 స్టెల్త్ ఫైటర్ జెట్‌లను కూల్చివేసినట్లు టెహ్రాన్ పేర్కొంది. ఈ దాడుల్లో ఒక మహిళా పైలట్‌ను కూడా పట్టుకున్నట్లు తెలిపింది. ఇరాన్ ప్రభుత్వ వార్తా సంస్థ తస్నీమ్ ప్రకారం, ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థ ఈ చర్యను చేపట్టింది. భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం కూడా తమ అధికారిక %శ% హ్యాండిల్‌లో ఈ విషయాన్ని పంచుకుంది. పోస్ట్‌లో, "ఇరాన్ వైమానిక రక్షణ దళాలు ఇజ్రాయెల్ కు చెందిన రెండు %ఖీ%-35 ఫైటర్ జెట్‌లను కూల్చివేశాయి. అనేక శత్రు డ్రోన్‌లను అడ్డుకున్నాయి" అని పేర్కొంది.



విరుచుకుపడి లక్ష్యాలను ఛేదించినట్లు చేధించాయి. అక్కడే అణుబాంబుల తయారీ కోసం యురేనియం శుద్ధి ప్రక్రియ జరుగుతోన్నట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. యురేనియం శుద్ధి కోసం వినియోగించే ల్యాబ్‌లు, ఇతర మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసినట్లు తెలిపింది. ఇరాన్‌కు చెందిన పలు ఎయిర్ బేస్‌లను ధ్వంసం అయ్యామని, అవసరమైతే మళ్లీ దాడి చేస్తామని పేర్కొంది. ఇజ్రాయెల్ దాడుల్లో 78 మంది ఇరాన్ పౌర్నులు మరణించారని, 320 మందికి పైగా గాయపడ్డారని ఆ దేశ %ఖచీ% రాయబారి చెప్పారు. మరోవైపు, అనుకోకండి. లేదు. వారు పని ప్రారంభించారు యుద్ధాన్ని ప్రారంభించారు. వారు చేసిన ఈ గొప్ప నేరం నుంచి సురక్షితంగా తప్పించుకోవడానికి మేం వారిని అనుమతించం" అని చెప్పారు. అయితే ఖమేనీ, అధ్యక్షుడి కార్యాలయం సమీపంలోనే దాడులు జరిగినట్లుగా సామాజిక మాధ్యమాల్లో వీడియోలు ప్రత్యక్షమయ్యాయి. దశాబ్దాల వైరం పూర్తి స్థాయి సంఘర్షణగా మారింది. ఇజ్రాయెల్ ఆపరేషన్ రైజింగ్ లయన్‌కు ప్రతీకారంగా, ఇరాన్ ఆపరేషన్ ట్రూ ప్రామిస్‌ను ప్రారంభించింది, సైనిక స్థావరాలపై దాడి చేసి విస్తృత నష్టాన్ని కలిగించాయి. ఇరాన్ 78 మంది పౌరుల మరణాలను మరియు 320 మందికి పైగా గాయపడినట్లు నివేదించింది. ఇరాన్ అగ్రశ్రేణి సైనిక కమాండర్లు మరియు అణు శాస్త్రవేత్తలను తొలగించినట్లు ఇజ్రాయెల్ పేర్కొంది. ఈ వీడియో పూర్తి కథనం, ప్రతిచర్యలు మరియు భౌగోళిక రాజకీయ ప్రభావాన్ని కవర్ చేస్తుంది. ఇరాన్ సైన్యం పబ్లిక్ రిలేషన్స్ కార్యాలయం ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఇందులో తమ దేశం వైమానిక రక్షణ దళాలు శత్రు దేశానికి చెందిన రెండు

## కాళేశ్వరం ముందు అంతా కాకమ్మ కబుర్లు

మొదటిపేజీ తరువాయి..

తెలుస్తోందన్నారు. బండారం బయట పడుతుందని అలా అడిగారని చెప్పారు. అప్పటి సీఎం కేసీఆర్ తప్పులు జరుగుతున్నా సరిచేయలేదని దుయ్యబట్టారు. కాళేశ్వరం బ్యారేజీలు కుంగిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తమ్మిడిహట్టి నుంచి ప్రాజెక్ట్ లొకేషన్‌ను రాజకీయ కారణాలతోనే మార్చారు. అంచనాలు పెంచడంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమాధానాలు రాబట్టాలన్నారు. గత ప్రభుత్వ అవినీతిని బయటపెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదు. షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి ఖాయం అని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు.



## ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు

మొదటిపేజీ తరువాయి..

ధరలు భారీగా పెరగనున్నాయి. బ్రెంట్ క్రూడ్ ధర 9 శాతం పెరిగి, బ్యారెల్ 78 డాలర్లకు చేరుకుంటుందనే అంచనాలు వెలువడుతున్నాయి. ఇరాన్ నుంచి సరఫరాలో అంతరాయాల కారణంగా ముడిచమురు ధరలకు రెక్కలు వస్తున్నాయి. ఫలితంగా డీజిల్, పెట్రోల్ ధరలు కూడా పెరగనున్నాయి. ఇరాన్ నిత్యం 3.3 మిలియన్ బ్యారెళ్ల ముడిచమురు ఉత్పత్తి చేస్తుంది. 1.5 మిలియన్ బ్యారెళ్లను ఎగుమతి చేస్తుంది. ప్రపంచ చమురు వాణిజ్యంలో 20 శాతం హెూర్ముజ్ జలసంధి ద్వారా సాగుతుంది. తమపై దాడులు చేస్తే ఈ రవాణాను అడ్డుకుంటామని గతంలో ఇరాన్ హెచ్చరించింది. ప్రస్తుతానికి సౌదీఅరేబియా, యూఏఐ నుంచి ముడిచమురు సరఫరా తాత్కాలికంగా సమస్యను తీవ్రం కాకుండా అడ్డుకునే అవకాశం ఉంది. ఒకవేళ ఇరాన్ జలసంధిని మూసివేస్తే ముడిచమురు ధరలు 120 డాలర్ల నుంచి 130 డాలర్లకు పెరిగే ప్రమాదం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇజ్రాయెల్ దాడుల తర్వాత ఇరాన్, ఇజ్రాయెల్, ఇరాక్, జోర్డాన్ తమ వాయుమార్గాలను మూసివేశాయి. విమానాలను గ్రౌండ్ చేయగా, ఆయా మార్గాల నుంచి విమానాలను మళ్లించాల్సిన పరిస్థితి తలెత్తింది. ఇరాన్ వాయుమార్గంలో వెళ్లే విమానాలు ఈజిప్ట్, సౌదీ అరేబియా, లేదా తుర్కియే వైపు మళ్లించాల్సిన పరిస్థితి తలెత్తింది. ఆయా దేశాల వాయుమార్గాల మూసివేతలు. ఐరోపా-ఆసియా మార్గాల్లో అంతరాయం కలిగిస్తాయి. గగనతలం మూసివేతల నేపథ్యంలో విమానయాన ఖర్చులు భారీగా పెరగనున్నాయి. అంతేకాదు విమాన సర్వీసులు బాగా ఆలస్యం నడవనున్నాయి. మరీ ముఖ్యంగా గతంలో సివిలియన్ విమానాలు కూల్చివేసిన ఘటనలను దృష్టిలో పెట్టుకొంటే తాజా పరిణామాలు విమాన భద్రతాపరమైన ఆందోళనలను పెంచుతున్నాయి. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య ఘర్షణల కారణంగా ఎయిరిండియా ఒక్కటే 20 విమానాలను దారి మళ్లించింది. పలు దేశాలు తమ గగనతలాలను మూసివేయడం వల్ల ముంబై-లండన్ మార్గం సహా సౌదీ అరేబియా లేదా తుర్కియే మార్గాల్లో రద్దీ పెరుగుతుంది. ఫలితంగా ఎయిర్ ట్రాఫిక్ నియంత్రణపై ఒత్తిడి పెరుగుతుంది. నిర్వహణ ఖర్చులు పెరుగుతుండడం వల్ల ఆయా సంస్థలు టికెట్ ధరలు పెంచే అవకాశం ఉంది. రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-గాజా మధ్య ఘర్షణలతో ఇప్పటికే భారంగా ఉన్న విమానయాన పరిశ్రమ తాజా పరిణామాలతో మరింత ఒత్తిడిని



ఎదుర్కోనుంది. ఇజ్రాయెల్ దాడుల తర్వాత అణు కార్యక్రమంపై అమెరికాతో చర్చలు "అర్థంలేనివి" అని ఇరాన్ ప్రకటించడం దౌత్యపరమైన వైఫల్యానికి దారితీసింది. ఈ క్రమంలో ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య పరస్పర దాడులు మరింత తీవ్రమయ్యేలా కనిపిస్తున్నాయి. మరోవైపు అక్టోబర్ 2023 నుంచి హమాస్‌తో యుద్ధం చేస్తున్న ఇజ్రాయెల్- హెజ్బొల్లా, హూతీలతో పోరాడుతూనే ఉంది. తాజాగా ఇరాన్‌తో ఉద్రిక్తతలు మరిన్ని దేశాలను యుద్ధక్షేత్రంలోకి లాగే ప్రమాదం ఉందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే సౌదీఅరేబియా సహా పలు దేశాలు ఇజ్రాయెల్ చర్యలను ఖండించాయి. మరోవైపు ఇజ్రాలెల్‌లోని టెల్ అవీవ్, జెరూసలెంపై ఇరాన్ దాడులు సైతం విస్తృత యుద్ధ భయాలను పెంచుతున్నాయి. ఈ పరిణామాలు పశ్చిమాసియాను మరింత అస్థిరపర్చడం సహా ప్రపంచ భద్రతనూ ప్రభావితం చేస్తుందనే వాదన కూడా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్, ఇరాన్ సంయమనం పాటించాలని ఐక్యరాజ్యసమితితో పాటు భారత్, చైనా లాంటి దేశాలు పిలుపునిస్తున్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఘర్షణల వల్ల బంగారం ధరలు కూడా భారీగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే, యుద్ధాల సమయంలో పెట్టుబడిదారులు నష్టభయం లేని మార్గాల్లోకి తమ డబ్బులను మళ్లిస్తారు. కనుక సేఫ్ హెవెన్ అయిన బంగారంపై పెట్టుబడులు పెడతారు. దీని వల్ల సహజంగానే బంగారం ధరలు పెరిగే అవకాశం ఉంటుంది. ఇది సామాన్యులకు భారంగా మారుతుంది. సూయజ్ కెనాల్, ఎర్ర సముద్ర మార్గాలను మూసివేత ఫలితంగా భారత్ ఎగుమతులకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉంది. ఇజ్రాయెల్-ఇరాన్ ఘర్షణల వల్ల ఇండియన్ ఎక్స్‌పోర్ట్స్‌ను వేరే మార్గాలకు మళ్లించాల్సి ఉంటుంది. దీని వల్ల ఖచ్చితంగా రవాణా ఖర్చులు పెరుగుతాయి. సూయజ్ కాలువ, ఎర్ర సముద్ర మార్గాలు మూసివేయడం వల్ల ఇండియన్ షిప్స్ కేప్ ఆఫ్ గుడ్ హెూప్‌ను దాటి వెళ్లాల్సి వస్తుంది. దీని వల్ల అవి గమ్యస్థానానికి చేరడానికి 15 నుంచి 20 రోజులు పడుతుంది. ఈ ఆలస్యం మూలంగా ఒక్కో కంటైనర్‌పై 500-1000 డాలర్ల వరకు అదనపు భారం పడుతుంది.

## జి-7 సదస్సులో పాల్గొననున్న ప్రధాని మోడీ

మొదటిపేజీ తరువాయి..

ఈ వివరాలను వెల్లడించింది. ఎంఈఏ వివరాల ప్రకారం, సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి మోదీ ఈనెల 15-16 తేదీల్లో ఆ దేశంలో అధికారిక పర్యటన జరుపుతారు. రెండు దశాబ్దాలుగా ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే ప్రథమం. అధ్యక్షుడు క్రిస్టోడౌలిడెస్‌తో చర్చల అనంతరం లిమాసోల్‌లో వ్యాపార దిగ్గజాలను ఉద్దేశించి మోదీ ప్రసంగిస్తారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పటిష్టతకు మోదీ పర్యటన దోహదం కానుంది. అనంతరం కెనడాకు మోదీ బయలుదేరి వెళ్తారు. కెనడా ప్రధాని మార్క్ కార్నే ఆహ్వానం మేరకు జూన్ 16-17 తేదీల్లో జరిగే జీ-7 సదస్సులో మోదీ పాల్గొంటారు. జీ-7 సదస్సులో మోదీ పాల్గొనడం వరుసగా ఇది ఆరోసారి. సదస్సు సందర్భంగా పలు ద్వైపాక్షిక సమావేశాల్లోనూ ప్రధాని పాల్గొంటారు. ప్రధాని తన పర్యటన చివర్లో క్రొయేషియాలో పర్యటిస్తారు. క్రొయేషియా ప్రధాని ఆండ్రెజ్ ప్లెంకోవిక్ ఆహ్వానం మేరకు జూన్ 18న ఆ దేశంలో అధికారిక పర్యటన జరుపుతారు. క్రొయేషియాలో భారతదేశ ప్రధానమంత్రి ఒకరు పర్యటించనుండటం ఇదే మొదటిసారి. ద్వైపాక్షిక సంబంధాల్లో ప్రధాని పర్యటన ఒక మైలురాయి కానుంది. ప్రధాని ప్లెంకోవిక్, అధ్యక్షుడు జోరన్ మిలనోవిక్‌తో మోదీ సమావేశమవుతారు. యూరోపియన్ యూనియన్ భాగస్వాములతో మరింత పటిష్ట బంధాల గురించి చర్చిస్తారు.

## శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్రకు రెడీ

మొదటిపేజీ తరువాయి..

14 రోజుల పాటు ఉండనున్నారు. ఈ రాకెట్ గత నెలలోనే అంతరిక్షంలోకి వెళ్లాల్సి ఉండింది. అయితే, పలు కారణాల వల్ల ఐదుసార్లు ప్రయాణం వాయిదా పడింది. అన్ని అవరోధాలను దాటుకుని మరికొన్ని రోజుల్లో ఫాల్కన్ 9 అంతరిక్షంలోకి దూసుకెళ్లనుంది. ఫాల్కన్ 9 అంతరిక్ష ప్రయాణంపై ఇస్రో ఓ ప్రకటన విడుదల చేసింది. ఆ ప్రకటనలో.. 'ఫాల్కన్ 9లో లిక్విడ్ ఆక్సిజన్ లీకేజ్ సమస్య ఉ ందని గుర్తించాము. దాన్ని సరిచేశాము. జూన్ 19వ తేదీన ఫాల్కన్ అంతరిక్షంలోకి వెళ్లనుంది' అని పేర్కొంది. త్వరలో ఫాల్కన్ 9 రాకెట్‌లో అంతరిక్షంలోకి వెళుతున్న శుభాన్షు శుక్లాకు నాసా మాజీ ఆస్ట్రోనాట్ 64 ఏళ్ల డాక్టర్ విట్సన్ సాకారం అందిస్తున్నారు. డాక్టర్ విట్సన్‌కు 650 రోజులు అంతరిక్షంలో ఉన్న అనుభవం ఉంది. ఆమె శు భాన్షుకు సలహాలు, సూచనలు చేస్తున్నారు. ఒక వేళ శుభాన్షు విజయవంతంగా అంతరిక్షంలోకి వెళితే.. ఆయన పేరిట రికార్డు నెలకొననుంది. భారతదేశం నుంచి అంతరిక్ష ప్రయాణం చేసిన రెండో వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారు. 1984లో మొదటి సారి భారత్‌కు చెందిన రాకేష్ శర్మ అంతరిక్షంలోకి వెళ్లి వచ్చారు.

## దుబాయ్ స్కైస్క్రాపర్ అపార్టుమెంట్‌లో భారీ అగ్నిప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

ప్రకారం ప్రకారం తొమ్మిదిన్నరకు మంటలు ప్రారంభమయ్యాయి. అగ్ని ప్రమాదం సుమారు 60వ అంతస్తు లేదా అంతకంటే ఎక్కువ ప్రారంభమై, అనేక అంతస్తులకు వ్యాపించింది. సుమారు 3,820 మంది నివాసితులు 764 అపార్ట్‌మెంట్ల నుండి బయటకు వచ్చారు. ఇప్పటి వరకూ ప్రాణనష్టం జరిగినట్లుగా సమాచారం లేదు. కొంతమంది నివాసితులు ఫైర్ అలారంలు పని చేయలేదని, పొగ వాసన , స్నేహితుల నుండి కాల్స్ ద్వారా మాత్రమే అగ్ని ప్రమాదం గురించి తెలిసిందని ఫిర్యాదు చేశారు. మెట్లమార్గాలు దట్టమైన పొగతో నిండిపోవడంతో కొందరు ఎలివేటర్లను ఉపయోగించి బయటకు వచ్చారు. ఇది మరీనా పినాకిల్‌లో మొదటి అగ్ని ప్రమాదం కాదు. 2015 మే 25న, 47వ అంతస్తులోని ఒక అపార్ట్‌మెంట్ కిచెన్‌లో ప్రమాదం కారణంగా అగ్ని సంభవించి, 48వ అంతస్తుకు వ్యాపించింది. ఈ భవనం సమీపంలోని ది టార్చ్ టవర్‌లో కూడా 2015 , 2017లో అగ్ని ప్రమాదాలు సంభవించాయి. అగ్నిప్రమాదం గురించి తెలియగానే దుబాయ్ సివిల్ డిఫెన్స్ బృందాలు రంగంలోకి దిగాయి. ఫైర్ ట్రక్కులు ,అంబులెన్స్‌లు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. దుబాయ్ సివిల్ డిఫెన్స్ బృందాలు మంటల్ని అదుపు చేయడానికి కృషి చేశాయి. భవన డెవలపర్‌తో సమన్వయం చేసి, నివాసితుల కోసం తాత్కాలిక ఆశ్రయ ఏర్పాట్లు చేశారు. ఈ అగ్నిప్రమాదం కారణంగా ట్రామ్ సేవలకు అంతరాయం ఏర్పడింది. దుబాయ్ రోడ్స్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ ) ప్రకారం, అగ్ని ప్రమాదం కారణంగా దుబాయ్ మరీనా స్టేషన్ , పామ్ జుమైరా స్టేషన్ మధ్య ట్రామ్ సేవలు తాత్కాలికంగా నిలిపివేశారు. సమీపంలోని %హీూ+% 218 భవన నివాసితులు కూడా పొగ కారణంగా ఇబ్బందిపడ్డారు. కొందరు తాత్కాలికంగా ఖాళీ చేయవలసి వచ్చింది. అగ్ని ప్రమాదానికి ఖచ్చితమైన కారణం ఇంకా తెలియలేదు. 2015 , 2017లో ది టార్చ్ టవర్‌లో సంభవించిన అగ్ని ప్రమాదాలకు భవనాలపై ఉపయోగించిన ఫ్లామబుల్ క్లాడింగ్ ఒక కారణంగా గుర్తించారు. నివాసితులు, సాక్షులు సోషల్ మీడియాలో వీడియోలు , ఫోటోలను షేర్ చేశారు .

## సత్తా చాటిన తెలుగు విద్యార్థులు

మొదటిపేజీ తరువాయి..



ప్రకటించారు. వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 4వ తేదీన నీట్ యూజీ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇటీవల ప్రాథమిక కీ ని విడుదల చేసి, అభ్యంతరాలను స్వీకరించిన అనంతరం ఎన్‌టీఏ తుది ఫలితాలను వెల్లడించింది. అభ్యర్థులు తమ స్కోర్ కార్డులను ఈమెయిల్ ద్వారా లేదా తమ వ్యక్తిగత లాగిన్ వివరాలతో అప్లికేషన్ నంబర్‌ను ఎంటర్ చేసి చూసుకోవచ్చని ఎన్‌టీఏ సూచించింది. ఈసారి ఫలితాల్లో తెలుగు విద్యార్థులు తమ సత్తా చాటారు. తెలంగాణ నుంచి ఏకంగా 41,584 మంది విద్యార్థులు నీట్‌లో అర్హత సాధించగా, ఆంధ్రప్రదేశ్ నుంచి 36,776 మంది ఉత్తీర్ణత సాధించారు. తెలంగాణకు చెందిన కాకర్ల జీవన్ సాయికుమార్ జాతీయ స్థాయిలో 18వ ర్యాంకును కైవసం చేసుకోగా, షణ్ముఖ నిషాంత్ 37వ ర్యాంకు, మంగరి వరుణ్ 46వ ర్యాంకు, యంద్రపాటి షణ్ముఖ్ 48వ ర్యాంకు సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. ఆంధ్రప్రదేశ్ నుంచి దర్బా కార్తీక్‌రామ్ 19వ ర్యాంకు, కొడవటి మోహిత్ శ్రీరామ్ 56వ ర్యాంకు సాధించి ప్రతిభ కనబరిచారు. దేశంలోని వివిధ వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్, బీడీఎస్, బీఎస్ఎంఎస్, బీయూఎంఎస్, బీహెచ్ఎంఎస్ వంటి కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ పరీక్షకు దేశవ్యాప్తంగా సుమారు 22 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు.

## కాళేశ్వరం ఓ పనికిరాని ప్రాజెక్ట్

### దానికోసం డబ్బులు వృధా చేయరాదు
### అన్నీ తానే అన్న కేసీఆర్ ఇప్పుడు కేబినేట్ అంటున్నారు
### విమర్శలు గుప్పించిన సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని

హన్మకొండ,జూన్14(సాక్ష్యం): ప్రజాధనాన్ని ఇకపై కాళేశ్వరం కోసం ఖర్చు చేయొద్దని సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఈ మేరకు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కూనంనేని సాంబశివరావు కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనికిరాదని, దాన్ని పూర్తిగా రద్దు చేయాలని అన్నారు. కూనంనేని మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరానికి అన్నీ తానే అన్న మాజీ సీఎం కెసిఆర్ ఇప్పుడు సంబంధం లేదంటున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం నిర్మించాక ఒక్క ఎకరాకు అదనంగా నీళ్లు ఇవ్వలేదని, ఎల్లంపల్లి ద్వారానే పంటలకు నీళ్లు అందుతున్నాయని తెలియజేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరాదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల సొమ్మును ఇకపై కాళేశ్వరం కోసం ఖర్చు చేయొద్దని సూచించారు. కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాళేశ్వరం అంటే కేసీఆర్ అన్నోళ్లు ఇప్పుడు నోరు మూసుకున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో అన్నీ తానే అన్న కేసీఆర్ ఇప్పుడు తనకు సంబంధం లేదని ఎందుకు అంటున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు.



మహారాష్ట్ర పర్మిషన్ ఇవ్వలేదని మాజీ మంత్రి హరీష్‌రావు అంటున్నారని చెప్పారు. గతంలో 140మీటర్ల ఎత్తులో తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్ట్ కట్టాలని తాము డిమాండ్ చేశామని గుర్తుచేశారు. కాళేశ్వరం నిర్మించాక ఒక చుక్కనీరు అదనంగా ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. పంటలకు వచ్చేవి ఎల్లంపల్లి నీళ్లేనని స్పష్టం చేశారు కూనంనేని సాంబశివరావు. కేంద్రప్రభుత్వం మానవ హక్కులను ఉల్లంఘిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టుల మృతదేహాలను చూసి కూడా కేంద్రం భయపడుతోందని, మృతదేహాన్ని అప్పగించకపోవడం దారుణమని కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితఎపిసోడ్ ఇప్పుడు రాజకీయాల్లో ఒక కొత్త చర్చకు దారితీసింది. తాజాగాకూనంనేని సాంబశివరావు షాకింగ్ కామెంట్స్ చేశారు. కవిత ప్రకటనతో బీఆర్ఎస్, బీజేపీ పార్టీల మధ్య ఉన్న రహస్య ఒప్పందం బయటపడిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్ షర్మిల స్థితిగతులు ఎలా ఉ న్నాయో.. తెలంగాణలో కవిత పరిస్థితి కూడా అలాగే ఉందని ఆయన విమర్శించారు. పేదలు లేని దేశంగా ఇండియాని చూపాలని మోదీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. నెలకు రూ.8 వేల ఆదాయం ఉంటే ధనికులు ఎలా అవుతారని ప్రశ్నించారు. పేదలను మోదీ ప్రభుత్వం దగా చేస్తోందని ఫైర్ అయ్యారు. నెలకు రూ. 20వేల ఆదాయం ఉన్నా కూడా పేదవారిగానే పరిగణించాలని కూనంనేని సాంబశివరావు కోరారు.

# బనకచర్ల దోపిడీని అడ్డుకోవడంలో విఫలం

మొదటిపేజీ తరువాయి..

నీటిపారుదలశాఖ మంత్రి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బనకచర్ల ప్రాజెక్టు ఏపీ ప్రభుత్వం నిర్మిస్తుంటే.. మన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉంది. ఇప్పటికైనా కళ్లు తెరవండి. ఇంకా ఎక్కువ నష్టం జరగక ముందే గోదావరి–బనకచర్లను అడ్డుకోండి. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ఏ పోరాటానికైనా మేం మద్దతిస్తాం. మీరు ముందుకు రాకపోతే భారాస పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హరీశ్‌రావు తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఈ నెలాఖరుకు టెండర్లు పిలిచేందుకు సన్నద్ధమవుతుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిద్రపోతోంది. ఇరిగేషన్ శాఖామంత్రి ఉ



త్తమ్‌కుమార్‌రెడ్డి ఉత్తుత్తి మాటలు మాట్లాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం పెట్టడానికి రావట్లేదు. కేటీఆర్, ప్రతిపక్ష నేతలపై ఎలా కేసులు పెట్టాలనే దానిపైనే ప్రభుత్వానికి ధ్యాస తప్ప మరోటి లేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. గత రెండు కేంద్ర బడ్జెట్లు చూస్తే ఆంధ్రప్రదేశ్‌కు నిధుల వరద.. తెలంగాణకు గుండు సున్నా. నిధులు ఆంధ్రాకే, నదులు ఆంధ్రాకే.. తెలంగాణకు సున్నా.. ఇదీ ఢిల్లీ పాలకుల వైఖరి అని విమర్శలు చేశారు. నిధుల్లో, నదుల్లో తెలంగాణకు అన్యాయం జరిగినా ఈ రాష్ట్రంలో ఉన్న 8మంది కాంగ్రెస్ ఎంపీలు, 8 మంది భాజపా ఎంపీలు నోరు విప్పడం లేదు. రాష్టానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రుల నుంచి ఎలాంటి స్పందన లేదు. గోదావరి– బనకచర్లకు కేంద్రంలోని భాజపా ప్రభుత్వం నిధులు ఇచ్చి సహకరిస్తోంది. తెలంగాణ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే హక్కు మీకు ఎవరు ఇచ్చారు. 2 టీ–ఎంసీల బాబ్లీ నీటి కోసం చంద్రబాబు 2008లో పెద్ద పోరాటం చేశారు. 200 టీఎంసీలతో అక్రమ ప్రాజెక్టు కడుతుంటే తెలంగాణ ప్రభుత్వం ఎంత పోరాటం చేయాలి. రాజకీయాల కంటే రాష్ట్ర భవిష్యత్తే భారాసకు ముఖ్యం అన్నారు.

## బనకచర్లపై మేము అప్రమత్తంగానే ఉన్నాం

మొదటిపేజీ తరువాయి..

ముచ్చుమర్రి, మాల్యాల నుంచి నీటిని తరలించారని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతలపై అపెక్స్ కౌన్సిల్‌ను మిరెందుకు సంప్రదించలేదని ప్రశ్నించారు. ఎపి రోజూ 3 టిఎంసిలు మళ్లిస్తుంటే కెసిఆర్ చోద్యం చూశారని.. జగన్, కెసిఆర్ మధ్య అవగాహనతోనే తెలంగాణ నీటిని ఎపికి దోచిపెట్టారని పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన ఆరోపణలను మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తోసిపుచ్చారు. గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తున్నాం. జనవరి 22న కేంద్ర జలశక్తి,



ఆర్థికశాఖ మంత్రులకు లేఖ రాశాను. ఆ ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలిపాను. బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ మౌనం వహించలేదు. చట్టపరంగా ముందుకెళ్తున్నాం. హరీశ్‌రావు వాదనలు నిరాధారం, తప్పుదారి పట్టించేలా ఉన్నాయని మండిపడ్డారు. నదీ జలాల హక్కులపై తెలంగాణకు నష్టం చేసింది బీఆర్ఎస్సేనని ఆరోపించారు. పదేళ్ల పాలనా కాలంలో కృష్ణానది వాటాను కేవలం 299 టీఎంసీలకే పరిమితం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే ముచ్చుమర్రి, మాల్యాల నుంచి నీటిని తరలించారు. రాయలసీమ ఎత్తిపోతలపై అపెక్స్ కౌన్సిల్‌ను మిరెందుకు సంప్రదించలేదు. ఏపీ..రోజూ 3 టీఎంసీలు మళ్లిస్తోంటే కేసీఆర్ చోద్యం చూశారు. జగన్, కేసీఆర్ మధ్య అవగాహనతోనే తెలంగాణ నీటిని ఏపీకి దోచిపెట్టారని ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. ఇవన్నీ కప్పిపుచ్చి బనకచర్ల ప్రాజెక్టు గురించి బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు చేసిన ఆరోపణలను చేయడాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తోసిపుచ్చారు. గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తున్నామని ఆయన అన్నారు. జనవరి 22న కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖ మంత్రులకు లేఖ రాశానని.. బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలిపినట్లు– పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ మౌనం వహించలేదని.. ప్రాజెక్టుపై చట్టపరంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. ఈ విషయంలో హరీశ్‌రావు వాదనలు నిరాధారం, తప్పుదారి పట్టించేలా ఉన్నాయని ఉత్తమ్ మండిపడ్డారు.

## ఉగ్రమూకలకు ఎదురొడ్డి ప్రాణార్పణం

శ్రీనగర్,జూన్14(సాక్ష్యం): జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలో జరిగిన పహల్గాం ఉగ్రవాద దాడి ఉదంతంలో ఎదురొడ్డి నిలిచిన ధీరుడి ఆత్మకు శాంతి కలిగే సంఘటన ఇది. పహల్గాంలో ఉగ్రవాదుల చేతిలో చిక్కుకున్న పర్యాటకులను రక్షించే ప్రయత్నంలో స్థానికుడైన సయ్యద్ ఆదిల్ హుస్సేన్ షా మరణించిన సంగతి తెలిసిందే. అతని కుటుంబ సభ్యులను జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఇవాళ కలుసుకున్నారు. దివంగత హుస్సేన్ షా భార్య గుల్నాజ్ అఖ్తర్‌కు ప్రభుత్వ ఉద్యోగమిస్తూ దానికి సంబంధించిన అపాయింట్‌మెంట్ లెటర్ అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు భారత సర్కారుకు ధన్యవాదాలు తెలిపారు. కాశ్మీర్ లోని ఒక పేద కుటుంబంలో జన్మించి, ఇంటర్ చదివిన ఆదిల్.. అమర్‌నాథ్ యాత్ర సమయంలో పహల్గాంకు వచ్చే పర్యాటకుల కోసం పోనీ గైడ్‌గా పనిచేసేవాడు. యాత్రికుల్ని గుర్రంపై తీసుకెళ్లి వాళ్లకి అక్కడి ప్రదేశాలు చూపిస్తూ, వాటి గురించి వివరించేవాడు. ప్రతీ రోజులానే ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో ఉగ్రమూక పర్యాటకులపై కాల్పులు జరుపుతోంది. దీంతో ఆదిల్ ఎంతో ధైర్య సాహసాలతో ఉగ్రవాదుల నుండి తుపాకీని లాక్కొని పర్యాటకుల్ని రక్షించడానికి తన వంతు ప్రయత్నం చేశాడు. దీంతో ఉగ్రమూక ఆదిల్‌ని గన్‌తో కాల్చి పొట్టన బెట్టుకున్నారు. కాగా, ఏప్రిల్ 22న పహల్గాంలో ఐదుగురు సభ్యుల ఉగ్రమూక, అక్కడి మైదానంలో విహరిస్తున్న పర్యాటకులపై కాల్పులు జరిపి 26 మందిని పొట్టనబెట్టు–కున్న సంగతి తెలిసిందే. ఈ మారణహోమానికి ఆదిల్ అహ్మద్ థోకర్ అనే వ్యక్తి కీలకంగా వ్యవహించినట్టు–గుర్తించారు.

# విమాన ప్రమాద ఘటనపై ఐదుగురితో కమిటీ

మొదటిపేజీ తరువాయి..

మరణించిన వారి కుటుంబాల బాధను అర్థం చేసుకోగలను. నా తండ్రి కూడా ప్రమాదంలోనే మరణించారు. ఆ బాధ నాక్కూడా తెలుసు. హోంశాఖ సెక్రెటరీ ఆధ్వర్యంలో మరో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశాం. ప్రత్యేక అధికారులతో, వివిధ రంగాలకు చెందిన నిపుణులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేశాం. సంపూర్ణ దర్యాప్తు జరిపేందుకు ఈ కమిటీ సభ్యులు దోహదపడతారు. నిపుణుల విచారణ పూర్తయ్యాక తగిన సమయంలో మీడియాకు సమాచారమిస్తాం. రెండు నెలల్లోగా విచారణ పూర్తవుతుందని భావిస్తున్నాం. అంతేకాకుండా బోయింగ్ 787 సిరీస్‌ను తరచూ తనిఖీలు చేయాలని ఆదేశించాం అని రామ్మోహన్ నాయుడు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. విమాన ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశారు. గడిచిన రెండు రోజులు భారంగా గడిచిందని.. ప్రమాదంలో ఎవరైనా చనిపోతే ఆ కుటు–ంబం అనుభవించే బాధ తనకు ప్రత్యేకంగా తెలుసన్నారు. విమాన ప్రమాదం జరిగిన వెంటనే నేను సంఘటనా స్థలానికి చేరుకుని చర్యలు చేపట్టాం. ప్రమాదం స్థలాన్ని పరిశీలించాను. గుజరాత్ ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టింది. పౌర విమానయాన శాఖ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుందన్నారు. ఈ ఘటనపై ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెడికల్, ఫోరెన్సిక్, టీమ్‌లతో పాటు ఐదుగురితో ఏఐబీ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. బ్లాక్ బాక్స్‌ను ఇప్పటికే స్వాధీనం చేసుకున్నామని... అందులో ఉన్న సమాచారం కీలకంగా మారనుందని తెలిపారు. బ్లాక్ బాక్స్‌లో ఉన్న సమాచారం



రానున్న రోజుల్లో కీలకమని చెప్పుకొచ్చారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి ఛైర్మన్ నేతృత్వంలో కమిటీ– వేసినట్లు– తెలిపారు. హోంశాఖ కార్యదర్శి, సివిల్ ఏవియేషన్ సెక్రటరీ, గుజరాత్ అధికారులు, పోలీసు కమిషనర్ అహ్మదాబాద్, స్పెషల్ డైరెక్టర్ ఐబీని ఈ కమిటీలో నియమించినట్లు చెప్పారు. విమానాశ్రయం నుంచి 2 కి.మీ దూరం వెళ్లిన తర్వాత.. 650 అడుగుల ఎత్తులో ఉన్నప్పుడే విమానం కూలిపోయినట్లు– పౌరవిమానయాన శాఖ కార్యదర్శి తెలిపారు. అహ్మదాబాద్ ఏటీసీకి పైలట్ మేడే కాల్ ఇచ్చారు. విమాన సిబ్బందిని ఏటీసీ సంప్రదించినా స్పందన రాలేదు. ప్రమాదం జరిగిన వెంటనే సహాయబృందాలు ఘటనాస్థలికి చేరాయి. రెండు గంటల్లో ఉన్నతాధికారుల బృందమంతా ఘటనాస్థలికి చేరుకుంది. గుజరాత్ ప్రభుత్వం తక్షణమే స్పందించి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించింది. సాయంత్రం 6 గంటలయ్యేసరికి అగ్నిమాపక శాఖ మంటలార్పేసింది. ఎస్‌వోపీ ప్రకారం.. తక్షణమే విచారణకు ఆదేశాలు ఇచ్చాం అని ఆయన వివరించారు. అహ్మదాబాద్‌లో ఈనెల 12న జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటన యవత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ప్రమాదంలో మొత్తం 241 మంది ప్రాణాలు కోల్పోగా.. ఒక్కరు మాత్రం మృత్యుంజయుడిగా నిలిచాడు.

# ప్రణాళికలు రచించండి

మొదటిపేజీ తరువాయి..

రచించండి అంటూ రేవంత్ రెడ్డి సినీ ప్రముఖులకు పిలుపునిచ్చారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం సినీ పరిశ్రమను గౌరవించి 1964 లో నంది అవార్డులు ఇవ్వాలని ఆనాడు నిర్ణయం తీసుకుంది. ఆ అనవాయితీ ఉమ్మడి రాష్ట్రంలో కొనసాగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల తరువాత ఇవాళ గద్దర్ పేరుతో అవార్డులు అందిస్తున్నాం. భారతీయ సినీ పరిశ్రమ అంటే తెలుగు సినీ పరిశ్రమ. తెలుగు సినీ పరిశ్రమకు హైదరాబాద్ వేదికైంది' అని రేవంత్ రెడ్డి తెలిపారు. 'రాష్ట్ర ప్రభుత్వం కొంత కఠినంగా కనిపించినా అది మీ అభివృద్ధి కోసమే' అని చెప్పారు.'మీకు ఏం కావాలో నాకు చెప్పండి%ా% రాష్ట్ర ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది' అని సినీ పరిశ్రమకు రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఐటీ పరిశ్రమలాగే సినీ పరిశ్రమను ప్రోత్సహిస్తామని ప్రకటించారు. 2047 విజన్ డాక్యుమెంట్ లో సినీ పరిశ్రమ అభివృద్ధికి ఒక అధ్యాయం ఉంటుందని తెలిపారు. '2047 నాటికి రాష్ట్ర ఏకానమీని 3




మిలియన్ డాలర్లకు చేరుస్తాం' అని చెప్పారు. 'గద్దరన్న అంటే ఒక విప్లవం.. ఒక వేగుచుక్క. గద్దరన్న మాకు ఒక స్ఫూర్తి' అని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి మీ అందరి సహకారం ఉండాలని కోరుతున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో గద్దరన్న స్ఫూర్తి ఉంటుందని చెప్పారు.

## హైటెక్స్‌లో సినీ సందడి

మొదటిపేజీ తరువాయి..

దాదాపు దశాబ్దం తరవాత మళ్లీ సినిమా పండగ జరగడంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు– పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్‌రాజు, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. సినీ ప్రముఖులు బాలకృష్ణ, అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ, నాగ్ అశ్విన్, సుకుమార్, మణితర్నం, సుహాసిని తదితరులు సందడి చేశారు. పలువురు విజేతలకు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి అవార్డులు అందజేశారు. ఉత్తమ హీరో అవార్డును పుష్పకు గాను హీరో అల్లు అర్జున్‌కు సిఎం రేవంత్ రెడ్డి అందించారు. మెమెంటోతో పాటు నగదు పరుస్కారం అందచేశారు. అలాగే బాలకృష్ణకు ఎన్టీఆర్ మెమోరియల్ అవార్డును అందచేశారు. ఈ సదర్భంగా అవార్డును అందించినందుకు అల్లు అర్జున, బాలకృష్ణలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరంపర కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి సినీ ,రాజకీయ ప్రముఖులు భారీగా తరలి వచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్ గా హాజరయ్యారు. నేషనల్ అవార్డ్ విన్నార్ , 2024 పుష్ప 2కి బెస్ట్ యాక్టర్ గద్దర్ అవార్డ్ విన్నర్ అల్లు అర్జున్ కూడా అటెండ్ అయ్యారు. ఫంక్షన్ లోకి వస్తుండగా మీడియాతో అల్లు అర్జున్ పుష్ప స్టైల్ లో తగ్గేదేలే అంటూ సింబాలిక్ గా చూపించాడు. హీరోలు అల్లు అర్జున్, బాలకృష్ణ, విజయ్ దేవరకొండ, నిర్మాతలు దిల్ రాజ్, అల్లు అరవింద్, సీనియర్ హీరోయిన్స్ సుహాసినీ, జయసుధ, జయప్రద, సింగర్ సునీత, మంగ్లీ.,దర్శకులు రాజమౌళి, సుకుమార్, మురళీ మోహన్, కీరవాణి, సింగర్ రేవంత్ తదితరులు హాజరయ్యారు. ఈ వేడుక ప్రారంభమైన కొద్ది సేపటికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి, హీరో అల్లు అర్జున్ హాగ్ చేసుకోవడం ఈ కార్యక్రమంలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. తమన్ మ్యూజిక్ షో, స్పెషల్ డాన్స్‌లు ఆకట్టుకున్నాయి. దేశ వ్యాప్తంగా తగ్గేదేలే డైలాగ్ ఎంత ఫేమస్ ప్రత్యేక చెప్పాల్సిన పనిలేదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నంది అవార్డులు ఇవ్వగా 2014 నుంచి ఆ పక్రియ ఆగిపోయింది. మళ్లీ 10 ఏండ్ల తర్వాత ఇప్పుడు గద్దర్ అవార్డ్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పురస్కారాలను అందిస్తోంది. 2014 నుంచి 2024 వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన సినిమాలకు, నటు–లు, దర్శకులు, టెక్నిషియన్లకు ప్రభుత్వం అవార్డులను ప్రకటించిన సంగతి తెలిసిందే.. సీఎం రేవంత్ రెడ్డి ఉత్తమ నటీనటులకు అవార్డులు ప్రదానం చేసారు. వేడుకలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. ఈ వేడుకలో సీఎం రేవంత్ రెడ్డి, స్టార్ హీరో అల్లు అర్జున్ ఒకరినొకరు హగ్ చేసుకున్నారు. ఈ సీన్ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. తరవాత బాలకృష్ణ కూడా అవార్డును అందుకున్నారు. ఇద్దరూ సిఎం రేవంత్‌ను ఆలింగనం చేసుకున్నారు. కాగా, హైదరాబాద్‌లోని హైటె–క్స్ వేదికగా జరుగుతోన్న గద్దర్ సినీ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర సినిమాటోగ్రఫి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజ్, ఎఫ్‌డీసీ ఎండి హరీశ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ వేడుకకు సినీ, రాజకీయ ప్రముఖులు భారీగా తరలివచ్చారు. హీరోలు అల్లు అర్జున్, బాలకృష్ణ, విజయ్ దేవరకొండ, నిర్మాతలు దిల్ రాజ్, అల్లు అరవింద్, సీనియర్ హీరోయిన్స్ సుహాసినీ, జయసుధ, హేమా మాలిని, సింగర్ సునీత, దర్శకులు రాజమౌళి, సుకుమార్, మురళీ మోహన్, కీరవాణి, సింగర్ రేవంత్, ఎస్‌జే సూర్య తదితరులు హాజరయ్యారు. ఈ వేడుక ప్రారంభమైన కాసేపటికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు.
అనంతరం అందరికి కరచాలనం చేసుకుంటూ వెళ్లారు. ఈ సందర్భంగానే హీరో బాలకృష్ణ, అల్లు అర్జున్ సీఎం రేవంత్ రెడ్డిని ఆలింగనం చేసుకున్నారు. హీరో అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో అల్లు అర్జున్ పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేయగా.. బన్నీ జైలుకు కూడా వెళ్లారు. దీంతో అల్లు అర్జున్‌ను సీఎం రేవంత్ రెడ్డి కావాలనే టార్గెట్ చేశారని ఆరోపణలు వినిపించాయి. కానీ, ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో పుష్ప సినిమాకు గానూ అల్లు అర్జున్ బెస్ట్ యాక్టర్ అవార్డుకు ఎంపికయ్యాడు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి బన్నీని టార్గెట్ చేయలేదని.. తొక్కిసలాట ఘటనలో చట్టం తన పని తాను చేసుకోపోయిందని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకవేళ సీఎం రేవంత్ రెడ్డి అల్లు అర్జున్‌ని టార్గెట్ చేసి ఉంటే గద్దర్ అవార్డుకు ఎలా ఎంపిక చేస్తారు..? ఎందుకు అల్లు అర్జున్‌తో ఇంత అప్యాయంగా ఉంటారు..? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గద్దర్ అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో సీఎం రేవంత్ రెడ్డి, అల్లు అర్జున్ అప్యాయంగా హగ్ చేసుకోవడంతో ఇద్దరి మధ్య విభేదాలు ఉన్నాయన్న పుకార్లకు తెరపడింది.
ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. 2014 నుంచి 2024 వరకు మొత్తం 30 సినిమాలకు ప్రభుత్వం గద్దర్ అవార్డులు ప్రకటించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నంది అవార్డులు ఇవ్వగా 2014 నుంచి ఆ పక్రియ ఆగిపోయింది. మళ్లీ 10 ఏండ్ల తర్వాత ఇప్పుడు గద్దర్ అవార్డ్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పురస్కారాలను అందిస్తోంది. 2014 నుంచి 2024 వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన సినిమాలకు, నటు–లు, దర్శకులు, టెక్నిషియన్లకు ప్రభుత్వం అవార్డులను ప్రదానం చేసింది.

## విమాన ప్రమాదాలు జరక్కుండే అప్రమత్తం

మొదటిపేజీ తరువాయి..

నేపథ్యంలో అంతర్గత ఆడిట్ నిర్వహించాలని ఎయిరిండియా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. విమానాల కండీషన్, వాటి నిర్వహణ పద్ధతులు, ఇలా వివిధ శాఖలపై సమీక్ష కూడా చేయించడంపై ఎయిరిండియా ఛైర్మన్, సీఈవో సిద్ధమయ్యారు. భద్రతా ఆడిట్ నిర్వహణకు ఎయిరిండియా బోర్డును ఆదేశించారని తెలుస్తోంది. అంతేకాకుండా ఈ ఘటనపై మరో విచారణ చేపట్టనుంది. ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగుపరచడం, వారిని సమగ్ర శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందించడంపై దృష్టి పెట్టింది. విమాన ప్రమాదంపై అన్ని దర్యాప్తు సంస్థలకు సహకరిస్తామని ఎయిరిండియా పేర్కొంది. కాగా.. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఫ్లయిట్ నెంబర్ ఏఐ–171 విమానం ఇటీ–వల కూలిపోయిన సంగతి తెలిసిందే. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. ఈ ప్రమాదంలో 274 మంది మృతి చెందారు. అయితే.. ఈ ప్రమాదంపై స్వయంగా దర్యాప్తు చేపట్టేందుకు ఎయిరిండియా సిద్ధమైంది. ఇలాంటి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర తనిఖీలు చేపడుతోంది. విమాన ప్రమాద బాధితులకు ఎయిర్ ఇండియా సంస్థ తక్షణ ఆర్థిక సాయం ప్రకటించింది. మధ్యంతర సాయం కింద బాధితులకు రూ.25 లక్షలు ఇవ్వనున్నట్టు ప్రకటించింది. బాధితులకు గతంలో టాటా సన్స్ ప్రకటించిన రూ. కోటి ఆర్థిక సాయానికి ఇది అదనమని పేర్కొంది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఎయిర్ ఇండియా పోస్టు పెట్టింది. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు తాము అన్ని రకాలుగా అండగా ఉంటామని ఎయిర్ ఇండియా పేర్కొంది. బాధిత కుటుంబాలకు సాయం కోసం క్షేత్రస్థాయిలో తమ బృందాలు కృషి చేస్తున్నాయని తెలిపింది. ఇందులో భాగంగానే మధ్యంతర ఆర్థిక సాయం ప్రకటించినట్టు– వెల్లడించింది. ప్రమాద ఘటన తమను ఎంతో కలచివేసిందని పేర్కొంది.

## 42శాతం బీసీ రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు

హైదరాబాద్,జూన్14(సాక్ష్యం): బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తే ఊరుకోబోమని రేవంత్ సర్కారును ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. తెలంగాణ జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్‌లో పెద్ద సంఖ్యలో చేరారు. వారికి కండువా కప్పి తెలంగాణ జాగృతిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సామాజిక తెలంగాణ సాధనకు విద్యార్థి లోకం కదిలిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు ముందు వరుసలో ఉండి కొట్లాడారని.. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించారన్నారు. అదే స్ఫూర్తితో సామాజిక తెలంగాణ సాధన ఉద్యమంలో విద్యార్థులు ముందు వరుసలో ఉండాలని.. సామాజిక తెలంగాణను సాధించడానికి విద్యార్థులు నడుం బిగించాలన్నారు. బీసీ బిల్లులు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండగానే.. స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలన్న ఆలోచన సరికాదన్నారు. బీసీలకు 42 రిజర్వేషన్లకు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కర్నాటకలో కులగణన ఎలా చేయాలో అక్కడి సీఎం సిద్దరామయ్యకు నేర్పించానని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నారని.. సీఎం ఈ ప్రకటన చేసిన గంట సేపటికే కాంగ్రెస్ అధికారికంగా ఒక ఫొటో విడుదల చేసిందని.. ఆ ఫొటోలో రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, సిద్దరామయ్య, డీకే శివకుమార్ ఉన్నారని.. రేవంత్ రెడ్డి మాత్రం లేరన్నారు. దీన్ని బట్టే రేవంత్ రెడ్డి ఎన్ని అబద్దాలు ఆడుతున్నారో అర్థమవుతుందన్నారు. రాహుల్ గాంధీ దర్శనం లేక సీఎం రేవంత్ రెడ్డి విలవిలలాడు తున్నారని.. దర్శనాల సంగతి పక్కనబెట్టి ప్రజా సమస్యలపై సీఎం దృష్టిపెట్టాలని సూచించారు. ఆర్ఎస్ఎస్ స్కూల్, టీడీపీ కాలేజీలో చదువుకున్నానని.. జాబ్ కాంగ్రెస్ లో చేస్తున్నానని సీఎం అన్నారని.. చేస్తున్న జాబ్‌లో కూడా రేవంత్ రెడ్డికి పాస్ మార్కులు రావడం లేదని ఎద్దేవా చేశారు. ఢిల్లీకి వెళ్లడంలో రేవంత్ రెడ్డి హాఫ్ సెంచరీ చేశారని.. కనీసం మంత్రివర్గాన్ని కూర్పు చేసుకోలేని సీఎం రేవంత్ రెడ్డి అని.. ఇంత అసమర్థ, బలహీన ముఖ్యమంత్రిని గతంలో ఎప్పుడూ చూడలేదని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో చివరి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి కూడా ఇంత బలహీనంగా లేకుండేనని.. తెలంగాణ ఆత్మగౌరవాన్ని రేవంత్ రెడ్డి ఢిల్లీలో తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలు, విద్యారంగ పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని.. దాదాపు రూ.8వేల కోట్ల మేర ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిలు ఉన్నాయని.. తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.


### ఐబిసి, 2016 క్రింద అమ్మకపు నోటీసు

**సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్ (ఇన్‌లిక్విడేషన్)**

CIN -U27100TG2007PLC056809

లిక్విడేటర్ కార్యాలయం: # 6-3-249/6, "అల్కాజార్ ప్లాజా & టవర్స్", రోడ్ నెం. 1, బంజారా హిల్స్, హైదరాబాద్ 500 034, ఇమెయిల్ - cirp.sbil@gmail.com

మెస్సర్స్ సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్ (ఇన్‌లిక్విడేషన్) లిక్విడేషన్ ఎస్టేట్‌లో భాగమైన CIN-U27100TG2007PLC056809 కలిగిన ఈ క్రింది ఆస్తులు మరియు ఆస్తులను లిక్విడేటర్ ద్వారా ఇ-వేలం ద్వారా "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా", "ఏదయితే ఉందో అది", నో రికోర్స్ ప్రకారం క్రింద ఇవ్వబడిన పట్టికలో పేర్కొన్న వివరాల ప్రకారం అమ్మకానికి ఉంచారు: ఆప్షన్ A లేదా ఆప్షన్ B లేదా ఆప్షన్ C లేదా ఆప్షన్ D

**వేలం తేదీ: 10.07.2025** గురువారం ప్రతి ఎంపికకు సంబంధించి పేర్కొన్న సమయాల్లో

| వివరణ | రిజర్వ్ ధర (రూ.) | ఇఎండి (తిరిగి చెల్లించదగినది) (రూ.) | బిడ్ ఇంక్రిమెంట్ అమౌంట్ (రూ) |
|---|---|---|---|
| **Option A** **వేలం తేదీ మరియు సమయం: 10.07.2025** గురువారం IST ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 12:00 వరకు | | | |
| IBBI (లిక్విడేషన్ ప్రాసెస్) నిబంధనలు, 2016 యొక్క రెగ్యులేషన్ 32A మరియు 33(1) తో చదవబడిన రెగ్యులేషన్ 32(e) ప్రకారం కంపెనీ అమ్మకం గోయింగ్ కన్సర్న్ ప్రాతిపదికన. | 3,28,05,000 | 32,80,500 | 1,00,000 |
| **Option B** **వేలం తేదీ మరియు సమయం: 10.07.2025** గురువారం IST ఉదయం 12:30 నుండి మధ్యాహ్నం 01:30 వరకు | | | |
| IBBI (లిక్విడేషన్ ప్రాసెస్) నిబంధనలు, 2016 లోని రెగ్యులేషన్ 32A మరియు 33(1) తో చదవబడిన రెగ్యులేషన్ 32(f) ప్రకారం కార్పొరేట్ రుణగ్రహీత వ్యాపారాన్ని అమ్మకం గోయింగ్ కన్సర్న్ ప్రాతిపదికన | 3,28,05,000 | 3,28,05,000 | 1,00,000 |
| **Option C** **వేలం తేదీ మరియు సమయం: 10.07.2025** గురువారం IST ఉదయం 2:00 నుండి మధ్యాహ్నం 03:00 వరకు | | | |
| భూమి: నాగర్జుపల్లి గ్రామంలో 9.67 ఎకరాలు (పారిశ్రామిక భూమి) మార్టూరు మండలం, ప్రకాశం జిల్లా డాక్యుమెంట్ ప్రకారం కానీ ఇప్పుడు అది బాపట జిల్లాలో ఉంది. | 2,77,02,000 | 27,70,200 | 1,00,000 |
| **Option D** **వేలం తేదీ మరియు సమయం: 10.07.2025** గురువారం IST ఉదయం 03:30 నుండి మధ్యాహ్నం 04:30 వరకు | | | |
| భూమి కాకుండా (ఆర్థిక ఆస్తులు మరియు కనిపించని ఆస్తులు) | 51,03,000 | 5,10,300 | 50,000 |

1. ఈ-వేలం దిగువ సంతకందారు ద్వారా ఈ-వేలం ప్లాట్‌ఫామ్ https://ibbi.baanknet.com ద్వారా జరుగుతుంది (ఒక్కొక్కటి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో).
2. వేలం **'ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా, ఉన్నది ఉన్నట్లుగా మరియు ఏదయితే ఉందో అది"** "ఎటువంటి రికోర్స్ లేకుండా" ఉంటుంది.
3. EMDని ఎలక్ట్రానిక్ ప్లాట్‌ఫామ్ ద్వారా మాత్రమే చెల్లించాలి.
4. బిడ్‌ను సూచించిన ఫార్మాట్‌లో మాత్రమే ఆన్‌లైన్ మోడ్‌లో సమర్పించాలి. బిడ్ ఫారమ్‌ను https://ibbi.baanknet.com వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
5. ఈఎండీ మరియు టెండర్ పత్రాల సమర్పణకు చివరి తేదీ & సమయం **08.07.2025** న **సా॥ 05:00 గం॥లు**
6. ఆప్షన్ A కోసం మొదటి వేలం నిర్వహించబడుతుంది: ఆప్షన్ A కోసం బిడ్డర్లు లేకుంటే, ఆప్షన్ B కోసం బిడ్‌లు అనుమతించబడతాయి, ఆప్షన్ B కోసం బిడ్డర్లు లేకుంటే, ఆప్షన్ C కోసం బిడ్‌లు అనుమతించబడతాయి, ఆప్షన్ C కోసం బిడ్డర్లు లేకుంటే, ఆప్షన్ D కోసం బిడ్‌లు అనుమతించబడతాయి. ఆప్షన్ A కోసం వేలం విజయవంతమైతే, అప్పుడు ఆప్షన్ B, C & D వేలం రద్దు చేయబడుతుంది, ఆప్షన్ ఎ విఫలమైనా ఆప్షన్ B కోసం వేలం విజయవంతమైతే, ఆప్షన్ C & D వేలం రద్దు చేయబడుతుంది, ఆప్షన్ B విఫలమైనా ఆప్షన్ C కోసం వేలం విజయవంతమైతే, ఆప్షన్ D వేలం రద్దు చేయబడదు మరియు దీనికి విరుద్ధంగా కూడా జరుగుతుంది.
7. చివరి 5 నిమిషాల్లో ఏదైనా ఆఫర్ అందితే, వేలం స్వయంచాలకంగా మరో 5 నిమిషాలు పొడిగించబడుతుంది.
8. ఇఎండిని డిపాజిట్ చేసే లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ సృష్టించడంలో సహాయం కోరిన ఉద్దేశించిన బిడ్డర్ support.baanknet@psballiance.com కు వ్రాయవచ్చు లేదా టోల్ ఫ్రీ నంబర్ 8291 220 220 ను సంప్రదించవచ్చు.
9. విజయవంతం కాని బిడ్డరకు ఇఎండి మొత్తాన్ని తిరిగి చెల్లించడం జరుగుతుంది.
10. ఆన్‌లైన్ వేలం ముగింపులో అత్యధిక ఆఫర్ (రిజర్వ్ ధర కంటే ఎక్కువ) సమర్పించిన బిడ్డర్‌ను లిక్విడేటర్ ఆమోదానికి లోబడి విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటిస్తారు మరియు SCC మరో తొంభై రోజులు పొడిగించిన డిమాండ్ నుండి తొంభై రోజులలోపు బ్యాలెన్స్ సేల్ పరిగణనను అందించమని ఆహ్వానించబడతారు. ముప్పై రోజుల తర్వాత చేసిన చెల్లింపులపై 12% వడ్డీ రేటు ఉంటుంది. కోడ్ మరియు దాని కింద వర్తించే నియమాలు మరియు నిబంధనల ప్రకారం ఏదైనా లేదా అన్ని ఆఫర్‌లను తిరస్కరించే హక్కు లిక్విడేటర్‌కు ఉంది.
11. అమ్మకాన్ని నిర్ధారించి, లెటర్ ఆఫ్ డిమాండ్ జారీ చేసిన తర్వాత, కొనుగోలుదారు అమ్మకపు ధరలో 25%, EMDతో సహా వెంటనే డిపాజిట్ చేయాలి మరియు మిగిలిన అమ్మకపు పరిహారాన్ని 75% లెటర్ ఆఫ్ డిమాండ్ జారీ చేసిన 90 రోజులలోపు మరియు SCC పొడిగించిన విధంగా చెల్లించాలి. కొనుగోలుదారు సకాలంలో మొత్తాలను చెల్లించడంలో విఫలమైతే, లిక్విడేటర్ ఇప్పటివరకు జమ చేసిన మొత్తాలను జప్తు చేసే హక్కును కలిగి ఉంటారు.
12. ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం www.baanknet.comలో అందుబాటులో ఉన్న పూర్తి ఇ-వేలం ప్రక్రియ పత్రాన్ని చూడండి లేదా support.baanknet@psballiance.comకు వ్రాయండి లేదా టోల్ ఫ్రీ నంబర్ 8291 220 220ని సంప్రదించండి లేదా cirp.sbil@gmail.com ఫోన్ నంబర్ 9959223615 వద్ద లిక్విడేటర్‌కు ఇమెయిల్ పంపడం ద్వారా కూడా పొందవచ్చు.
13. ఆసక్తిగల బిడ్డర్లు పైన పేర్కొన్న వెబ్‌సైట్‌లను సందర్శించి బిడ్‌ను సమర్పించాలని అభ్యర్థించారు.
14. ఇ-వేలం యొక్క ఏవైనా నిబంధనలు మరియు షరతులను అంగీకరించడానికి, రద్దు చేయడానికి లేదా పొడిగించడానికి లేదా సవరించడానికి లిక్విడేటర్‌కు హక్కు ఉంది.
15. కాగోరు బిడ్డర్లు కోడ్ యొక్క సెక్షన్ 29A కింద వర్తించే మేరకు ఎటువంటి అనర్హతకు గురికావడం లేదని మరియు ఏ దశలోనైనా అనర్హులుగా తేలితే, డిపాజిట్ చేసిన డబ్బును జప్తు చేస్తామని హామీ ఇవ్వాలి.
16. ఈ-వేలం నోటీసు లేదా ఈ ఇ-వేలం నోటీసుకు సంబంధించిన ప్రాసెస్ డాక్యుమెంట్‌లో ఏవైనా అనుబంధం/స్పష్టతలు & మార్పులు కార్పొరేట్ రుణగ్రహీత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయబడతాయి (ఎటువంటి బహిరంగ ప్రకటన లేదా పేపర్ ప్రచురణ లేదా మరే ఇతర పద్ధతి చేయబడదు.

డా. కొండపల్లి వెంకట శ్రీనివాస్
Reg.No.IBBI/IPA-001/IP-POO520/2017-18/10945
లిక్విడేటర్, సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్
Email: cirp.sbil@gmail.com

ప్రదేశం : హైదరాబాద్
తేది : 14.06.2025

# అభివృద్ధికి ఆమడ దూరంలో... హౌసింగ్ బోర్డ్ కాలనీ



**- కాలోని ఏర్పడి 25 ఏళ్లు గడిచిన మౌలిక సదుపాయాలు శూన్యం...**

**- చినుకు పడితే రోడ్లన్నీ చిత్తడి**

**- పాలకుల పాప మో కాలనీవాసుల శాప మో...**

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ (14):
ఆర్మూర్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ ఏర్పడి సుమారు 25 సంవత్సరాలు పూర్తయిన మౌలిక సదుపాయాలకు నోచుకోలేదు. చినుకు పడితే అడుగు తీసిఅడుగు వేయడానికి వీలు లేకుండా చిత్తడిగా మారుతుంది. పాలకుల పాపము లేక కాలనీవాసుల శాపమో కానీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. సరియైన మురికి నీరు వ్యవస్థ లేకపోవడంతో చిన్నపాటి చిరుజల్లులకే మూర్కినీరు ఉప్పొంగి రోడ్లన్నీ జలమయం అవుతున్నాయి. వెరే వెరే గ్రామాల నుండి రిటైర్డ్ ఉద్యోగులంతా వచ్చి హౌసింగ్ బోర్డ్ ప్రాంతంలో నివాసం ఉంటున్నప్పటికీ ఏ ఒక్కరు కూడా అభివృద్ధి గురించిపట్టించుకోవడం లేదు. ఓట్ల సమయంలో మాత్రమే ప్రజాప్రతినిధులు వచ్చి కాలనీని పర్యటించి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇస్తున్నారే తప్ప, ఏ ఒక్కరు కూడా కాలనీ అభివృద్ధికి సహకరించడం లేదు. కాలనీలో నివసించే ప్రజలు కూడా వివిధ డిపార్మెంట్లకు చెందిన విశ్రాంత ఉద్యోగులు ఉన్నప్పటికీ అభివృద్ధిపై శ్రద్ధ చూపకపోవడం విడ్డూరంగా ఉంది. ఉరుకులు పరుగులు పెడుతున్న నీటి ఆధునిక సమాజంలో కాలనీ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ నేటికీ ఆటో సౌకర్యం లేకపోవడంతో అత్యవసర సమయంలో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. మహిళలు ఒంటరిగా అత్యవసర పనులకు బజారుకు వెళ్లి రావడానికి నీటికి నానా అవస్థలు పడుతున్నారు. చిన్న చిన్న కాలనీలలో నే సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు అవుతున్న నీటి తరుణంలో హౌసింగ్ బోర్డ్ కాలనీలో అలాంటి సౌకర్యాలు నీటికి నోచుకోవడం లేదు. చిన్న వర్షాలకి నీరు ఉప్పొంగి ప్రయాణించడానికి వీలు లేకుండా రోడ్లన్నీచిత్తడిగామారుతున్నాయి. ఇక భారీ వర్షాలు పడితే ఎన్నోసార్లు లోతట్టుప్రాంతాలలోని ఇళ్లలోకి నీరు రావడం పరిపాటిగా మారింది. విద్యావంతులు, ధనవంతులుఉన్న కాలనీలలో ఇలాంటి దుస్థితి ఏర్పడితే, ఇక పేదవారు నివసించే కాలనీ ఏ విధంగాఉంటుందో అర్థమవుతుంది. ఇప్పటికైనా అభివృద్ధి కమిటీ కానీ, స్థానిక ప్రజా ప్రతినిధులు కానీ చొరవ తీసుకొని కాలనీలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీతో ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి (సాక్ష్యం న్యూస్ )14 జూన్:
మెదక్ మున్సిపాలిటీలోని ఒకటో వార్డ్ ఔరంగాబాద్ లోని రేషన్ షాపును జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా



కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ... మూడు నెలల సన్న బియ్యం జూన్ నెలలోనే సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందున అధికారులు సన్న బియ్యం పంపిణీలో జాప్యం చేయరాదని వేగవంతం చేయా లన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం గతంలో ఎన్నడు లేని విధంగా దేశంలో ఎక్కడ పంపిణీ చేయని సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని నిరుపేదలకు ఈ సంవత్సరం ఉగాది పర్వదినం నుండి ప్రారంభం కావడంతో జిల్లాలో సన్న బియ్యం తీసుకుంటున్న ప్రతి నిరుపేద కుటుంబాలలో సంబరాలు నెలకొన్నాయని చెప్పారు. జిల్లాలో మొత్తం 2,16,716 రేషన్ కార్డులు ఉన్నాయని. వీటి ద్వారా నెలకు 520 %ఫ్రీ% షాపుల ద్వారా సుమారు 4,522 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేయబడుతుందని తెలిపారు. మూడు నెలల కోటా కలిపి మొత్తం 13,922 మెట్రిక్ టన్నులు అవసరం. ఇందులో 8,800 మెట్రిక్ టన్నులు (సుమారు 65%) ఇప్పటికే జిల్లాలోని 7 %మీూాా% స్టోరేజ్ పాయింట్ నుంచి 520 %ఫ్రీ% షాపులకు తరలించబడిందన్నారు. మూడు నెలలకు సరిపడా బియ్యం ఈనెల 1వ తేదీ నుండి ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగించనున్నారు. మూడు నెలల బియ్యాన్ని తీసుకున్న ప్రతి నిరుపేద కుటుంబం ఇంట్లో పండుగ వాతావరణం నెలకొందని వివరించారు. పేదల ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం ఎంతో గొప్ప విషయమని నిరుపేద కుటుంబాల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం కార్యక్రమానికి పగడ్బందీగా ఏర్పాట్లు

**పండుగ వాతావరణంలో కార్యక్రమ నిర్వహణ**

**హవేలీ ఘన్పూర్ మండలం రైతు వేదికలో రైతు నేస్తం**

**కార్యక్రమ ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ జిల్లా ప్రతినిధి (సాక్ష్యం న్యూస్ ) 14 జూన్:
మెదక్ జిల్లా. 16వ తేదీ సోమవారం హవేలీ ఘన్పూర్ మండలం రైతు



వేదికలో రైతు నేస్తం కార్యక్రమం సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మైక్ ఏర్పాట్లు, వీడియో కాన్ఫరెన్స్ సిస్టం రైతులకు సీటింగ్ కెపాసిటీ. సంబంధిత వివరాలను వ్యవసాయ శాఖ అధికారి వినయ్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి గారు రైతులతో ముఖాముఖి మాట్లాడతారని, ఆ ప్రసారాన్ని అన్ని రైతునేస్తం కేంద్రాల్లో ప్రత్యక్ష ప్రసారం చేస్తారని తెలిపారు. ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి, అధిక సంఖ్యలో రైతులు హాజరయ్యేలా చూసి, కార్యక్రమాన్ని సముచితంగా నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వినయ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీపీసీసీ సెక్రటరీ జీడీ అమర్నాథ్ గౌడ్ జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, సాక్ష్యం జూన్ 14
తార్నాక డివిజన్ నఫీస్ గార్డెన్ లో టీపీసీసీ సెక్రటరీ జీడీ అమర్నాథ్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య





అతిధి,గా సికింద్రాబాద్ కాంటెస్టడ్ ఎమ్మెల్యే, ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్ తో పాటు ఆదం విజయ్, ఆదం భరత్, ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదం పాల్గొని జీడి అమర్నాథ్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ అమర్నాథ్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్ ప్రసిడెంట్ బ్రహ్మాజీ, సందీప్, అనీల్, షేకిల్ ఖాన్, కంట రాజ్ సాగర్, శేఖర్, బాబా అశోక్,కిషోర్ శ్రీనివాస్, చిన్న, కిరణ్, ప్రసాద్,బల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శివంపేట మండలంలో బిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపి పార్టీ లోకి రాక !

**మెదక్ ఎంపీ రఘునందన్ రావు, జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలోచేరిక !!**

సాక్ష్యం న్యూస్ ,శివంపేట.
శివ్వంపేట మండల కేంద్రంలోని పెద్ద





గొట్టిముక్కుల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండల అధ్యక్షులు పెద్దపులి రవి, యువ నాయకులు అశోక్ సాదుల, జిల్లా నాయకులు ఎరుకల భిక్షపతి ఆధ్వర్యంలో మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ సమక్షంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు చేతుల మీదుగా కండువా వేసుకుని బిజెపి పార్టీలోకి మామిడి నర్సారెడ్డి ,కురుమ నర్సింలు , అయ్యగారి షాదుల్లా , పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ , రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండల్ రావు, మాజీ సర్పంచులు కాశ ఆంజనేయులు చారి, బానోత్ గోప్యా నాయక్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ గారు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ , సీనియర్ నాయకులు పెద్ద రమేష్ గౌడ్ , నారాయణ రెడ్డి , నర్సాపూర్ కౌన్సిలర్ సంఘసాని సురేష్ , ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గుండం శంకర్ , అంజి గౌడ్, జిల్లా ఎస్టి మోర్చా రాములు నాయక్, మాజీ సర్పంచ్ రాజేందర్ శివంపేట మండల నాయకులు సుదర్శన్ గారు, వినోద్ , శ్రీనివాస్ గౌడ్ , రాజి రెడ్డి , సీనియర్ నాయకులు సంజీవులు , దుబ్బ శేఖర్ , మండల యువమోర్చా అధ్యక్షులు భాస్కర్ మండల ఎస్టీ మోర్చా అధ్యక్షులు భాస్కర్ నాయక్ ,విట్టల్ , సుధాకర్, రత్నాకర్, సికిందర్, నాగరాజు, భీమ్ రావు, రమేష్, ప్రభు, బాల మల్లేష్, శివశంకర్, మల్లేష్, ఓంకార్, వర్షిత్ గౌడ్, నరసయ్య, ప్రవీణ్, గిరీష్ మరియు రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా నాయకులు,వివిధ మండలాల అధ్యక్షులు, వివిధ మోర్చా అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శిలు బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శివకుమార్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయించిన ఆపద్బాంధవుడు!

**తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.!!**

సాక్ష్యం న్యూస్,శివంపేట
శివంపేట మండల కేంద్రంలోని పోతుల బోగూడ గ్రామంలో పందుల శివకుమార్,అనారోగ్యంతో మృతి చెందిన విషయం స్థానికులు శివంపేట మండలఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి



పబ్బమహేష్ గుప్తా దృష్టికి తీసుకువెళ్లారు . తక్షణమే గ్రామస్తుల కోరిక మేరకు వారి సొంత నిధుల నుండి 5000.వేల రూపాయల ఆర్థిక సహాయం ఆ కుటుంబానికి అందజేయించారు. ఈ కార్యక్రమంలో పత్రాల పెంట గౌడ్, యువ నాయకుడు పత్రాల ప్రశాంత్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, గద్దె శ్రీకాంత్, మెట్టు బాబు, భాను గౌడ్, అంజి గౌడ్, పోచయ్య, కుశం, లక్ష్మణ్, స్వామి గౌడ్, వెంకటేష్, స్వామి మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శివంపేట మండల కేంద్రంలో తపాలా కార్యాలయము నిర్మించాలని ఎంపీ రఘునందన్ రావుకు వినతిపత్రం!

**మండల బిజెపి సీనియర్ నాయకులు ఎన్, వినోద్ కుమార్.!!**

సాక్ష్యం న్యూస్,శివంపేట:
శివ్వంపేట మండల కేంద్రంలో తపాలా కార్యాలయం నిర్మించాలని



శివంపేట మండల బిజెపి సీనియర్ నాయకులు నారాయణ గారి వినోద్ ఆధ్వర్యంలో పెద్దగొట్టముక్ల గ్రామానికి విచ్చేసిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు కు వినతి పత్రం అందజేశారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు సానుకూలంగా స్పందించారు. ఈ వినతి పత్రం అందించినవారు స్టేట్ కౌన్సిల్ మెంబర్ కోండల్ రావు, గౌడిగూడెం ప్రభు మండల బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లకురుమ లకు రాష్ట్ర మంత్రి వర్గంలో స్థానం కల్పించాలి

**బిసి స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సైదులు యాదవ్**

సికింద్రాబాద్, సాక్ష్యం జూన్ 14
ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కొమ్మనబోయిన సైదులు యాదవ్ మాట్లాడుతూ (బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ).... 28లక్షల జనాభా కలిగిన గొల్లకురుమలకు మంత్రి పదవి కెటాయించాలన్నారు.ఏఐసీసీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఆలోచన మేరకు దేశంలో కులగణ చేపట్టి అణగారిన వర్గాలకు సామజిక,ఆర్థిక, రాజకీయ, విద్యా రంగాలలో సమాన అవకాశాలు కల్పించి, సామాజిక న్యాయం దిశగా అడుగులేస్తున్నారు.రాహుల్ గాంధీ స్ఫూర్తి, ఆలోచనతో తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన ప్రభుత్వం కులగణ చేపట్టింది.
తెలంగాణ ప్రజాపాలనలో బీసీ రిజర్వేషన్, ఎస్సీ అమలు చేసిన ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి మన్ననలు పొందారని తెలిపారు.తెలంగాణలో గొల్లకురుమలు 28లక్షల జనాభ దమాష ప్రకారం రాష్ట్ర మంత్రి వర్గంలో స్థానం కల్పించి, 2 ఎమ్మెల్సీ పదవులు, పార్టీ అంతర్గత పదవులు లో ప్రాముఖ్య%శీ% కల్పించాలని తెలిపారు.తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న గొల్లకురుమ విద్యార్థి నాయకులకు నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించాలి.రాజకీయ ప్రాతినిధ్యం ఉన్న చోట గొల్లకురుమలకు డీసీసీ పదవులులో చోటు కల్పించాలి.ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన ఎస్ ఎన్ టి రిజర్వేషన్‌లను అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నాము. తెలంగాణ లో గొల్లకురుమలు గొర్రెలు ను విక్రయాల ద్వారా ప్రభుత్వంకి 10,000 కోట్లు సమకూరుతున్నాయి.... వాటిని తిరిగి గొల్లకురులకు కెటాయించాలి.గొల్లకురుమల అభివృద్ధి కోసం సబ్‌ప్లాన్ కమిటీ వేసి 10000 కోట్లు నిధులు కేటాయించాలి.యాదగిరి గుట్ట చైర్మన్, మరియు డైరెక్టర్‌లలో 50% గొల్లకురుమలకి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తూము నవీన్,నూకల మధు,వికాస్,సురేష్, కార్తీక్, అభిలాష్,రమేష్, శ్రీధర్, అనిల్, శంకర్, నవీన్, వినోద్, శ్రీనివాస్, సురేష్, శివ, మోహన్, సంతోష్, శ్రీకాంత్, శేఖర్, శోభన్, బాలు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పథంలో మల్లాపూర్ డివిజన్ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న పరమేశ్వర్ రెడ్డి

సికింద్రాబాద్, సాక్ష్యం జూన్ 14:
మల్లాపూర్ 5వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో బ్రాహ్మపూర్ని కాలనీ కి డ్రైనేజ్ లైన్ ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి సహకారం తో సుమారు రూ. తొమ్మిదిన్నర లక్షలు మంజూరైన సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు కాలనీ ముఖ్య నాయకులు మహిళలు డివిజన్ సీనియర్ నాయకులు, దంతురి రాజు గౌడ్, మక్తల బాలరాజ్, కోరుకుప్పల సురేష్, డివిజన్ వర్కింగ్ ప్రాసిడెంట్ కోయగూర బాలరాజ్, మైనార్టీ అధ్యక్షులు ఫాసుద్దీన్ ఎస్సి సెల్ అధ్యక్షులు మనోహర్, సెక్రటరీ ఉపేందర్ రెడ్డి, మల్లాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుపుల జయంత్, నర్సింహా, ఉపేందర్, కాంగ్రెస్ నాయకులు కాలనీ వాసులు పాల్గొన్నారు.



# ఘనంగా స్టాకథాన్, హ్యాకథాన్ ముగింపు

సికింద్రాబాద్, సాక్ష్యం, జూన్ 14: శ్రీ నిధి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఎస్ఎన్ఐఎస్టీ), శ్రీపాద గ్రూప్ సంయుక్తంగా గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న స్టాకథాన్, హ్యాకథాన్ పోటీలు శనివారం ఘనంగా ముగిసాయి. ఈ పోటీల్లో ఎస్ఎన్ఐఎస్టీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని,



అసాధారణమైన ఆసక్తి, నిబద్ధతను ప్రదర్శించారు. వారు తమ ప్రాజెక్టులు, అల్గోరిథం విజయవంతంగా సమర్పించేందుకు అవిశ్రాంతంగా పనిచేశారు. ఈ పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి అనేక మంది విశిష్ట అతిథులు హాజరై తమ విలువైన సూచనలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రావ్య తిరుక్కోవలూర్, శ్రీపాద గ్రూప్ సీఈవో దుర్గా నవీన్ కాంద్రేగుల, ఎస్ఎన్ఐఎస్టీ సీఈవో అభిజిత్ రావు కటికనేని, ప్రిన్సిపాల్ డాక్టర్ శివ రెడ్డి, డీన్ డాక్టర్ అరుణ, గ్రూప్ డైరెక్టర్ వాసుదేవ రావు యెల్లపు, సీఎస్ఈ హెడ్ డాక్టర్ జాఫర్, డాక్టర్ మను గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా జై స్వరాజ్ పార్టీ " లీగల్ సెల్ " ఏర్పాటు..?

**కుటుంబ పార్టీల బాధితుల కొరకే లీగల్ సెల్ ఏర్పాటు..?**
**జై స్వరాజ్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ " డాక్టర్ వారణాసి మురళీకృష్ణ "...**

బ్యూరో ఇంచార్జ్ : సాక్ష్యం ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు పోటీ చేయడం అభ్యర్థులను బరిలో నిలపడం సహజం.కానీ అభ్యర్థులను బరిలో నిలిపిన తర్వాత వారి




అభ్యర్థిత్వాల విషయంలో సాంకేతికపరమైన సమస్యలు లేకుండా జై స్వరాజ్ పార్టీ ప్రత్యేకంగా చొరవ తీసుకుంటుంది. ఎంపీ,ఎమ్మెల్యే, ఎంపీపీ, జడ్పిటిసి,సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో దిగితే,నామినేషన్ల ప్రక్రియ నుంచి బీఫామ్ తీసుకునే వరకు వాటిని సమర్పించడానికి ప్రత్యేకంగా న్యాయవాదులను నేరుగా అభ్యర్థులే నియమిచ్చుకునే పరిస్థితి ఉండేది.కానీ ఇప్పుడు జై స్వరాజ్ పార్టీ వ్యవస్థాపకులు " కాసాని. శ్రీనివాస రావు గౌడ్ " ఆదేశాల మేరకు నేరుగా ఆ బాధ్యతను ఎంతో చొరవతో ఏర్పాటు చేయనున్నట్లుగా జై స్వరాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ వారణాసి మురళీకృష్ణ శనివారం విజయవాడలో గల జై స్వరాజ్ పార్టీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్యునికి న్యాయం జై స్వరాజ్ పార్టీ తోనే సాధ్యమంటూ అనే నినాదంతో ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా కుటుంబ పార్టీలైన ఎన్డీఏ కూటమి సర్కార్ ,వైకాపా వంటి పార్టీల రాజకీయ చదరంగంలో బలిపశువులైన సామాన్య ప్రజలకు అండదండగా నిలుస్తూ,బాధితులకు జరిగిన అన్యాయం పై న్యాయ పోరాటం చేసేందుకు జై స్వరాజ్ పార్టీ ప్రత్యేకంగా సామాన్యునికి అందుబాటులోకి జై స్వరాజ్ పార్టీ లీగల్ సెల్ ను ఏర్పాటు చేయనున్నట్లుగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ప్రకాశంజిల్లా జై స్వరాజ్ పార్టీ అధ్యక్షులు కంచర్ల నాగేశ్వరరావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఏసీబీ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

సికింద్రాబాద్, సాక్ష్యం జూన్ 14:



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుకి ఏసీబీ మరోసారి నోటీసులు ఇవ్వడాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తీవ్రంగా ఖండించారు. ఏసీబీ అధికారులు గతంలో ఒకసారి కేటీఆర్ ను సుదీర్ఘంగా విచారించి ఏమీ తేల్చలేకపోయిన సందర్భాన్ని ఆయన గుర్తు చేశారు. ఫార్ములా–ఈ రేస్ సజావుగా సాగిందని, ఇందులో ఎలాంటి అక్రమాలు జరుగకున్నా, ఎటువంటి అవినీతి చోటుచేసుకోకున్నా కేటీఆర్ గారినివిచారించడం చట్ట వ్యతిరేకమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక హామీలను అమలుచేయలేక ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇటువంటి కుయుక్తులు పన్నుతున్నదని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో ఫార్ములా–ఈ రేస్ నిర్వహించడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో నగరానికి ప్రత్యేక పేరు ఖ్యాతి లభించి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రావడానికి దోహదపడిందని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించే వారిపై అధికార పక్షం అక్రమ కేసులు బనాయిస్తూ,కక్షపూరిత రాజకీయాలకు పాల్పడడాన్ని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని ఆయన చెప్పారు.ఇటువంటి కుట్రలు, కుయుక్తులకు బీఆర్ఎస్ నాయకులు,శ్రేణులు ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడబోరని ఆయన స్పష్టం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల పత్రాల పంపిణీ భూమి పూజ

## డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు..జాటోత్ రామచంద్రునాయక్

సాక్ష్యం న్యూస్ జూన్ 14
దంతాలపల్లి ప్రతినిధి





తెలంగాణలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనతి కాలంలోనే అభివృద్ధి పదంలో ముందుకెళ్తున్న ప్రక్రియభాగాములో శనివారం మండలంలోని పెద్ద ముప్పారం గ్రామంలో నిరుపేదలైన లబ్ధిదారుల ఇండ్లకు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ రామచంద్రునాయక్ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామములో లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ....ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు బేస్మెంట్ కానుండి గోడలు,స్లాబ్ పూర్తి నిర్మాణం వరకు వారి ఇంటి నిర్మాణాన్ని బట్టి స్వయంగా లబ్ధిదారుల అకౌంట్లో డబ్బులు జమ అవుతాయని అన్నారు. కావున లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని పేదల ఇంటి నిర్మాణంలో స్థానిక పార్టీ నాయకులు వారికి అనుకూలంగా ఉండాలని అన్నారు. అదేవిధంగా అర్హులై ఉండి ఇల్లు రానివారు అధైర్య పడవద్దని వారందరికీ రెండో విడతలు ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందన్నారు. దేశానికే ఆదర్శంగా పార్టీ పదవుల్లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు పెద్దపీట వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మరియు దంతాలపల్లి మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు బట్టు నాయక్, పిఎసిఎస్ చైర్మన్ సంపెట రాము గౌడ్, స్థానిక తహసిల్దార్ సునీల్ రెడ్డి, ఎంపీడీవో వివేక్ రామ్, నాయకులు కసిరెడ్డి నవీన్ రెడ్డి హరికృష్ణ, గురుపాల్ రెడ్డి,పొన్నోటి బాలాజీ, ఆవుల సురేష్,సంపేట సురేష్ గౌడ్, నెమ్మది యాకన్న, స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల అందజేత

సికింద్రాబాద్, సాక్ష్యం, జూన్ 14: మల్లాపూర్ మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు,తెలంగాణ కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గత 10 సంవత్సరాలు అధికారంలో ఉండి బిఆర్ఎస్ పార్టీ చేయలేని పనిని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యవధిలోని అర్హులైన వారందరిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని గ్యారెంటీలను అమలు పరుస్తూ అభివృద్ధి సంక్షేమ వైపు ముందుకు సాగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు వచ్చిన హామీ మేరకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, పేద మధ్య తరగతి కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇలా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందన్నరు. కోరుట్ల నియోజకవర్గం మొత్తంలో సుమారు 5000 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు.ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని నిర్మాణం ఎలా జరుగుతుంటే అలా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో డబ్బులు జమవుతాయని తెలిపారు. కావున ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా త్వరగా ఇంటి నిర్మాణాలు చేపట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు తెలంగాణ కో ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చేర్మెన్ మానాలా మోహన్ రెడ్డి,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి, నల్ల రాజన్న,మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత -నర్సయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నూతిపెల్లి రాజం, బద్దం రాధా–సుధాకర్, బండారి రమేష్, సిర్పూర్ మాజీ సర్పంచ్ బాపురెడ్డి, మరిపల్లి మల్లయ్య, చింతకుంట సంజీవ్, కోటగిరి ఆనంద్ గౌడ్,జెటోత్ రాజేష్, రైతులు,ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవే ప్రధాన ఎజెండా

సికింద్రాబాద్, సాక్ష్యం, జూన్ 14: చెన్నూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటూ ఎలాంటి అక్రమ వ్యాపారాలకు తావు లేకుండా ప్రజలకు సేవకులుగా ఉంటూ వారి మన్ననలు పొందడమే తన లక్ష్యమని కార్మిక ఉపాధి శాఖ, భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మొట్టమొదటిసారిగా చెన్నూరు పట్టణానికి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికి ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ. పదవులు ముఖ్యం కాదని, నియోజకవర్గ ప్రజలందరూ నాపై ఎంతో నమ్మకంతో నన్ను గెలిపించినందుకు రుణపడి ఉంటానని, అదే విధంగా అభివృద్ధి చేసి నిరూపిస్తానని పేర్కొన్నారు గత ప్రభుత్వంలో ఈ ప్రాంతం నుండి ప్రతిరోజు వేలాది లారీల అక్రమ ఇసుక రవాణా జరుగుతుండేదని, తాను గెలిచిన తర్వాత అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేశానని అది దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి తనకు మైనింగ్ శాఖ మంత్రిగా అవకాశం కల్పించారని అన్నారు. నియోజకవర్గంలో నూతన బొగ్గు గనుల ఏర్పాటుకు కృషిచేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని తెలిపారు. కాక వెంకటస్వామిని నియోజకవర్గ ప్రజలు ఎంతగానో అభిమానించి కేంద్ర మంత్రి వరకు అవకాశం కల్పించారని అప్పటి నుండి ఇప్పటి వరకు ఈ నియోజకవర్గ ప్రజల ఆధార అభిమానాలు తమ కుటుంబం పై అలాగే ఉన్నాయని, భవిష్యత్తులో అలాగే ఉండాలని, చెన్నూరు పట్టణాన్ని రోల్ మోడల్ తీర్చిదిద్దుతానని అన్నారు.
ముఖ్యంగా ఈ ప్రాంతంలో పోడు భూముల సమస్య ఉందని ముఖ్యమంత్రి తో మాట్లాడి బాధితులకు తగిన న్యాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో చెన్నూరు కోటపల్లి మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ను కలిసిన డా. వట్టి కూటి రామారావు గౌడ్, సత్యం గౌడ్

సికింద్రాబాద్, సాక్ష్యం జూన్ 14: కర్ణాటకలోని గుల్బర్గా ఎయిర్పోర్ట్ లో డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ను




మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శులు మాదు సత్యం గౌడ్, డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్, మామిండ్ల భాస్కర్ గౌడ్, ఎస్ రాములు గౌడ్ తదితరులు కలిశారు.

# మహబూబాబాద్ నియోజక వర్గానికి అదనంగా 1000 ఇందిరమ్మ ఇళ్లు

## ఎమ్మెల్యే డా మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 14 (సాక్ష్యం న్యూస్): మహబూబాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్, ఎంపీ బలరాం నాయకుల వినతి మేరకు... మహబూబాబాద్ నియోజక వర్గానికి అదనంగా 1000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినారు.



మహబూబాబాద్ నియోజక వర్గంలో ఎక్కువ ఆదివాసీ,గిరిజన ప్రాంతాల్లో ప్రజలు ఇళ్ళు లేక ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారని . కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇండ్లకు అందంగా 1500 ఇండ్లు కావాలని ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్ ఎంపీ బలరాం నాయక్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విన్నవించగా వారి కోరిక మేరకు 1000 ఇందిరమ్మ ఇళు ్ల అదనంగా నిర్మించుకోవడానికి అనుమతి ఇచ్చారు. అందుకు స్థానిక ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్ ఎంపీ బలరాం నాయక్ , మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్(ఐన్టియూసి)ఆధ్వర్యం లో బదిలీపై వెళ్తున్న అధికారికి ఘనమైన సన్మానం

గోదావరిఖని , జూన్ 14 (సాక్ష్యం న్యూస్): బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం నుండి బదిలీపై గోదావరిఖని కి వెళ్తున్నఅధికార ప్రతినిధి పర్సనల్ మేనేజర్ రెడ్డి మల్ల తిరుపతి ని ఘనంగా సన్మానించిన (ఐ న్ టి యూ సి) బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షులు పేరం శ్రీనివాస్ కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ సంగెం ప్రకాష్ రావు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి



కార్మిక పక్షపాతి అని ఏరియాలో కార్మిక సమస్యలు వారి పరిధిలో ఉన్నవి త్వరగా పరిష్కరించేవారని అన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు శ్రీనివాస్ , ప్రశాంత్ ,కేంద్ర సభ్యులు నల్లగొండ సదాశివ్ ఏరియా కార్యదర్శి మాసాది నారాయణ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గోలెం గట్టయ్య ఆర్గనైజింగ్ కార్య దర్శులు బోయిన రాజేశం కుమార స్వామి సోగల వామన్ కుమార్ పిట్ కార్యదర్శులు భాస్కర చారి కొంక భీమేష్ తిరుపతి దుంద్ర రవికుమార్ అసిస్టెంట్ కార్యదర్శి కొవ్వూరి శ్రీకాంత్ నాయకులు యాదగిరి అడిగొప్పుల స్వామి లావుడియా పల్లాస్ దాసరి సాంబ గౌడ్ ఆడే శ్రీనివాస్ రాజేష్ మేకర్తి మల్లయ్యమహిళా నాయకురాలు సౌందర్య కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకుడు రాజేష్ పాల్గొన్నారు.

# విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేయరాదు

బెల్లంపల్లి జూన్ 14 (సాక్ష్యం న్యూస్): సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం మరియు ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని బెల్లంపల్లి 1టౌన్ హెచ్ ఓ దేవయ్య హెచ్చరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాద్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్బుక్ , ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయి అని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు..సోషల్ మీడియాలో ఇతరులు పెట్టిన పోస్టులను ఫార్వర్డ్ చేసేవారు గమనించి చేయాలని సూచించారు.

## పొదిలి రాళ్లదాడి కేసు

### మరో 15మంది అరెస్ట్

ఒంగోలు,జూన్14(సాక్ష్యం): ప్రకాశం జిల్లా పొదిలిలో ఈనెల 11న మాజీ సీఎం జగన్ పర్యటనలో మహిళలు, పోలీసులపై రాళ్ల దాడి జరిగిన కేసులో మరో 15మందిని అరెస్ట్ చేశారు. రోడ్డు పక్కన నిరసన తెలిపిన మహిళలపై రెచ్చిపోయిన వైకాపా కార్యకర్తలు రాళ్లు, చెప్పులతో దాడి చేశారు. ఈ కేసులో ఇప్పటికే 9మందిని అరెస్టు చేయగా.. తాజాగా మరో 15 మందిని అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు. మరి కొందరు పరారీలో ఉన్నట్టు చెప్పారు. జగన్ కార్యక్రమానికి పోలీసుల అనుమతి పొందడంతో పాటు-, కార్యక్రమాన్ని నిర్వహించిన దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. పోలీసుల అనుమతి ప్రకారం కార్యక్రమం నిర్వహించలేదని, బారికేడ్లు తొలగించుకొని కార్యకర్తుల చొచ్చుకెళ్లడం, ర్యాలీలో క్రమశిక్షణ పాటించకపోవడం తదితర కారణాలు చూపుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చి సమాధానం చెప్పాలని బూచేపల్లికి శుక్రవారం నోటీ-సులు జారీ చేశారు. కానీ, ఆయన సమాధానమివ్వలేదు. బూచేపల్లి అందుబాటు-లో లేకపోవడంతో పరారయ్యారంటూ సోషల్ మీడియాలో ప్రచారం సాగింది. సోషల్ మీడియాలో వచ్చిన వార్తలను దృష్టిలో పెట్టు-కొని బూచేపల్లి ప్రకటన విడుదల చేశారు. తాను ఎక్కడికీ పారిపోలేదని.. తన పిల్లలను చూసేందుకు హైదరాబాద్ వెళ్లానని, పోలీసుల వద్దకు వచ్చి వివరణ ఇస్తానని పేర్కొన్నారు.

## డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసం

శ్రీకాకుళం,జూన్14(సాక్ష్యం): డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ మోసాలకు పాల్పడిన ముఠాను శ్రీకాకుళం పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.6లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ వివేకానంద కేసు వివరాలను వెల్లడించారు. డిజిటల్ అరెస్ట్ చేశామని శ్రీకాకుళానికి చెందిన ఓ లేడీ డాక్టర్ నుంచి రూ.13.50లక్షలు దోచుకున్నారని డీఎస్పీ చెప్పారు. చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు ముగ్గురిని అరెస్టు చేశామన్నారు. మరో ముగ్గురు నిందితుల కోసం గాలిస్తున్నట్టు- తెలిపారు. నిందితులంతా కేరళ రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించామన్నారు. డిజిటల్ అరెస్ట్ అనే పక్రియ పోలీసుశాఖలో ఉండదన్నారు. ప్రజలు ఇలాంటి సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## అంతర్జాతీయ యోగాను విజయవంతం చేయాలి

### యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న రఘురామ

భీమవరం,జూన్14(సాక్ష్యం): అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజుల పాటు యోగాంధ్ర పేరుతో మాసోత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ప్రతీ జిల్లాలో ప్రజలు రోజూ యోగాసనాలు వేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో నిర్వహిస్తున్న యోగాంధ్రలో రాజకీయ నాయకులు, అధికారులు, పోలీసులు కూడా పాల్గొని యోగాసనాలు చేస్తున్నారు. శనివారం పశ్చిమగోదావరి జిల్లాలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో డిప్యూటీ- స్పీకర్ రఘురామకృష్ణంరాజు పాల్గొన్నారు. జిల్లాలోని కాళ్ల మండలం పెదఅమిరంలో యోగాంధ్ర 2025 కార్యక్రమం నిర్వహించారు. యోగా కార్యక్రమంలో డిప్యూటీ- స్పీకర్ పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా రఘురామ మాట్లడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే యోగాంధ్ర కార్యక్రమం ఏపీ రాష్ట్రంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్ద ఎత్తున నెలరోజుల పాటు



యోగా శిక్షణ నిర్వహిస్తున్నారన్నారు. ఈనెల 21న వైజాగ్ సముద్రం ఒడ్డున ప్రపంచ స్థాయిలోనే నిలిచిపోయేలాగా ప్రణాళిక చేస్తున్నారని తెలిపారు. రెండు కోట్ల మంది యోగాకు రిజిస్టర్ అవుతారు అనుకుంటే, రెండు కోట్ల 20 లక్షల మంది రిజిస్టర్ అయ్యారన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో 8,50,000 మంది యోగా రిజిస్టర్ చేసుకున్నారని చెప్పారు. భారతదేశంలోనే యోగా అంటే ఆంధ్రప్రదేశ్ గుర్తొచ్చేలాగా యోగాంధ్ర 2025ని విజయవంతం చేయాలని డిప్యూటీ- స్పీకర్ రఘురామకృష్ణంరాజు పిలుపునిచ్చారు. ఈ యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగరాణి, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొని యోగాసనాలు వేశారు. ఇదిలావుంటే ఈనెల జూన్ 21న విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఈ యోగా డేలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. విశాఖలో జరిగే యోగా దినోత్సవ వివరాలను ఇప్పటికే కేంద్ర ఆయూష్ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ వెల్లడించారు. 45 నిమిషాల పాటు యోగా కార్యక్రమం ఉంటుందని.. ప్రధాని మోదీ ప్రసంగం తర్వాత కార్యక్రమం ముగుస్తుందని తెలిపారు. యోగా కార్యక్రమ ఏర్పాట్లను స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు. అంతేకాకుండా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో్ జరిగే యోగా కార్యక్రమాలు లైవ్ ప్రసారం జరుగుతుందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

## తల్లికి వందనం చూసి ఓర్వలేక విషప్రచారం

### వైకాపా తీరుపై మండిపడ్డ మంత్రి గొట్టిపాటి

అమరావతి,జూన్14(సాక్ష్యం): తల్లులకు చేకూర్చే లబ్ధి చూసి ఓర్వలేకే వైసిపి విషప్రచారం చేస్తుందని ఎపి మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. పాఠశాలలు తెరచిన రోజే పుస్తకాలు, నాణ్యమైన విద్యా కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తల్లికివందనం కింద ఒక్కరోజులో విద్యార్థులకు రూ. 10 వేల కోట్ల లబ్ధి ఓ రికార్డు అని అన్నారు. మంత్రి నారా లోకేష్ విసిరిన సవాల్ స్వీకరించే ధైర్యం వైసిపిలో ఒక్కరికైనా ఉందా? అని ప్రశ్నించారు. నిన్నటి దాకా వైసిపి సైకోలు మహిళలను కించపరిచారని, ఇప్పుడు తల్లులు ఆనందంగా ఉండడం చూసి తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. రంగులు, బొమ్మల పిచ్చితో గత పాలకులు విద్యా వ్యవస్థను నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు, టీచర్ల నియామకంపైనే కూటమి ప్రభుత్వం దృష్టి సారించిందని గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

# మహిళలను కించపరిస్తే చర్యలు తప్పవు

**కూటమి ప్రభుత్వంపై జగన్ కుట్రలు**

**శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా చర్యలు**

**జగన్ కుట్రలను రాష్ట్రంలో సాగనివ్వబోం**

**మీడియా సమావేశంలో హోంమంత్రి అనిత**

విజయవాడ,జూన్14(సాక్ష్యం): మహిళలను కించపరిచిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హోం మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. వైకాపా అధినేత జగన్.. కూటమి ప్రభుత్వంపై లేనిపోని విమర్శలు చేయిస్తున్నారని, బురద జల్లేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై ఆంధ్రప్రదేశ్ హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత మరోసారి నిప్పులు చెరిగారు. శనివారం అమరావతిలో ఏర్పాటు- చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఉన్నంత వరకూ వైఎస్ జగన్ ఆటలు సాగవని స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు ఎలాగైనా విఘాతం కలిగించాలని చూసే జగన్ కుట్రలు రాష్ట్రంలో సాగనివ్వబోమని ఆమె హెచ్చరించారు. రాష్ట్రంలో మహిళలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని వివరించారు. దీనిని ఎవ్వరు విఘాతం కలిగించాలని చూసినా ఉపేక్షించేది లేదని ఆమె హెచ్చరించారు. మహిళల్ని అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేయాలనుకుంటున్న జగన్‌కు సిగ్గనిపించట్లేదా? అంటూ ఆమె సందేహం వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లా పొదిలిలో పోలీసులు తిరిగి ఎదురు రాళ్ల దాడి చేసి ఉంటే వైఎస్ జగన్ చుట్టూ ఎంత మంది మిగిలే వారో గుర్తుపెట్టుకోవాలంటూ వైసీపీ నేతలకు మంత్రి అనిత సూచించారు. కేజీ పొగాకు ధర కూడా తెలియకుండా రైతుల పరామర్శకు వెళ్లిన జగన్ మానసిక పరిస్థితి అర్థం చేసుకోవచ్చంటూ ఈ సందర్భంగా ఆమె వ్యంగ్యంగా పేర్కొన్నారు. పులివెందులకు మాత్రమే పరిమితమైన ఎమ్మెల్యేగా గుర్తుపెట్టుకోవాలంటూ వైఎస్ జగన్‌కు ఈ సందర్భంగా ఆమె సూచించారు. కూటమి ప్రభుత్వంలో మహిళలు, తల్లులు సంతోషంగా ఉండటాన్ని వైసీపీ జీర్ణించుకోలేకపోతోందని విమర్శించారు. ప్రతిపక్ష హోదా కూడా లేని ఓ విపక్ష పార్టీ కడుపు మంట చూస్తే నవ్వొస్తుందని ఎద్దేవా చేశారు. అమరావతి గురించి కొందరు వెధవలు చేసిన వ్యాఖ్యల్ని జగన్ సమర్ధించటం సిగ్గుచేటు అంటు వ్యాఖ్యానించారు. సాక్షి జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు నిర్దోషి అంటూ సుప్రీంకోర్టు ఎక్కడా నిర్ధారించలేదని గుర్తు చేశారు. ఎలాంటి టీవీ డిబేట్లు నిర్వహించ కూడదని కొమ్మినేనికి సుప్రీంకోర్టు షరతులతో కూడిన బెయిల్ మాత్రమే మంజూరు చేసిందని సోదాహరణగా మంత్రి వంగలపూడి అనిత వివరించారు. వైఎస్ జగన్, వైఎస్ భారతీతో క్షమాపణలు చెప్పించడానికి సమావేశం పెట్టుకోవాలంటూ వైసీపీ నేతలకు మంత్రి అనిత హితవు



పలికారు. సాటి మహిళల్ని కించపరిస్తే ఆ అంశాన్ని సమర్ధించుకోవడానికి వైసీపీ మహిళా నేతలు సమావేశం పెట్టుకోవడాన్ని వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. పులివెందుల ఎమ్మెల్యేగా కూడా మిగలని పరిస్థితిని వైఎస్ జగన్ తెచ్చుకుంటు-న్నాడని జోస్యం చెప్పారు. తల్లికి వందనం నిధులపై లోకేష్ విసిరిన ఛాలెంజ్ స్వీకరించే దమ్ము ఒక్కరికి కూడా లేకపోయిందంటూ వైసీపీ నేతలపై మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన శక్తి యాప్‌కు, గత ప్రభుత్వం తెచ్చిన బూటకపు దిశ యాప్‌కు పొంతనే లేదన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అభివృద్ధిని అడ్డుకోవచ్చనే కుట్రతో జగన్ కిందా మీద పడుతున్నారని విమర్శించారు. జగన్ రాజకీయ ముసుగులో ఉన్న నేరస్థుడు కాబట్టే రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేక పోతున్నాడన్నారు. పోలీసులు మీద రాళ్లు విసిరితే మాకు బీపీలు రావా? అని ప్రశ్నించారు. మాకు బీపీలు వచ్చినా, చేసిన అవమానాలకు కడుపు మండినా సంయమనం పాటిస్తున్నామని మంత్రి వంగలపూడి అనిత గుర్తు చేశారు. డైవర్షన్ పాలిటిక్స్‌ను జగన్ పే-టె-ంట్ తీసుకున్నాడని ఎద్దేవా చేశారు. జగన్ తన నియోజకవర్గానికి వస్తే ఐదుగురు పిల్లల ఉన్న తల్లులకు తల్లికి వందనం పడిన వారిని చూపిస్తానని చెప్పారు. డీఎస్పీ నిలుపుదల చేయటానికి సుప్రీంకోర్టు వరకూ వెళ్లి కుట్రలు చేయలేదా? అంటూ వైసీపీ నేతలపై ఆయన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు చోట్లు- భారీగా గంజాయి పట్టు-కున్నాం. జగన్ ఎప్పుడూ మహిళలను అడ్డం పెట్టుకునే రాజకీయాలు చేస్తారు. ఆయన నడుపుతున్న ఛానెల్‌లో మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేస్తే.. ఎలాంటి చర్యలు తీసుకున్నారు? సాటి మహిళలపై అసభ్య వాఖ్యలు చేసిన వారికి.. వైకాపాలోని మహిళా నేతలు అండగా ఉంటారా? చివరికి 'తల్లికి వందనం' పైనా రాజకీయం చేస్తున్నారు. కేవలం ఒకరికి మాత్రమే కాకుండా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ 'తల్లికి వందనం' ఇస్తున్నాం.

గతంలో మాదిరిగానే రూ.2 వేలు పాఠశాల నిర్వహణకు కేటాయిస్తే .. నిధులు దుర్వినియోగం చేశారని రాద్ధాంతం చేస్తున్నారు. తల్లికి వందనం నిధులపై లోకేశ్ విసిరిన ఛాలెంజ్ స్వీకరించే దమ్ములేదా? మేం తెచ్చిన శక్తి యాప్‌కు, గత ప్రభుత్వం తెచ్చిన దిశ యాప్‌కు పొంతనే లేదు. రాష్ట్రంలో అభివృద్ధిని చూసి జగన్ ఓర్వలేక పోతున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించి అభివృద్ధిని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారు. పోలీసుల మీద రాళ్లు విసిరితే మాకు బీపీలు రావా? డైవర్షన్ పాలిటిక్స్‌కు జగన్ పేటెంట్ తీసుకున్నారు. డీఎస్పీ ఆపేందుకు సుప్రీంకోర్టుకు వెళ్లి కుట్రలు చేయలేదా అని హోం మంత్రి ప్రశ్నించారు.

# తిరుమల అన్న ప్రసాదంలో మ్యాంగో జ్యూస్

**సిఎంతో మాట్లాడి ఖరారు చేయించే ఆలోచన**

**మామిడి రైతులకు అండగా ఉండేలా చర్యలు**

**రైతులతో భేటీ అయిన మంత్రి అచ్చన్నాయుడు**

తిరుపతి,జూన్14(సాక్ష్యం): తిరుమల అన్న ప్రసాదంలో ఇతర పుణ్యక్షేత్రాల్లో మధ్యాహ్నం ఒక గ్లాస్ మ్యాంగో జ్యూస్ ప్యాకెట్ అందించేందుకు ముఖ్యమంత్రితో చర్చలు జరుపుతున్నామని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మామిడి సాగుతో పాటు ఇతర లాభసాటి పంటలపై రైతులు దృష్టి



సారించాలని కోరారు. గుజ్జు పరిశ్రమలు రైతులను ఇబ్బందులు గురిచేస్తున్నాయని అన్నారు. పాకాల మండలం దామలచెరువులో మామిడి రైతులు, వ్యాపారులతో మంత్రి అచ్చెన్నాయుడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 5లక్షల హెక్టార్లకు పైగా మామిడి సాగు అవుతుందన్నారు. ఇప్పటికి 22వేల టన్నులు మార్కెటింగ్ జరిగింది.. లక్ష టన్నులకు పైగా మార్కెటింగ్ జరగాల్సి ఉందన్నారు. తోతాపూరి కేజీకి రూ.12 రైతులకు చెల్లించాలి. చివరి మామిడి కాయ వరకు రు.4 సబ్సిడీ కల్పిస్తాం. పరిశ్రమలు రూ.8 తప్పనిసరిగా ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. గుజ్జు పరిశ్రమలు సకరించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మిర్చికి రూ.20వేలు వచ్చేదని జగన్ మోహన్ రెడ్డి అంటున్నాడు.. జగన్ మోహన్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడు.. గత 10 సంవత్సరాలలో ఒక్కసారి 2022లో మాత్రమే రూ.20 వేలు వచ్చింది.. మిగిలిన 9 సంవత్సరాలు మిర్చికి రూ.14వేలు ధర వచ్చింది.. జగన్ నువ్వు ఒక్క సంవత్సరం ముఖ్యమంత్రివా... లేక 5 సంవత్సరాల ముఖ్యమంత్రివా అని ప్రశ్నించారు.

# మహిళలను అవమానించేలా వైసిపి నేతల తీరు

### ఒక్కరికి బెయిల్ వస్తే...ఏదో సాధించామన్నట్లు బిల్డప్
### తల్లికి వందనంపైనా నేతల దుష్ప్రచారం
### మండిపడ్డ మంత్రి కొలుసు పార్థసారథి

అమరావతి,జూన్14(సాక్ష్యం): మహిళలను అవమానపరిచేలా వైసీపీ నేతలు వ్యవహారిస్తున్నారని మంత్రి కొలుసు పార్థసారథి ధ్వజమెత్తారు. దేశ అత్యున్నత న్యాయస్థానంలో చాలామంది వైసీపీ నేతలకు బెయిల్ దొరకటం లేదని చెప్పారు. శనివారం అమరావతిలో మంత్రి కొలుసు పార్థసారథి మీడియాతో మాట్లాడారు. కేవలం ఓ వ్యక్తికి బెయిల్ దొరికితేనే అంతా బాగున్నట్లుగా వైసీపీ నేతలు ప్రవర్తించటం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. కూటమి సర్కార్ ఏడాది పాలనలో తమకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను ఏడాది పాలనలో అమలు చేశామని ఉద్ఘాటించారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో పెట్టుబడి దారులు ఏపీ నుంచి పారిపోయారని మంత్రి కొలుసు పార్థసారథి విమర్శించారు. విద్యావిధానం పటిష్ట పరిచేందుకు విద్యార్థులకు స్కిల్ డెవలప్ చేస్తున్నామని అన్నారు. స్త్రీ శక్తి ద్వారా మహిళల సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని అన్నారు. తల్లికి వందనం పథకాన్ని ప్రపంచంలో ఇంత పెద్ద ఎత్తున ఎవరూ అమలు చేయలేదని మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. తల్లికి వందనంలో భాగంగా ఎంతమంది పిల్లలు ఉన్నా పథకం అమలు చేశామని తెలిపారు. వైసీపీ అమ్మబడికి రూ.15 వేలు ఇస్తామని చెప్పిందని.. పిల్లలందరికీ ఇస్తామని చెప్పి ఒక్కరికే ఇచ్చిందని గుర్తుచేశారు. ప్రతిపక్షం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. అసెంబ్లీకి రాని ప్రతిపక్ష పార్టీ దేశంలో కేవలం వైసీపీనేనని విమర్శలు చేశారు. తల్లికి వందనంలో రూ. 2 వేలు మంత్రి నారా లోకేష్ జేబులో వేసుకుంటు-న్నారని వైసీపీ నేతలు అన్నారని.. ఈ విషయంలో లోకేష్ సవాల్‌కి సిద్ధమా అంటే వారు పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. రూ. 34 వేల కోట్లు- ఏడాదిలో పెన్షన్ కిందా ఇచ్చామని చెప్పారు. వైసీపీ హయాంలో ఏ పథకాలు ఇచ్చారో తెలుసుకోవాలని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి రూ. 1.04లు ఇచ్చామని గుర్తుచేశారు. జగన్ హయాంలో కేవలం రూ.64 వేలు మాత్రమే ఇచ్చారని.. పిల్లల భవిష్యత్ గురించి ఆలోచించారా అని మంత్రి పార్థసారథి ప్రశ్నించారు. 'కూటమి పాలనలో తల్లికి వందనం, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నాం. మా ప్రభుత్వంలో పిల్లలను చదివించి, వాళ్లకు ఉద్యోగాలు ఇచ్చేలా చర్యలు



తీసుకుంటు-న్నాం. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నాం. మేము సామాన్యులను ఎక్కడా కేసులు పెట్టి వేధించలేదు. గత వైసీపీ ప్రభుత్వం అవగాహన రాహిత్యంతో పని చేసింది. కూటమి పాలనలో 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. పిల్లలకు మంచి భవిష్యత్ ఇస్తాం. ఆ రెండు వేల రూపాయలను పాఠశాలలకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం ఖర్చు చేస్తాం. అశోక్ లేలాండ్, అమర్ రాజా లాంటి సంస్థలు ఏపీ నుంచి వెళ్లిపోయాయి. గత జగన్ ప్రభుత్వంలో చేసిన రూ.10 లక్షల కోట్ల అప్పులకు.. మా ప్రభుత్వంలో వడ్డీలకే వేల కోట్లు- చెల్లిస్తున్నాం. పోలవరాన్ని ధ్వంసం చేశారు. అమరావతి రాజధాని అని మూడు రాజధానులని చట్టం చేసిందే వైసీపీ. పోలవరం ప్రాజెక్టు 2027లోగా పూర్తి చేస్తాం. 87 లక్షల మంది ఉంటే 45 లక్షల మందికే ఎందుకు అమ్మవడి ఇచ్చారు' అని మంత్రి కొలుసు పార్థసారథి ప్రశ్నించారు

# రక్తదానం నిండు ప్రాణాలు కాపాడుతుంది

### రక్తదాన శిబిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మి షా

విజయవాడ,జూన్14(సాక్ష్యం): సాటి మనిషికి అందించే సాయం ఏదైనా గొప్పదే. అదే ఓ నిండు ప్రాణాన్ని కాపాడే సాయం అయితే దాని విలువ మరింత పెరుగుతుంది. రక్తదానం కూడా అలాంటి సాయమే అని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ- అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీషా పేర్కొన్నారు. అంతర్జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ- ఆధ్వర్యంలో కొండపల్లిలోని బీపీసీఎల్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ- వైస్ చైర్మన్ డాక్టర్ వెలగా జోషి ఆధ్వర్యంలో జరిగిన ఈ రక్తదాన శిబిరానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మి షా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం అనేకమంది రోగులకు నూతన జీవితాన్ని ప్రసాదిస్తుందని అభిప్రాయపడ్డారు. దీనివల్ల మనకు ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని ఆయన అన్నారు. ఈరోజు ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు- చేయడం పట్ల ఆయన అభినందించారు. రక్తం ఇవ్వండి ఆశ కల్పించండి అనే అంశంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన పిలుపునకు స్పందించి ఎన్టీఆర్ జిల్లాలో సొసైటీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల రెడ్ క్రాస్ సొసైటీ- వైస్ చైర్మన్ డాక్టర్ వెలగా జోషిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. రక్తం ఇచ్చి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడండి అని కలెక్టర్ పిలుపునిచ్చారు. రెడ్ క్రాస్ సొసైటీ- వై చైర్మన్ డాక్టర్ వెలగా జోషి మాట్లాడుతూ అత్యవసర సమయంలో అవసరమైన రక్తం లభించక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా ఎన్టీఆర్ జిల్లాలో జరగకుండా ఉండటానికి రెడ్ క్రాస్ తరపున అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. అన్ని రకాల బ్లడ్ నమూనాలు సేకరించి అందుబాటులో ఉంచుతామని, అత్యవసర సమయంలో రెడ్ క్రాస్ ద్వారా




రక్తాన్ని అందుబాటు-లో ఉంచి మనిషి విలువైన ప్రాణాన్ని కాపాడటానికి తమవంతు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు .దీనికి జిల్లా కలెక్టర్ పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో బిపిసిఎల్ నుంచి ఆదిత్య కుమార్ వర్మ, వనము లోహిత్, వేణుగోపాల్ స్వరాజ్, రామ్ టేకే హాజరయ్యారు. రెడ్ క్రాస్ సొసైటీ- తరఫున చిట్టిబాబు, డాక్టర్ మదన్ హాజరయ్యారు ..ఈ శిబిరంలో 24 మంది బీపీసీఎల్ సిబ్బంది రక్తదానం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మొక్కనాటారు

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వాటర్ ట్యాంక్ అందజేత






**కోదాడ జూన్ 14 (సాక్ష్యం)** వాసవి క్లబ్ కోదాడ వారి ఆధ్వర్యంలో శనివారం డాన్ టూ డెస్క్ నిర్వహించడం జరిగింది. భాగంగా దాతల సహకారంతో మొదటగా మేళ్లచెరువు శివాలయ%వా% గోశాలలో గరుకుస్తంభం, కోదాడ గర్ల్స్ ప్రైమరీ స్కూల్ లో 1000 లీటర్స్ వాటర్ ట్యాంక్ ,అంగన్వాడీ కేంద్రం లో మానసిక దివ్యంగులను ప్రారంభదశలోనే గుర్తించే కిట్,మాజీ సైనికుడికి మరియు రైతుకి సన్మానం,చెప్పులు కుట్టే వారికీ కిట్ మొదలగు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిదులుగా అకిరాల శ్రీనివాస్,గుండా ఉపేందర్ పాల్గొనడం జరిగింది. వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు, సెక్రటరీ పత్తి నరేందర్, కోశాధికారి వెంపటి ప్రసాద్,ఆర్ సి బెలిదే భరత్ కుమార్, జడ్ సి వంగవీటి నాగరాజు,ఐపీసి పబ్బా గీత,జగిని ప్రసాద్ ,డి ఐ చల్లా లక్ష్మీనరసయ్య,డిపిఓ ఇమ్మడి సతీష్ బాబు,బండారు శ్రీనివాసరావు,ఓరుగంటి రమాదేవి, యాదా రాణి,ఆర్ ఎస్ బోనాల సైదారావు,ఆర్ ఈ సి కొండూరి మాధవి,వైస్ ప్రెసిడెంట్ చుండూరు నాగమల్లేశ్వరరావు,వరగాని రామకృష్ణ మరియు పలువురు వాసవియన్స్ పాల్గొనడం జరిగింది. అధ్యక్షుడు సేకు శ్రీనివాసరావు దాతలను సన్మానించారు.

## ఉత్తం పద్మావతి రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

కాంగ్రెస్ సీనియర్ నాయకులు కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్యం పాపిరెడ్డి



**కోదాడ జూన్ 14 (సాక్ష్యం)** కోదాడ శాసనసభ్యురాలు పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఉత్తం పద్మావతి రెడ్డికి మంత్రి పదవి తో సమానమైన చీఫ్ విప్పు మహిళా కోట నుండి ఇవ్వాలి ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైనటువంటి కోదాడ నియోజకవర్గ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి ఉత్తం పద్మావతికి చీఫ్ విపు ఇవ్వాలని శనివారం ముఖ్యమంత్రికి లేఖను పంపారు. రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతం, కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకురాలు గా ఉంటూ ఉన్నత చదువులు చదివి ఆర్కిటెక్టుగా పని చేస్తూ రాజకీయాల్లోకి వచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీలో మహిళా సీనియర్ నాయకురాలు, నల్గొండ ఖమ్మం జిల్లాలో కలిపి ఏకైక మహిళా ఎమ్మెల్యే గా ఉన్నటువంటి ఉత్తం పద్మావతి రెడ్డికి మంత్రి పదవితో సమానమైన చీఫ్ విప్పును కేటాయించాలని కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల విజ్ఞప్తి అని పేర్కొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

స్వర్ణ భారతి ట్రస్ట్ అధ్యక్షులు నీలా సత్యనారాయణ



**కోదాడ జూన్ 14 ( సాక్ష్యం)** ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకునేందుకు రక్త దాతలు ముందుకు వచ్చి ప్రాణదాతలుగా నిలవాలని స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు నీల సత్యనారాయణ అన్నారు. శనివారం ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా కోదాడ పట్టణంలోని స్థానిక తిరుమల హాస్పిటల్ బ్లడ్ బ్యాంకులో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్నవారు రక్తదానం చేయడంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడిన వారము అవుతామని యువతీ యువకులు రక్తదానం చేసేందుకు తప్పక ముందుకు రావాలన్నారు. అనంతరం ఆపదలో ఉన్నవారికి అత్యధిక సార్లు రక్తం అందించి ప్రాణదాతలుగా నిలిచిన షేక్ నజీర్, ఓరుగంటి కిట్టులను శాలువా, మెమెంటో, ప్రశంసా పత్రాలతో ఘనంగా సన్మానించారు. పైడిమర్రి వెంకటనారాయణ, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగండ్ల రాజశేఖర్, ఉపాధ్యక్షులు కాటేపల్లి నరసింహారావు, పత్తి నరేందర్, వెంపటి వెంకటరమణ, రామ్మూర్తి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ పట్ల ప్రజలు అప్రమత్తతతో వ్యవహరించాలి

**హైదరాబాద్ జూన్ 14 ( సాక్ష్యం)** రోజు రోజుకు ఆధునిక సమా జంలో సైబర్ క్రైమ్ నేరస్తులు నూతన పద్ధతులను ఉ పయోగి గిస్తూ అమాయకులను బురిడీ కొట్టిస్తున్న సమయంలో అవగా హన అప్రమత్తతతోనే వాటిని అరికట్టించవచ్చని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజాన్ తెలిపారు. ఈ సందర్భంలో జిల్లా ఎస్పీ ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ, సైబర్ క్రైమ్ గురైన వెంటనే 19 30 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సంప్ర దించాలని తెలిపారు. సైబర్ క్రైమ్ బాధితులు డబ్బును పోగొట్టుకున్న ఎడల గోల్డెన్ హావర్ అనగా ఒక గంటలోపు సంప్రదించినట్లయితే ఎక్కువ మొత్తం డబ్బులను బ్యాంకుల లో హెూల్డ్ చేసి వాటిని తిరిగి అందించే విధంగా కృషి చేయ వచ్చని, బాధితులు మోసపో యిన యెడల గంటలోపు ఫి ర్యాదు చేస్తే మరింత ప్రయోజ నం లభిస్తుందని తెలిపారు. సోషల్ మీడియాలో వేధింపుల కు గాని ఏపీకే ఫైల్స్, మొబైల్ హ్యాకింగ్, ఆన్లైన్ గేమ్స్ ఫ్రాడ్, బిజినెస్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్, క్రెడిట్ కార్డు ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్ అంటూ మార్కెట్లో సైబర్ నేర గాళ్లు వివిధ రకాల పద్ధతుల ను ఉపయోగిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపా రు. ప్రజలు ఎంత అప్రమత్తత తో ఉంటే అంత జాగ్రత్తగా ఉం టూ తెలియని లింకులను అప్లి కేషన్లను వాడకుండా ఉండటం మంచిదని సూచించారు. జిల్లా లో గతవారం ఐదు సైబర్ క్రై మ్ ఫిర్యాదులు అందాయని తెలిపారు. వాటిలో కొన్ని వివ రాలు పట్టణంలోని మహిళకు క్రెడిట్ కార్డు ద్వారా మహిళ అ కౌంట్ నుండి తనకు తెలియ కుండానే 15,460 రూపా యల ను పోగొట్టుకోవడం జరిగింద ని, దానిపై సైబర్ క్రైమ్ వెబ్సై ట్ లో ఫిర్యాదు చేయడం జరి గిందని తెలిపారు. ఉట్నూర్ కి చెందిన మెస్రం అశోక్ అనే వ్యక్తి ఆన్లైన్లో టాస్కుల మీద టాస్కులను కేటాయించిన సై బర్ నేరగాడు అధిక డబ్బును ఆశ చూపి తన వద్ద నుండి డబ్బులు లాగే ప్రయత్నం చేశాడ ని అశోక్ సైబర్ క్రైమ్ వెబ్సైట్ ద్వారా ఫిర్యాదు చేశారు . ఆది లాబాద్ పట్టణానికి చెందిన సి హెచ్ శివకుమార్ అనే వ్యక్తి టె లిగ్రామ్ లో అధిక డబ్బు అ త్యాశ చూపి ఆన్లైన్ లో అధిక లాభాలు వస్తాయని అత్యాశ చూపి అతని వద్ద నుండి దాదా పు 5 లక్షల రూపాయలను తీ సుకొని మోసం చేసిన ఘటన లో సైబర్ క్రైమ్ లో ఫిర్యాదు చేశాడని తెలిపారు.

మాజీ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్‌ని

## పరామర్శించిన డాక్టర్ వివేక్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 14 (సాక్ష్యం న్యూస్)** ఇటీవల మోకాళ్ళ ఆపరేషన్ చేయించుకున్న మాజీ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్ హైదరాబాద్‌లో వారి ఇంట్లో మర్యాదపూర్వకంగా కలిసి వారిని పరామర్శించారు. త్వరలో కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని, ప్రజల సమస్యలకి పై పోరాడాలని డాక్టర్ వివేక్ కోరారు.

## పార్ధవ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించి డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 14 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లామరిపెడ మండలం, బీచ్ రాజు పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని, జరుపుల తండ గ్రామానికి చెందిన బానోత్ భద్రు నాయక్, అనారోగ్యంతో స్వర్గస్తులవంగా పార్ధవ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్, మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు వారి వెంట గ్రామ మాజీ సర్పంచ్ నాతి కృష్ణ, బి, రామారావు, రమేష్, శంకర్, సురేష్, రాంకిషన్, రవి, రామన్న, వేవిందర్, తదితరులు పాల్గొన్నారు.

## బెయిల్ రావడంతో బోరుగడ్డ విడుదల

**గుంటూరు,జూన్14(సాక్ష్యం):** రౌడీ షీటర్ బోరుగడ్డ అనిల్ జైలు నుంచి విడుదలయ్యారు. అనిల్ పై రాష్ట్రవ్యాప్తంగా 50కిపైగా కేసులు నమోదయ్యాయి. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చెయ్యడంతో గుంటూరు, అనంతపురం జిల్లాలలో బోరుగడ్డపై కేసులు నమోదయ్యాయి. గుంటూరులో చర్చి వివాదంలో కర్లపూడి బాబూప్రకాష్ ను బెదిరించిన ఘటనపై కేసు నమోదు అయ్యిం. గతేడా అక్టోబర్ లో బోరుగడ్డను పోలీసులు అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపర్చడంతో రిమాండ్ ఫించిం. దీంతో బోరుగడ్డను రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. అప్పటినుంచి బోరుగడ్డపై నమోదైన కేసులలో పోలీసులు వివిధ కోర్టులలో హాజరుపర్చారు. 2016లో పెదకాకాని సర్వేయర్ మల్లిఖార్జునరావును బెదిరించిన కేసులో గుంటూరు కోర్టు బెయిల్ మంజూరు చెయ్యడంతో గుంటూరు జిల్లా జైలునుంచి బోరుగడ్డ విడుదలయ్యారు.

## నా ఇంటికి నన్నే పోనివ్వరా

పోలీసుల తీరుపై కేతిరెడ్డి అసహనం



**అనంతపురం,జూన్14(సాక్ష్యం):** తాడిపత్రికి తనని పోలీసులు వెళ్లనివ్వడంలేదని తాడిపత్రి మాజీ ఎంఎల్ఎ కేతిరెడ్డి పెద్దారెడ్డి మండిపడ్డారు. హైకోర్టు ఆదేశాలను ఆంధ్రప్రదేశ్ పోలీసులు పాటించడంలేదని ధ్వజమెత్తారు. తాడిపత్రిలో టిడిపి నేత జెసి ప్రభాకర్ రెడ్డి కనుసన్నల్లో ఖాకీలు చేస్తున్నారని విమర్శలు చేశారు. శనివారం ఉదయం తాడిపత్రికి వెళ్తున్న పెద్దారెడ్డిని యల్లనూరు మండల తిమ్మంపల్లి గ్రామ శివారులో వాహనాలను పెట్టి పోలీసులు అడ్డుకోవడంతో పెద్దారెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే తాడిపత్రి పర్యటన పలుమార్లు వాయిదా వేసుకున్నానని, తాడిపత్రిలో సొంతిళు ఉందని, తన ఇంటికి తాను వెళ్తానంటే పోలీసులు ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. తాడిపత్రిలో టిడిపి గుండాలు కత్తులు, కటారాలతో సంచరిస్తున్నారని విమర్శలు గుప్పించారు. తాడిపత్రిలో ఐపిఎస్ అధికారి విధులు నిర్వహిస్తున్న ప్రయోజనం లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. తాడిపత్రిలో గంజాయి, అక్రమ దందాలు కొనసాగుతున్నాయని, తాను తాడిపత్రికి వెళ్తే అక్రమ దందాలు సాగవని జెసి ప్రభాకర్ రెడ్డి భయపడుతున్నారని పెద్దారెడ్డి దుయ్యబట్టారు. విశాఖపట్నంలో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఉండడంతో తనకు రక్షణ కల్పించలేమని ఎస్‌పి జగదీష్ తెలిపారన్నారు. పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్తే ఆయనకు భద్రత కల్పించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.

## ఎపిలో డిఎస్సీ పరీక్షలు వాయిదా

జూలై 1,2 తేదీలకు మార్పు

**అమరావతి,జూన్14(సాక్ష్యం):** ఆంధ్రప్రదేశ్ లో ఈ నెల 20,21 తేదీల్లో జరగాల్సిన డీఎస్సీ పరీక్షలు వాయిదా పడ్డాయి.జులై 1,2 తేదీల్లో ఈ పరీక్ష నిర్వహిస్తామని డీఎస్సీ కన్వీనర్ కృష్ణారెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంటర్నేషనల్ యోగా ను ఘనంగా నిర్వహించేందుకు కసరత్తు చేస్తోంది. జూన్ 21న విశాఖలో జరిగే యోగా కార్యక్రమానికి ప్రధాని మోదీ రానున్నారు. సాగర తీరంలో సుమారు 5 లక్షల మంతో యోగాసనాలు వేయించేందుకు చర్యలు చేపట్టారు. ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని తలపెట్టడంతో అధికారులందరూ ఆ కార్యక్రమంలో ఉంటారు. . ట్రాన్స్‌పోర్ట్ కూడా తక్కువ అందుబాటు-లో ఉంటు-ం. అలాంటి సందర్భంలో పరీక్షలు పెడితే అభ్యర్థులు ఇబ్బంది పడతారని ప్రభుత్వం భావిస్తోం. అందుకే వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకుం. యోగా డే సందర్భంగా పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులను దృష్టిలో ఉంచుకుని వారి రాకపోకలకు అంతరాయం కలగకూడదనే ఉద్దేశంతో ఈ పరీక్షల తేదీలు మార్చినట్లు- తెలిపారు. ఈ అభ్యర్థులకు జులై 1, 2 తేదీల్లో పరీక్ష నిర్వహిస్తామని, దీనికి సంబంధించి పరీక్షా కేంద్రాలు, పరీక్ష తేదీలు మార్చిన హాల్ టిక్కెట్లు అందుబాటులో ఉంచుతామని కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. అభ్యర్థులు మార్చిన హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకొని దాని ప్రకారం పరీక్షలకు హాజరు కావాలని తెలిపారు.

## ప్రధాని విశాఖ పర్యటన ఖరారు

21న అంతర్జాతీయ యోగా డేకు హాజరు



**విశాఖపట్నం,జూన్14(సాక్ష్యం):** ప్రధానమంత్రి నరేంద్రమోదీ విశాఖ పర్యటన ఖరారైం. ఈనెల 21న విశాఖలో ఏర్పాటు- చేసిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో మోదీ పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ విడుదలైం. 20న సాయంత్రం భువనేశ్వర్ నుంచి ప్రధాని విశాఖ చేరుకుని తూర్పునౌకాదళం అతిథి గృహంలో బస చేస్తారు. 21న ఉదయం 6:30 నుంచి 7:45 గంటల వరకు విశాఖ సాగరతీరంలోని ఆర్కే బీచ్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొంటారు. అదే రోజు ఉదయం 11:50 గంటలకు విశాఖ నుంచి ఢిల్లీ బయలుదేరతారు. ఈ నెల 21న విశాఖలో ప్రపంచ యోగా దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లు- చురుగ్గా జరుగుతున్నాయి. ప్రధానితోపాటు- 5 లక్షలు మంది యోగా చేసేలా ఏర్పాట్లు- చేస్తున్నారు. ప్రతి వెయ్యి మంకి ఒక బ్లాక్ ఏర్పాటు- చేసి, ఒక యోగా -ట్రైనర్‌ను అందుబాటు-లో ఉంచేలా ప్రణాళిక రూపొంంచారు. ఇందుకోసం ఆంధ్రా వర్సిటీ-, కేంద్ర ఆయుష్ విభాగాలతోపాటు- రాష్ట్ర క్రీడా సంస్థ నిపుణులు విశాఖలో శిక్షణ ఇస్తున్నారు.

## గంజాయి రవాణా చేస్తున్న దంపతులు

వారితో పాటు మరో ఇద్దరి పట్టివేత



**రాజమండ్రి,జూన్14(సాక్ష్యం):** అక్రమ గంజాయి నిల్వ ఉంచి ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్న భార్యాభర్తలు, వీరికి సహకరిస్తున్న మరో ఇద్దరు వ్యక్తులను తూర్పు గోదావరి జిల్లా రాజానగరం పోలీసులు పట్టుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి ఒక వ్యాన్, కారు, రెండు మోటారు సైకిళ్లను, రేకుల షెడ్ సీజ్ చేసినట్లు తెలిపారు. గంజాయి కేసుకు సంబంంచిన వివరాలను రాజమండ్రి నార్త్ జోన్ డిఎస్పీ వై. శ్రీకాంత్ వెల్లడించారు. రాజానగరం మండలంలో కొండగుంటూరు కొండాలమ్మ గుడి సమీపంలో ప్రైవేట్ లే అవుట్ రేకుల షెడ్ లో వీరిని పోలీసులు పట్టు-కున్నారని తెలిపారు. ఒరిస్సా జిల్లా చిత్రకొండ రఘువీర్ రాయ్, ఇతని భార్య ప్రశాంతి రాయ్ గంజాయి అక్రమంగా నిల్వ ఉంచి రవాణా చేస్తున్న కేసులో అరెస్టు చేశారు పోలీసులు. కారులో భార్యాభర్తలు గంజాయి తీసుకుని వచ్చినట్లు- తెలిసి పోలీసులు తనిఖీ చేసి పట్టుకున్నారు. వీరికి సహకరించిన ఒరిస్సా రాష్ట్రం మల్కాగిరి జిల్లా చిత్రకొండ మండలం దొరగుడ పంచాయతీ సురేష్ చంద్ర కులదీప్, అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం పొల్లూరు గ్రామానికి చెందిన చందన్ మండల్ ను అరెస్టు చేశారు. కారులో నుంచి 11 ప్యాకెట్లు 23.101 కేజీల గంజాయి దించుతుండగా దాడులు చేసి పట్టు-కున్నారు. గంజాయి, రవాణాకు ఉపయోగిస్తున్న ఒక వ్యాన్, కారు, రెండు బైకులను సీజ్ చేశారు. ఈ అక్రమ సంపాదనతో కొంతమూరులో విశాలమైన ఇల్లు కొనుగోలు చేసుకుని నివాసం ఉంటున్నారు నిందితులు. కొండ గుంటూరులో రేకుల షెడ్ సీజ్ చేశారు. కొంతమూరు ఇల్లు సీజ్ చేయడానికి ఉన్నతాధికారులకు నివేకలు పంపించారు పోలీసులు.

## కూర్మ గ్రామంలో అగ్నిప్రమాదంపై అనుమానాలు

ఆ కోణంలోనూ దర్యాప్తు చేపడతాం

అధికారులను ఆదేశించిన డిప్యూటి సిఎం పవన్



**అమరావతి,జూన్14(సాక్ష్యం):** శ్రీకాకుళం జిల్లా కూర్మ గ్రామంలో అగ్నిప్రమాద ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్న తరుణంలో ఆ కోణంలోనూ దర్యాప్తు చేపట్టాలని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఆదేశించారు. ప్రమాద ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పంంచారు. ఆధునిక హంగులు లేకుండా ఆధ్యాత్మిక చింతనతో జీవించేలా తీర్చిద్దుకున్న కూర్మ గ్రామం అగ్నికి ఆహుతి కావడం దురదృష్ట కరమన్నారు. అగ్నిప్రమాదంపై పోలీసులు లోతుగా విచారణ చేయాలని సంబంధిత యంత్రాంగానికి సూచనలు చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్న తరుణంలో ఆ కోణంలోనూ దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. కూర్మ గ్రామంలో ప్రస్తుత పరిస్థితిపై జిల్లా అధికారులతో మాట్లాడి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. సనాతన ధార్మిక జీవనం కోసం ఇస్కాన్ ఆధ్వర్యంలో ఈ గ్రామం ఏర్పాటైందని తెలిపారు. కూర్మ గ్రామవాసులు యాంత్రిక జీవన విధానాలకు భిన్నంగా మట్టి ఇళ్లల్లో ఉంటూ ప్రకృతి వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారన్నారు. వేద విద్యను అభ్యసించే చిన్నారులు సంస్కృతం, తెలుగు, హిందీ, ఆంగ్లం అనర్గళంగా మాట్లాడుతూ ఉంటారని అన్నారు. వర్తమాన కాలంలో విశిష్టంగా ఉన్న ఈ గ్రామం పునరుద్ధరణపై దృష్టి సారించాలని డిప్యూటీ-సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఇటీవల కూర్మ గ్రామంలోని ఆధ్యాత్మిక ప్రసంగాలు చేసే రాధాకృష్ణ మందిరంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వేద విద్యను అభ్యసించే చిన్నారులు సంస్కృతం, తెలుగు, హిందీ, ఆంగ్లం అనర్గళంగా మాట్లాడుతూ ఉంటారని అన్నారు. వర్తమాన కాలంలో విశిష్టంగా ఉన్న ఈ గ్రామం పునరుద్ధరణపై దృష్టి సారించాలని డిప్యూటీ-సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఇటీవల కూర్మ గ్రామంలోని ఆధ్యాత్మిక ప్రసంగాలు చేసే రాధాకృష్ణ మందిరంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.దీంతో భక్తులు భయంతో పరుగులు తీశారు. ఈ ఘటనలో విలువైన గ్రంథాలు, పుస్తకాలు అగ్నికి ఆహుతయ్యాయి. దాదాపు రూ.50 లక్షల మేర ఆస్తినష్టం వాటిల్లినట్లు అంచనా. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీం రంగంలోకి దిగి పలు ఆధారాలను సేకరించాయి. గతంలోనూ దుండగులు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడ్డారని నిర్వాహకులు తెలిపారు.

## జాతీయ లోక్ అదాలత్ ద్వారా 8195 కేసులు పరిష్కారం

– జిల్లా న్యాయమూర్తి ఎన్ ప్రేమలత





**గద్వాల జూన్14(సాక్ష్యం):** జోగులాంబ గద్వాల జిల్లా కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన రెండవ జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 8195 కేసులు పరిష్కరించబడ్డాయి అని లోక్ అదాలత్ న్యాయ సేవా సంస్థ చైర్మన్ %డ% జిల్లా న్యాయమూర్తి ఎన్.ప్రేమలత ఒక ప్రకటనలో తెలిపారు.జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ,లోక్ అదాలత్ ద్వారా ఇరువర్గాల వారు రాజీ మార్గంలో కేసును పరిష్కరించుకోవడం వల్ల ప్రశాంతంగా ఉండటానికి ఇది మంచి అవకాశం అని అన్నారు.ఇందులో సివిల్ కేసులు 17, క్రిమినల్ కేసులు 8164, బ్యాంక్ ప్రీ లిటిగేషన్ కేసులు 4, మోటార్ వాహన ప్రమాద కేసులు 2, సైబర్ కేసులు 10 పరిష్కరించామని అన్నారు. కేసుల నుండి కక్షి దారుల నుండి మొత్తం రూ.63,69,410 వసూలు చేశారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు జడ్జి ఎస్.రవికుమార్, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరీ వి.శ్రీనివాస్,అదనపు సీనియర్ సివిల్ జడ్జ టి.లక్ష్మి,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ పూజిత,ఎ.పి.పి.సంజన, సైబర్ క్రైమ్ సిఐ రాజు, న్యాయవాదులు,ఎస్సైలు మరియు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నేడు లోక్ అదలాత్





**కామారెడ్డి జూన్14(సాక్ష్యం):** తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు నేడు కామారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యం లో జిల్లా లో నేడు లోక్ అదాలత్ నిర్వహించినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. అనంతరం నేడు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు చైర్మన్ డాక్టర్. సిహెచ్ వి ఆర్ ఆర్ వరప్రసాద్ మాట్లాడుతూ లోక్ అదాలత్ కేసు పరిష్కారం అయి అవార్డు పాస్ చేస్తే అది అంతిమ తీర్పు అవుతుంది. చీటింగ్ కేసులు, సైబర్ కేసులు, బ్యాంకు ప్రీ లిటిగేషన్ కేసులు ,చెక్ బౌన్స్ కేసులు ఈ లోక్ అదాలత్ లో పరిష్కారం చేసుకోవచ్చు అన్నారు. ముఖ్యంగా భార్య భర్తల కేసులు కూడా పరిష్కారం చేయబడుతుంది. వారితో మాట్లాడి కలపడానికి ప్రయత్నించడం రాజి చేయడం వాళ్ళ వాటికి సంబంధించిన మిగతా కేసులు కూడా పరిష్కారం అయినట్టే అన్నారు. 498 ఐపీసీ కేసులలో కూడా మొదట పోలీస్ వాళ్ళు కేసు ఫైల్ చేయకుండా జాతీయ కోర్టు చెప్పిన విధంగా మొదట వారికి కౌన్సిలింగ్ ఇస్తున్నారని భావిస్తున్నాను అన్నారు. డి ఎల్ ఎస్ ఏ సెక్రటరీ ట్.నాగరాణి కూడా కేసుల పరిష్కారానికి ఇరు పార్టీలకి కౌన్సిలింగ్ చేసి పరిష్కరిస్తున్నారని అన్నారు. డి ఎల్ ఎస్ ఏ సెక్రటరీ ట్.నాగరాణి మాట్లాడుతూ వీలైనంత ఎక్కువ కేసులు పరిష్కారం చేసి జిల్లా కి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. జిల్లా అడిషనల్ సూపెరింటెండ్ అఫ్ పోలీస్ నర్సింహా రెడ్డి మాట్లాడుతూ మా సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని జిల్లా పోలీస్ లకి సూచనలు కూడా ఇచ్చామన్నారు. బార్ ప్రెసిడెంట్ నంద రమేష్ మాట్లాడుతూ మా న్యాయవాదులంద రు పూర్తి సహకారం ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాణి గారు, సీనియర్ సివిల్ జడ్జి సుమలత , జూనియర్ సివిల్ జడ్జి కామారెడ్డి సుధాకర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కామారెడ్డి దీక్ష, జిల్లా అడిషనల్ సూపెరింటెండ్ అఫ్ పోలీస్ నర్సింహా రెడ్డి, బార్ ప్రెసిడెంట్ నంద రమేష్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజా గోపాల్ గౌడ్ , ఏ పి పి దామోదర్ రెడ్డి , సూర్య ప్రకాష్, సీఐలు చంద్ర శేఖర్ రెడ్డి, సంపత్, న్యాయవాదులు శంకర్ రెడ్డి, దేవరాజ్ గౌడ్, శ్రీధర్, శ్యామ్ గోపాల్ రావు ,న్యాయ శాఖా సిబ్బంది భుజంగ్ రావు , శ్రీధర్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కామారెడ్డి సూపరింటెండెంట్ చంద్రసేన్ రెడ్డి ఇతరులుపాల్గొన్నారు.

## ప్రతి ఇంట్లో పండగ వాతావరణం

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జూన్14(సాక్ష్యం):** మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీతో ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం. నెలకొంటుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ మున్సిపాలిటీలోని ఒకటో వార్డ్ ఔరంగాబాద్ లోని రేషన్ షాపును జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మూడు నెలల సన్న బియ్యం జూన్ నెలలోనే సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందున అధికారులు సన్న బియ్యం పంపిణీలో జాప్యం చేయరాదని వేగవంతం చేయాలన్నారు.సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం గతంలో ఎన్నడు లేని విధంగా దేశంలో ఎక్కడ పంపిణీ చేయని సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని నిరుపేదలకు ఈ సంవత్సరం ఉగాది పర్వదినం నుండి ప్రారంభం కావడంతో జిల్లాలో సన్న బియ్యం తీసుకుంటున్న ప్రతి నిరుపేద కుటుంబాలలో సంబరాలు నెలకొన్నాయని చెప్పారు. జిల్లాలో మొత్తం 2,16,716 రేషన్ కార్డులు ఉన్నాయని. వీటి ద్వారా నెలకు 520 ఎఫ్ పీ షాపుల ద్వారా సుమారు 4,522 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేయబడుతుందని తెలిపారు. మూడు నెలల కోటా కలిపి మొత్తం 13,922 మెట్రిక్ టన్నులు అవసరం. ఇందులో 8,800 మెట్రిక్ టన్నులు (సుమారు 65%) ఇప్పటికే జిల్లాలోని 7 ఎంఎల్ ఎస్ పి స్టోరేజ్ పాయింట్ నుంచి 520 ఏఫ్ పి షాపులకు తరలించబ డిందన్నారు.మూడు నెలలకు సరిపడా బియ్యం ఈనెల 1వ తేదీ నుండి ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగించ నున్నారు. మూడు నెలల బియ్యాన్ని తీసుకున్న ప్రతి నిరుపేద కుటుంబం ఇంట్లో పండుగ వాతావరణం నెలకొందని వివరించారు.పేదల ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం ఎంతో గొప్ప విషయమని నిరుపేద కుటుంబాల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం కార్యక్రమానికి పగడ్బందీగా ఏర్పాట్లు

– పండుగ వాతావరణంలో కార్యక్రమ నిర్వహణ – పరిశీలించిన జిల్లా కలెక్టర్





**మెదక్ జూన్14(సాక్ష్యం):** హవేలీ ఘనపూర్ మండలం రైతు వేదికలో 16 న జరిగే రైతు నేస్తం కార్యక్రమ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మైక్ ఏర్పాట్లు, వీడియో కాన్ఫరెన్స్ సిస్టం రైతులకు సీటింగ్ కెపాసిటీ. సంబంధిత వివరాలను వ్యవసాయ శాఖ అధికారి వినయ్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడతారని, ఆ ప్రసారాన్ని అన్ని రైతునేస్తం కేంద్రాల్లో ప్రత్యక్ష ప్రసారం చేస్తారని తెలిపారు. ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి, అధిక సంఖ్యలో రైతులు హాజరయ్యేలా చూసి, కార్యక్రమాన్ని సముచితంగా నిర్వహించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వినయ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ 25లో వాగ్దేవి విద్యార్థుల అత్యుత్తమ ఫలితాలు



**మహబూబ్ నగర్ జూన్14(సాక్ష్యం):** మెడికల్ సీట్ల ప్రవేశాలకు దేశవ్యాప్తంగా నిర్వహించే నీట్ యూజీ 2025 పరీక్ష ఫలితాలలో జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ డంకా మోగించారని వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి శని వారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థులందరినీ ప్రత్యేకంగా అభినందించారు. వన్ క్లాస్ ప్రత్యేక ప్రోగ్రాం తో ఇన్నోవేటివ్ సైంటిఫిక్ టీచింగ్ అప్రోచ్ తో నాణ్యమైన విద్యను అందించి జాతీయస్థాయిలో మేము సైతం అంటూ విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి సాధారణ విద్యార్థులు సైతం డాక్టర్లుగా మార్చిన ఘనత వాగ్దేవి అని ఇంతటి ఘనవిజయానికి అధ్యాపకుల సమిష్టి కృషి అని మట్టిలో మాణిక్యాలై ఆర్థికంగా వెనుకబడిన కొందరు నిరుపేద విద్యార్థులకు ఉచిత కోచింగ్ ఇస్తూ వారి జీవిత కల అయినా డాక్టర్ కావడాన్ని నిజం చేసిన ఘనత వాగ్దేవి జూనియర్ కళాశాలకు దక్కిందని తెలిపారు 85 మంది విద్యార్థులలో 38 పైగా మెడికల్ సీట్లు సాధింపజేసి తల్లిదండ్రుల యొక్క ఆదరాభిమానాలు చూరగొన్న విద్యాసంస్థ వాగ్దేవి జూనియర్ కళాశాల కావడం చాలా సంతోషంగా ఉందని తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐఐటి నీట్ అకాడమీ ఇన్చార్జ్ పావని రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ గీతాదేవి వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి నందన్ రెడ్డి అకాడమీ అడ్వైజర్ యాకూబ్ ఎంసెట్ ఇంచార్జ్ షాకీర్ ఎగ్జామినేషన్ ఇంచార్జ్ చెన్నయ్య మరియు యాజమాన్య సభ్యులు కోట్ల శివకుమార్, సతీష్ రెడ్డి నాగేందర్, రాఘవేంద్రరావు మరియు అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ లోక్ అదాలత్ ద్వారా 24,713 కేసుల పరిష్కారం





**మహబూబ్ నగర్ జూన్14(సాక్ష్యం):** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లాలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ద్వారా 24,713 కేసులు పరిష్కరించారు. ఈ కేసుల పరిష్కారం కోసం మహబూబ్ నగర్ జిల్లా కోర్టులో 5 బెంచీలను మరియు జడ్చర్ల కోర్టులో 2 బెంచీలను ఏర్పాటు చేయడం జరిగింది.

**జాతీయ లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం – రాజీ మార్గమే రాజ మార్గం**

జిల్లా జడ్జి కోర్టు లో మోటర్ వెహికిల్ యాక్సి డెంట్ కేసును నష్ట పరిహారం కోసం కక్షిదారులు దాఖలు చేసినారు. ఈ కేసు నెం.457/2024 లో నష్ట పరిహారం రూ.50,00,000/- గాను ప్రతివాది న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ వారి మధ్య అంగీకారం ప్రకారం %=ం%.33,00,000/- రాజీ మార్గంలో పరిష్కరించడం జరిగింది. కక్షిదారుల న్యాయవాది అశోక్ గౌడ్ అవార్డును కక్షిదారులకు జిల్లా జడ్జి బి.పాపిరెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మూడవ అదనపు జిల్లా జడ్జి (ఫ్యామిలీ కోర్టు) ఆర్.శ్రీదేవి, జడ్జి పోక్సో కోర్టు టి. రాజా రాజేశ్వరి, వి. ఈశ్వరయ్య, ఎఫ్ ఏ సి కార్యదర్శి, జిల్లా న్యాయ సేవా సంస్థ, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి జి. రాధిక, స్పెషల్ జే ఎం ఎఫ్ సి మొబైల్ కోర్ట్ జడ్జి మహమ్మద్ మునావర్ హుస్సేన్, ఎ. రవి శంకర్ స్పెషల్ జే.ఎం.ఎఫ్.సి ఎక్సైజ్ కోర్ట్ జడ్జి మరియు 4 వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎం. ఎస్ కె.భావన, 2వ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీమతి నిర్మల, శశిధర్, సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ పి. వెంకటేశ్వర్లు, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జీ.వి.రమణ రెడ్డి, ఇన్సూరెన్స్ అడ్వకేట్స్, స్టాండింగ్ కౌన్సిల్స్, లోక్ అదాలత్ మెంబర్స్, కక్షిదారులు, అడ్వకేట్స్, పార లీగల్ వాలంటీర్లతో పాటు అన్ని బ్యాంకుల సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదలత్‌లో రూ.1.40 కోట్ల యాక్సిడెంట్ పాలసీ కేస్ పరిష్కారం

– జాతీయ లోక్ అదలత్ చరిత్రలో ఇంత పెద్ద క్లైమ్ చేయడం ఇదే మొదటిసారి



**కామారెడ్డి జూన్14(సాక్ష్యం):** కామారెడ్డి జాతీయ లోక్ అదాలత్‌లో కీలక పరిష్కారం సాధన జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ (డి ఎల్ ఎస్ ఏ), కామారెడ్డి 2025 జూన్ 14న జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో కామారెడ్డి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ (డి ఎల్ ఎస్ ఏ) ఒక ముఖ్యమైన విజయాన్ని నమోదు చేసింది. దాదాపు 1.40 కోట్ల విలువైన ఒక మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్ కేసు సామరస్యపూరితంగా పరిష్కరించబడింది. ఈ విజయవంతమైన పరిష్కారం కామారెడ్డి జిల్లాలో లోక్ అదాలత్ వ్యవస్థను న్యాయ ప్రాప్తిలో ప్రభావవంతమైన మాధ్యమంగా నిలబెట్టింది. కేసు నేపథ్యం ఈ కేసులో మరణించిన ప్రభుత్వ ఉద్యోగి తల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ తడ్వాయి గ్రామం సమీపంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్నప్పుడు జరిగిన ప్రమాదంలో మరణించిన ఘటనకు సంబంధించింది. మృతుని కుటుంబం శ్రీరామ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ సహా పలువురు ప్రతివాదులపై కోర్టులో క్లెయిమ్ దాఖలు చేసింది.వారు మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్ (ఎం ఏ సి టి) మరియు జిల్లా కోర్టును న్యాయవాదులు టి. దేవరాజ్ గౌడ్, నంద రమేశ్, మరియు జె.పి. శ్రవణ్ గౌడ్ ద్వారా ఆశ్రయించి, ₹2 కోట్ల పరిహారం కోరారు.మధ్యవర్తిత్వం మరియు పరిష్కారం కామారెడ్డి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సౌజన్యంతో చేపట్టిన చర్చలు, సమన్వయ కృషి ఫలితంగా, రెండు పక్షాలు ఒక సామరస్యపూరిత ఒప్పందానికి వచ్చాయి. ఇందులో ప్రతివాదులు ₹1.40 కోట్లను పరిహారంగా చెల్లించేందుకు అంగీకరించడంతో, ఈ కేసు జాతీయ లోక్ అదాలత్ ద్వారా విజయవంతంగా పరిష్కరించబడింది.మాన్యతలు మరియు అభినందనలు ఈ విజయవంతమైన పరిష్కారంలో భాగంగా, ప్రధాన జిల్లా న్యాయమూర్తి మరియు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, ఈ కేసులో పాత్ర వహించిన న్యాయవాదులను మరియు సహకరించిన ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులను హృదయపూర్వకంగా అభినందించారు. ఫలితం మరియు ప్రభావం ఈ పరిష్కారం ద్వారా బాధిత కుటుంబానికి సకాలంలో న్యాయం లభించడమే కాక, ప్రజలకు సత్వర, సరళమైన న్యాయనివారణ అందించడంలో లోక్ అదాలత్ వ్యవస్థ ఎంత ప్రభావవంతంగా ఉందో స్పష్టమైంది. కామారెడ్డి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్రజలందరినీ తమ వివాదాలను జాతీయ లోక్ అదాలత్ వేదికగా త్వరితగతిన, తక్కువ ఖర్చుతో పరిష్కరించుకునేలా ప్రోత్సహిస్తుంది.

## అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకొని రక్తదానం



**బాన్సువాడ టౌన్ జూన్14(సాక్ష్యం):** శనివారం ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ బాన్సువాడ నందు రక్త దానం చేయడం జరిగింది. పేద గర్భిణులకు ఆదుకోవాలని సంకల్పంతో మీరిచ్చే రక్తం మరొకరికి జీవితం ఒకరికి దానం మరొకరికి ప్రాణం. కాబట్టి యువత ముందుకు వచ్చి రక్తదానం చెయ్యడం జరిగింది. ఈ రక్త దాన దినోత్సవం జరపడానికి ముఖ్య అతిథులు రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బాన్సువాడ హాస్పెటల్ సూపర్డెంట్ విజయ లక్ష్మి, ఆర్ ఎం ఓ సుజాత, ల్యాబ్ టెక్నీషియన్ రఘు పాల్గొనడం జరిగింది. ఇందులో భాగంగా రక్తదానం చేసిన వారు ఎండి గౌస్ ఇప్పటివరకు 51 సార్లు రక్తదానం చేశారు. రాథోడ్ సునీల్, మహేష్, సూర్యకాంత్, రవీందర్, శేఖర్, గణేష్, మస్తాన్, అనిల్ తదితరులు పాల్గొనడం జరిగింది.






# డబ్ల్యూటీసీ విజేతగా సౌతాఫ్రికా..

## 27 ఏళ్ల కల సాకారం 5 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాపై గెలుపు మార్క్రామ్ కీలక ఇన్నింగ్స్

దక్షిణాఫ్రికా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకుంది. శనివారం సౌతాఫ్రికా జట్టు డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాను 5 వికెట్ల తేడాతో ఓడించింది. దక్షిణాఫ్రికా జట్టు క్రికెట్ ఏ ఫార్మాట్‌లోనైనా మొదటిసారి ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. ఇది మాత్రమే కాదు, సౌతాఫ్రికా జట్టు 27 సంవత్సరాల తర్వాత ఐసిసీ టోర్నమెంట్‌ను గెలుచుకుంది. అంతకుముందు సౌతాఫ్రికా జట్టు 1998లో ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది.లండన్‌లోని లార్డ్స్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో నాలుగో రోజు భోజన విరామానికి ముందే దక్షిణాఫ్రికా 5 వికెట్లకు 282



పరుగుల లక్ష్యాన్ని చేరుకుంది. ఐడెన్ మార్క్రామ్ 136 పరుగులు చేయగా, టెంబా బావుమా 66 పరుగుల ఇన్నింగ్స్ ఆడారు. రెండో ఇన్నింగ్స్ లో ఆస్ట్రేలియా 218 పరుగులు చేసి దక్షిణాఫ్రికాకు 282 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. తొలి ఇన్నింగ్స్ లో ఆస్ట్రేలియా 212 పరుగులు చేయగా, దక్షిణాఫ్రికా 138 పరుగులు చేసింది. ఇక్కడ కంగారూ జట్టు 74 పరుగుల ఆధిక్యాన్ని పొందింది. లార్డ్స్‌లో జరిగిన నాల్గవ ఇన్నింగ్స్‌లో, మొత్తం 200ం పరుగుల లక్ష్యాన్ని 4 సార్లు మాత్రమే ఛేదించినట్లు రికార్డులు చెబుతున్నాయి. దీని కారణంగా దక్షిణాఫ్రికాకు విజయం కొంచెం కష్టంగా అనిపించింది. సమస్య ఏమిటంటే, దక్షిణాఫ్రికా దీనికి ముందు 5 సార్లు మాత్రమే టెస్టుల్లో మొత్తం 250ం పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. అది కూడా, చివరిసారిగా 2008 సంవత్సరంలో అలా చేసింది. కానీ, ఐడెన్ మార్క్రామ్, టెంబా బావుమా బ్యాటింగ్ చేసిన విధానం తర్వాత, దక్షిణాఫ్రికాకు ఎటువంటి ప్రతికూలతలు ఎదురుకాలేదు. దీంతో విజయానికి మార్గం సులభం అయింది. ఫలితంగా దక్షిణాఫ్రికా చరిత్ర సృష్టించింది. 282 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో దక్షిణాఫ్రికా మూడో రోజునే 2 వికెట్లకు 213 పరుగులు చేసింది. దీనిలో టెంబా బావుమా, ఐడెన్ మార్క్రామ్ మధ్య మూడో వికెట్‌కు సెంచరీ భాగస్వామ్యం కీలక పాత్ర పోషించింది. అయితే, నాల్గవ రోజు ఆట ప్రారంభమైనప్పుడు ఆ భాగస్వామ్యంలో గణనీయమైన పెరుగుదల కనిపించలేదు. మూడవ రోజు 65 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన టెంబా బావుమా, నాల్గవ రోజు తన స్కోరుకు మరో పరుగు మాత్రమే జోడించగలిగాడు. పాట్ కమ్మిన్స్ అతన్ని పెవిలియన్ చేర్చాడు. మూడవ వికెట్‌కు బావుమా, మార్క్రామ్ మధ్య మొత్తం 147 పరుగుల భాగస్వామ్యం నెలకొంది. టెంబా బావుమా, ఐడెన్ మార్క్రామ్‌ల భాగస్వామ్యానికి బ్రేకులు పడొచ్చు. కానీ, బ్రేక్ అవ్వడానికి ముందే, వారిద్దరూ తమ పనిని పూర్తి చేశారు. తమ జట్టును విజయ ఢంకా మోగించి %ఔజ% టైటిల్‌ను కైవసం చేసుకునే స్థాయికి తీసుకువచ్చారు. మంచి విషయం ఏమిటంటే, బావుమా ఔట్ అయిన తర్వాత, మార్క్రామ్ ఒక చివరలో నిలిచి జట్టును విజయానికి దగ్గరగా తీసుకెళ్లాడు. అయితే, మార్క్రామ్ అద్భుతమైన ఇన్నింగ్స్ విజయానికి 6 పరుగుల ముందు ముగిసింది. మార్క్రామ్ 136 పరుగులు చేశాడు. ఇది ఎప్పటికీ గుర్తుండిపోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

సంక్షిప్త స్కోర్లు:
ఆసీస్ తొలి ఇన్నింగ్స్: 212 ఆలౌట్
సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్: 138 ఆలౌట్
ఆసీస్ రెండో ఇన్నింగ్స్: 207 ఆలౌట్
సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్: 83.4 ఓవర్లలో 282/5

రెండు జట్ల ప్లేయింగ్-11
దక్షిణాఫ్రికా: టెంబా బావుమా (కెప్టెన్), ర్యాన్ రికెల్టన్, ఐడెన్ మార్క్రామ్, వియాన్ ముల్డర్, ట్రిస్టన్ స్టబ్స్, డేవిడ్ బెడింగ్‌హామ్, కైల్ వేరియన్ (వికెట్ కీపర్), మార్కో జాన్సెన్, కేశవ్ మహరాజ్, కగిసో రబడ, లుంగి ఎన్‌గిడి.
ఆస్ట్రేలియా: పాట్ కమిన్స్ (కెప్టెన్), ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లబుస్చాగ్నే, కామెరాన్ గ్రీన్, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, బ్యూ వెబ్‌స్టర్, అలెక్స్ కారీ (వికెట్ కీపర్), మిచెల్ స్టార్క్, నాథన్ లియాన్, జోష్ హాజిల్‌వుడ్.

# 29 ఏళ్ల కంగారుల కంచుకోట బద్దలు

## లార్డ్స్‌లో ఐడెన్ మార్క్రామ్ అరుదైన రికార్డు

ఆస్ట్రేలియాతో జరుగుతోన్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025 ఫైనల్‌లో సౌతాఫ్రికా బ్యాటర్ ఐడెన్ మార్క్రమ్ సెంచరీ సాధించి, ఎన్నో రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. కెప్టెన్ బవుమాతో కలిసి కీలక ఇన్నింగ్స్ ఆడిన మార్క్రమ్ 29 ఏళ్ల కరువును తీర్చేశాడు.ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025 ఫైనల్‌లో దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మన్ ఐడెన్ మార్క్రామ్ సెంచరీ సాధించిన సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్‌లోని లార్డ్స్‌లో ఆస్ట్రేలియాతో



జరుగుతున్న మ్యాచ్‌లో మూడో రోజున అతను ఈ అద్భుతమైన ఫీట్ సాధించాడు. ఇది మార్క్రామ్ టెస్ట్ కెరీర్‌లో ఎనిమిదో సెంచరీ. ఈ సెంచరీ ఇన్నింగ్స్‌లో, అతను టెంబా బావుమాతో కలిసి జట్టును విజయానికి దగ్గరగా తీసుకువచ్చాడు. దీంతో పాటు, అతను అనేక అద్భుతమైన రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు.ఐడెన్ మార్క్రమ్ కంటే ముందు, 1996 ప్రపంచ కప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియాపై ఒక బ్యాట్స్‌మన్ సెంచరీ చేశాడు. ఆ సమయంలో శ్రీలంకకు చెందిన అరవింద డి సిల్వా ఈ ఘనత సాధించాడు. ఆ తర్వాత ఆస్ట్రేలియా అనేక ఐసీసీ ఈవెంట్లలో ఫైనల్స్ ఆడింది. కానీ, ఒక్క సెంచరీ కూడా నమోదు కాలేదు. ఇప్పుడు 29 సంవత్సరాల తర్వాత, మార్క్రమ్ ఈ కరువును అంతం చేశాడు.లార్డ్స్‌లో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో నాల్గవ ఇన్నింగ్స్‌లో సెంచరీ చేసిన ఐదవ టూరింగ్ బ్యాట్స్‌మన్ ఐడెన్ మార్క్రామ్. అతని ముందు, ఆస్ట్రేలియాకు చెందిన మైఖేల్ క్లార్క్ చివరిసారిగా 2009లో ఈ ఘనత సాధించాడు. ఈ విధంగా, 19 సంవత్సరాల తర్వాత, టూరింగ్ జట్టుకు చెందిన బ్యాట్స్‌మన్ లార్డ్స్ టెస్ట్ మ్యాచ్‌లో నాల్గవ ఇన్నింగ్స్‌లో సెంచరీ సాధించాడు. మార్క్రామ్, క్లార్క్ కాకుండా, వెస్టిండీస్‌కు చెందిన గోర్డాన్ గ్రీనిడ్జ్ (1984), రాయ్ ఫ్రెడరిక్స్ (1976), ఆస్ట్రేలియాకు చెందిన డాన్ బ్రాడ్‌మాన్ (1938), భారతదేశానికి చెందిన అజిత్ అగార్కర్ (2002) కూడా అలాంటి ఘనతను సాధించారు. ఫైనల్ తొలి ఇన్నింగ్స్‌లో ఐడెన్ మార్క్రామ్ ఒక్క పరుగులేమీ చేయకుండానే ఔటయ్యాడు. రెండవ ఇన్నింగ్స్‌లో సెంచరీ సాధించాడు. లార్డ్స్‌లో ఈ ఘనత సాధించిన నాల్గవ ఓపెనర్ అతను. అతని కంటే ముందు, ఆస్ట్రేలియాకు చెందిన సిడ్నీ బార్న్స్ (1948), వెస్టిండీస్‌కు చెందిన రాయ్ ఫ్రెడరిక్స్ (1976), ఇంగ్లాండ్‌కు చెందిన మైఖేల్ వాఘన్ (2002) ఈ ఘనత సాధించారు. ఈ నలుగురూ మొదటి ఇన్నింగ్స్‌లో సున్నా పరుగులకే ఔటయ్యారు. రెండవ ఇన్నింగ్స్‌లో సెంచరీ సాధించారు.ఐడెన్ మార్క్రమ్ టెస్ట్ మ్యాచ్ నాల్గవ ఇన్నింగ్స్‌లో ఓపెనర్‌గా మూడోసారి సెంచరీ చేయడం ద్వారా అద్భుతాలు చేశాడు. దీనితో, అతను హెర్బర్ట్ సట్‌క్లిఫ్, జియోఫ్రీ బాయ్‌కాట్, గోర్డాన్ గ్రీనిడ్జ్, గ్రాహం గూచ్‌లతో సమం అయ్యాడు. ఈ రికార్డు భారతదేశానికి చెందిన సునీల్ గవాస్కర్, దక్షిణాఫ్రికాకు చెందిన గ్రేమ్ స్మిత్ పేరిట ఉంది. వీరంతా నాల్గవ ఇన్నింగ్స్‌లో నాలుగుసార్లు సెంచరీ చేశారు. ఇంగ్లాండ్‌లో ఒకే టెస్ట్‌లో వికెట్ తీసి సెంచరీ చేసిన నాల్గవ దక్షిణాఫ్రికా ఆటగాడు ఐడెన్ మార్క్రామ్. అతని కంటే ముందు, 1935లో బ్రూస్ మిచెల్, 1965లో గ్రేమ్ పొల్లాక్, 1998, 2012లో జాక్వెస్ కాలిస్ ఈ ఘనత సాధించారు. లార్డ్స్‌లో తన సెంచరీతో ఐడెన్ మార్క్రమ్ ఐసీసీ ఫైనల్స్‌లో సెంచరీ చేసిన తొలి దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. 275 కంటే ఎక్కువ లక్ష్యాన్ని ఛేదించే సమయంలో దక్షిణాఫ్రికా తరపున అతను సెంచరీ చేయడం ఇది మూడోసారి. మొత్తం మీద, ఈ విషయంలో గవాస్కర్, యూనస్ ఖాన్, రికీ పాంటింగ్ మాత్రమే అతని కంటే ముందున్నారు.

# సౌతాఫ్రికాపై కాసుల వర్షం..

ఇంగ్లాండ్‌లోని లార్డ్స్‌లో జరిగిన ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికా ఆస్ట్రేలియాను ఓడించింది. ఇది టోర్నమెంట్ మూడవ ఎడిషన్. 2021లో న్యూజిలాండ్, 2023లో ఆస్ట్రేలియా టైటిల్‌ను గెలుచుకున్నాయి. రెండూ ఫైనల్‌లో భారత్‌ను ఓడించాయి. ఈసారి కంగారూ జట్టు టైటిల్‌ను కాపాడుకోవడానికి బరిలో నిలిచింది. కానీ ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. మరోవైపు, దక్షిణాఫ్రికా 1998 తర్వాత మొదటిసారి ఐసీసీ ట్రోఫీని గెలుచుకుంది. అంతకుముందు చివరిసారి



%×జజ% నాకౌట్ ట్రోఫీని గెలుచుకుంది. విజేతగా నిలిచినందుకు దక్షిణాఫ్రికాకు 3.6 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 30.78 కోట్లు) ఇచ్చారు. రన్నరప్ ఆస్ట్రేలియా 2.16 మిలియన్ డాలర్లతో (సుమారు రూ. 18.56 కోట్లు) సంతృప్తి చెందాల్సి వచ్చింది. భారత్ తొలిసారి ఫైనల్‌కు చేరుకోలేకపోయింది. ఈసారి 1.44 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 12.13 కోట్లు) అందుకుంది. గత రెండు ఎడిషన్లతో పోలిస్తే 2023-25 ఎడిషన్ ప్రైజ్ మనీ భారీగా పెరిగింది.
2021, 2023లో మొత్తం ప్రైజ్ మనీ %వి%3.8 మిలియన్లు (సుమారు రూ. 32.49 కోట్లు). విజేతలు (న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) %వి%1.6 మిలియన్లు (సుమారు రూ. 13.68 కోట్లు), రన్నరప్ (భారతదేశం) రెండు సందర్భాలలోనూ %వి%0.8 మిలియన్లు (సుమారు రూ. 7.6 కోట్లు) అందుకున్నాయి. 2025-27 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్ జూన్ 20న ప్రారంభమవుతుంది. శనివారం (జూన్ 14) ఫైనల్ ముగియడంతో కొత్త సీజన్ మొదలుకానుంది. ఈసారి మొదటి సిరీస్ భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరుగుతుంది. జూన్ 20 నుంచి 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో రెండు జట్లు ఒకదానికొకటి తలపడతాయి.

## బౌండరీలైన్ వద్ద క్యాచ్‌ల్లో కీలక మార్పు

మెరిల్‌బోర్న్ క్రికెట్ క్లబ్ (%వీజజ%) క్రికెట్‌లో కొత్త నిబంధన తీసుకురానునుంది. బౌండరీ లైన్ వద్ద ఫీల్డర్లు అందుకునే క్యాచ్‌ల్లో కీలక మార్పు చేసింది. ఈ కొత్త నిబంధనను ఈనెలలోనే అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ రూల్స్ లో చేర్చనుంది. అయితే ఇది 2026 అక్టోబర్‌లో అమల్లోకి రానున్నట్లు ఎమ్‌సీసీ పేర్కొంది. దీంతో ఫీల్డర్లకు కొంత ఇబ్బంది కలిగే ఛాన్స్ ఉంది. ప్రస్తుతం క్రికెట్‌లో ఫీల్డర్లు, బౌండరీలైన్ దాటి బంతిని పట్టుకొని పలుమార్లు గాల్లోకి విసిరి, ఆ తర్వాత లైన్ లోపలకు వచ్చి క్యాచ్ పూర్తి చేస్తుంటారు. దీన్ని ఇప్పుడు ఔట్‌గానే పరిగణిస్తున్నారు. ఈ క్రమంలోనే అద్భుత ఫీల్డింగ్ విన్యాసాలు జరిగేవి. బిగ్‌బాష్ లీగ్ సహా పలు డొమెస్టిక్ లీగ్‌ల్లో ఇలాంటి క్యాచ్‌లు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. అయితే ఇలాంటి క్యాచ్‌లు ఔట్‌గా పరిగణించడంపై పలువురు



అభ్యంతరం తెలుపుతున్నారు. ఇది కరెక్ట్ కాదంటూ అభిప్రాయపడుతున్నారు. దీంతో ఇకపై అలాంటి క్యాచ్‌లు చెల్లవని ఎమ్‌సీసీ స్పష్టం చేసింది. ఫీల్డర్ బౌండరీ లైన్ బయటకు వెళ్లి గాల్లో బంతి అందుకుంటే, ఒకే ప్రయత్నంలో దాన్ని తిరిగి లోపలికి విసరాలి. ఇలా విసిరిన బంతిని వెంటనే లైన్ లోపలికి వచ్చి పట్టుకోవాలి. అప్పుడే అది క్యాచౌట్‌గా పరిగణిస్తారు. ఒకవేళ బౌండరీ లైన్ బయట నుంచి బంతిని రెండుసార్లు గాల్లోకి విసిరితే (ఆ సమయంలో ఫీల్డర్ గాల్లోనే ఉన్నా) అది సిక్స్‌గానే పరిగణిస్తారు. అంటే బౌండరీ లైన్ బయట ఫీల్డర్, బంతిని ఒకేసారి తాకాలి అన్నమాట. రెండుసార్లు గాల్లోకి ఎగురవేయడం ఇకపై కుదరదు. ఈ నయా రూల్ 2025-27 వరల్డ్‌టెస్టు ఛాంపియన్‌షిప్ కొత్త ఎడిషన్‌లో భాగంగా శ్రీలంక-బంగ్లాదేశ్ మధ్య జూన్ 17న జరగనున్న తొలి టెస్టు నుంచి అమలు కానుంది. ఐసీసీ నిర్వహించే అన్ని మ్యాచ్‌ల్లో ఈనెల నుంచే అమలు కానుంది. ఇక ఎమ్‌సీసీ రూల్స్‌లో మాత్రం 2026 అక్టోబర్ లో చేర్చనున్నారు.

# మార్క్‌రమ్, బవుమా వల్లే ఓటమి

## ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్

ఎయిడెన్ మార్క్‌రమ్, టెంబా బవుమా అసాధారణ బ్యాటింగ్‌తోనే తాము ఓటమిపాలయ్యామని ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అన్నాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025లో భాగంగా సౌతాఫ్రికాతో శనివారం ముగిసిన ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియా 5 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ గెలుపుతో సౌతాఫ్రికా 27 ఏళ్ల కలను సాకారం చేసుకుంది. ఎన్నో ఏళ్లుగా ఊరిస్తున్న ఐసీసీ టైటిల్‌ను అందుకుంది. తమపై పడిన చోకర్స్ ముద్రను ఈ విజయంతో చెరిపేసుకుంది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన ప్యాట్ కమిన్స్.. సౌతాఫ్రికా జట్టుపై ప్రశంసల జల్లు కురిపించాడు. ఈ విజయానికి వారు పూర్తి అర్హులని కితాబిచ్చాడు. కొన్ని విషయాల్లో తమ జట్టు విఫలమైందని, మార్క్‌రమ్, బవుమా తమకు అవకాశం ఇవ్వలేదని చెప్పాడు. 'పరిస్థితులు త్వరగా మారుతాయి. కానీ దురదృష్టవశాత్తు ఈ మ్యాచ్‌లో చాలా వేగంగా పరిస్థితి మా చేయి ధాటిపోయింది. మేం కొన్ని



విషయాల్లో మెరుగ్గా రాణించలేదు. మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యం తర్వాత ప్రత్యర్థిని త్వరగా ఔట్ చేయలేకపోయాం. నాలుగో ఇన్నింగ్స్‌లో సౌతాఫ్రికా మాకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. మా టాప్-7లో కొన్ని సమస్యలు ఉన్నాయి. గత రెండేళ్లుగా మా ఆటగాళ్లు అద్భుత ప్రదర్శన కనబర్చారు. తొలి రెండు రోజులు మా బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. మేం ప్రతీది ప్రయత్నించాం. నాథన్ లయన్ బాగానే బౌలింగ్ చేశాడు. కానీ అతనికి వికెట్ దక్కలేదు. మార్క్‌రమ్, బవుమా మాకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. సౌతాఫ్రికా జట్టు తమ సత్తా ఏంటో చాటి చెప్పింది. ఈ విజయానికి వారు పూర్తి అర్హులు. ఈ మ్యాచ్ అసాంతం వారు పట్టు వదల్లేదు. టెస్ట్ క్రికెట్ అంటే నాకు చాలా ఇష్టం. ఫైనల్‌కు చేరడమే గొప్ప ఘనత. రెండేళ్ల పాటు సాగిన టోర్నీని షూటౌట్ తరహాలో ఒక్క మ్యాచ్‌తోనే ఫలితం తేల్చడం అద్భుతం. ఫలితం మాకు అనుకూలంగా లేదు. కానీ ఇదో గొప్ప వారం.'అని ప్యాట్ కమిన్స్ చెప్పుకొచ్చాడు.

# రాబోయే మూడు టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్ ఇంగ్లాండ్‌లోనే!!

## బీసీసీఐ ఆశలకు బ్రేక్ వేస్తూ ఐసీసీ కీలక నిర్ణయం!

డబ్ల్యూటీసీ ఫైనల్స్‌కు బీసీసీఐ ఎన్నో ఆశలు పెట్టుకుంది. వాటికి బ్రేక్ వేస్తూ ఐసీసీ కీలక నిర్ణయం



తీసుకుంది. రాబోయే మూడు టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌ను ఇంగ్లాండ్‌లోనే నిర్వహించాలని ఐసీసీ నిర్ణయించినట్లు సమాచారం వచ్చింది. అసలు ఇది ఎంత వరకు నిజమనేది తెలియాల్సి ఉంది. దీనిపై అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది. టెస్ట్ ఫార్మాట్‌లో డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్ ఎంతో ప్రతిష్టాత్మకం. ఈ టోర్నమెంట్ విశేష ప్రేక్షకాదరణను కలిగి ఉంది. ఇలాంటి ప్రతిష్టాత్మక పోరుకు ఆతిథ్యం ఇవ్వాలని బీసీసీఐ ఆసక్తి చూపిస్తోంది. బీసీసీఐ ఆశలకు ఐసీసీ బ్రేక్ వేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కొనసాగుతున్నట్లుగానే డబ్ల్యూటీసీ ఫైనల్‌ను వచ్చే మూడు సీజన్లలోనూ ఇంగ్లాండ్‌లోనే నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ విషయం పై వచ్చే నెలలో అధికారికంగా ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది.ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్స్‌ను 2021 నుంచి నిర్వహిస్తున్నారు. 2023-25 సైకిల్ లో భాగంగా డబ్ల్యూటీసీ ఫైనల్ ఆస్ట్రేలియా - దక్షిణాఫ్రికా మధ్య లార్డ్స్ వేదికగా జరుగుతోంది. ఈ సీజన్‌తో కలిపి ఇప్పటివరకు మూడు ఎడిషన్లు ఫైనల్ మ్యాచ్‌లు జరిగాయి. ఈ ఫైనల్ మ్యాచ్‌లు ఇంగ్లాండ్‌లోని సౌతాంప్టన్, ఓవల్, లార్డ్స్ మైదానాల్లో నిర్వహించారు. అయితే భారత్‌లో కూడా ఈ ఫార్మాట్‌కు ఆదరణ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్‌కు భారత్‌కు ఆతిథ్య హక్కులు ఇవ్వాలని బీసీసీఐ కోరుతుంది. కానీ, బీసీసీఐ విజ్ఞప్తి పట్ల ఐసీసీ సుముఖత చూపడం లేదని సమాచారం.రాబోయే 2027, 2029, 2031సంవత్సరాలలో జరగనున్న డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్‌లకు ఇంగ్లాండ్‌కే ఆతిథ్య హక్కులు ఇవ్వాలని ఐసీసీ నిర్ణయించింది. దీనిపై ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డ్ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. జులైలో సింగపూర్ వేదికగా జరిగే ఐసీసీ వార్షిక సదస్సులో ఈ విషయం పై అధికారికంగా ఆమోదించి, ప్రకటనను విడుదల చేయనున్నట్లుగా క్రీడా వర్గాలు వెల్లడించాయి. ఈ విషయం పై పలు ఆంగ్ల మీడియాలలో కథనాలు వస్తున్నాయి.
డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్ నాలుగో రోజుకు చేరుకుంది. ఈ పోరులో దక్షిణాఫ్రికా విజయానికి మరింత చేరువైంది. 2025-27 సైకిల్ కూడా ఇంగ్లాండ్‌లోనే మొదలు పెట్టనున్నారు. జూన్ 20 నుంచి భారత్, ఇంగ్లాండ్ మధ్య 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ప్రారంభం కానుంది. ఇప్పటివరకు ఇండియా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు రెండుసార్లు వెళ్లినా, విజయాన్ని అందుకోలేకపోయింది.

# రాజబాబు స్మృతికి పురస్కారాలతో నివాళి

బొడ్డు రాజబాబు రంగస్థలం , టీవీ , సినిమా రంగంలో సుప్రసిద్ధ కళాకారుడు . ఆయన తో ఒకసారి పరిచయం ఏర్పడితే అది జీవితాంతం మర్చిపోలేం , ఆయన స్మృతికి నివాళిగా మిత్ర బృందం పురస్కారాల కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని ఆంధ్ర ప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ చెప్పారు . బొడ్డు రాజబాబు 68వ జయంతి , స్మారక పురస్కారాల కార్యక్రమం ఫిలిం నగర్ కల్చరల్ సెంటర్లో శుక్రవారం జరిగింది . ముఖ్య అతిధిగా వచ్చిన గోపాల కృష్ణ మాట్లాడుతూ ... రాజబాబు పేరుతో వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారిని సత్కరించి పురస్కారాలు అందజేయడం ఎంతో సముచితంగా ఉందని , రాజబాబు మా అందరికీ ఎంతో స్నేహపాత్రుడని అన్నారు . ఈ కార్యక్రంలో పురస్కారాలు అందుకున్న డి .ఎస్. ఎన్ .మూర్తి గారు మా గురువుగారు , భగీరథ గారు ఆత్మీయ మిత్రుడు . ఉగాది రోజు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు గారు భగీరథ గారికి కళారత్న అవార్డు బహూక రించారు .

మేమిద్దరం ఎన్ .టి .ఆర్ . సెంటినరీ కమిటీలో సభ్యులం అని చెప్పారు . భగీరథ గారు శ్రీకృష్ణదేవరాయల ప్రేమ కథను 'నాగలాదేవి' పేరుతో ఒక అద్భుతమైన పుస్తకం వ్రాశారు . ఆ పుస్తకాన్ని అందరూ చదివితీరాలి అని గోపాలకృష్ణ చెప్పారు . సీనియర్ నిర్మాత కె .ఎస్ . రామారావు మాట్లాడుతూ .. ప్రభుత్వాలే ప్రతి సంవత్సరం అవార్డులను ప్రదానం చేయలేకపోతున్నాయి . అలాంటిది రాజబాబు పేరుతో ప్రతి సంవత్సరం అవార్డులను అందిస్తున్నం



దుకు మిత్ర బృందాన్ని అభినందిస్తున్నా. వచ్చే సంవత్సరం నుంచి ఈ కార్యక్రమంలో మరింత మంది సినిమావారు పాల్గొనేలా చూడాలని కోరారు దర్శకుడు వీర శంకర్ మాట్లాడుతూ .. రాజబాబు చనిపోయినా ఇంకా ఆయన మిత్ర బృందం మనస్సులో పదిలంగా వున్నదని , రాజబాబు జన్మదినం అయినా జూన్ 13న పురస్కారాలు ప్రదానం చేసి ఒక వేడుకలా జరపడం , అదులో నన్ను భాగస్వామిని చేయడం సంతోషంగా ఉందని చెప్పారు . సీనియర్ జర్నలిస్ట్ భగీరథ మాట్లాడుతూ .. రాజబాబు మా అందరికీ అత్యంత ఆప్త మిత్రుడు , నాకు కళారత్న అవార్డు వచ్చిన సందర్భగా సత్కరిస్తున్న మిత్రులందరికీ కృతజ్ఞతలు . నాకోసం గుమ్మడి గోపాలకృష్ణ గారు విజయవాడ నుంచి రావడం నాకెంతో ఆనదాన్నిచ్చిందని,,సభలో పాల్గొన్న అతిధులందరికీ భగీరథ ధన్యవాదాలు తెలిపారు . నిర్వాహకులలో ఒకరైన కాకాని బ్రహ్మం మాట్లాడుతూ .. రాజబాబుకు మిత్రులంటే ప్రాణం , షూటింగ్ లేకపోతే ఆయన మిత్రులతోనే ఎక్కువ గడిపేవాడు. ఆయన పేరుతో ఇచ్చే ఈ పురస్కారాలకు ఆయన కుమారులు రమేష్ , వీరన్న చౌదరిల తోడ్పాటు వుంది . ఈ సంవత్సరం తొమ్మిది మంది ప్రతిభా వంతులకు పురస్కారాలను అందిస్తున్నా మని చెప్పారు . జ్యోతి పూర్ణిమ మాట్లాడుతూ .. రాజబాబు గారితో అభిషేకం , రాధా –మధు, మనసు –మమత సీరియల్స్ లో నటించాను . అందరినీ అందరినీ ఆప్యాయంగా పలక రించేవారు , ఆయన స్మృతులు ఎప్పుడూ మనతోనే ఉంటాయని చెప్పారు . ఈ కార్యక్రంలో దర్శకుడు బి .గోపాల్ , తుమ్మల రంగారావు , నిర్మాత డీవీకే రాజు , దర్శకుడు ఉప్పలపాటి నారాయణ రావు, ఆర్. నాగేశ్వరరావు , నర్రా వెంకట్ రావు,వి .కుమార్ ,వై .బాలాజీ , సూర్యతేజ , శైలజ ,గోరంట్ల సురేష్ ,అట్లూరి నాగేశ్వర రావు, క్రొత్తపల్లి శ్రీధర్ ప్రసాద్ , కొండపనేని ఉమామహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు . పురస్కారాలను దర్శకుడు వీర శంకర్, ఆచార్య డి .ఎస్. .ఎన్ .మూర్తి, కళారత్న భగీరథ , నటుడు జి .ఎస్ ,హరి ,పరిశోధకుడు జి జి .బసవ శంకర్ రావు , పాటల రచయిత వెనిగెళ్ల రాంబాబు ,విద్యావేత్త పూర్ణచంద్ర రావు ,నటి జ్యోతి పూర్ణిమ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సినీజోష్ పర్వతనేని రాంబాబు జన్మదినోత్సవాన్ని ఘనంగా జరిపారు.

## నరేష్ అగస్త్య, విపిన్, ఉమా దేవి కోట, సునేత్ర ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ 'మేఘాలు చెప్పిన ప్రేమ కథ' నుంచి 'సౌండ్ అఫ్ లవ్' సాంగ్ రిలీజ్

యంగ్ హీరో నరేష్ అగస్త్య, దర్శకుడు విపిన్ దర్శకత్వంలో, సునేత్ర ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ పై ఉమా దేవి కోట నిర్మించిన మ్యూజికల్ రొమాంటిక్ డ్రామా 'మేఘాలు చెప్పిన ప్రేమ కథ'లో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన రెండు టీజర్లు సినిమాపై అంచనాలను పెంచాయి. చిత్రంలో రబియా ఖతూన్ కథానాయిక. ఫస్ట్ సింగిల్ "సౌండ్ ఆఫ్ లవ్" విడుదలతో మేకర్స్ మ్యూజిక్ జర్నీ ప్రారంభించారు.



జస్టిన్ ప్రభాకరన్ "సౌండ్ ఆఫ్ లవ్"ని మనసుని కదిలించే సాంగ్ గా కంపోజ్ చేశారు. అన్నీ సహజమైన శబ్దాలతో ఈ సాంగ్ ని కంపోజ్ చేయడం విశేషం. గొప్ప ఆర్కెస్ట్రేషన్ తో ఈ పాట క్లాసిక్ రొమాంటిక్ మ్యూజిక్ ఎసెన్స్ ని అందించింది, 'సౌండ్ ఆఫ్ లవ్' కు రెహ్మాన్ పొయిటిక్ సాహిత్యం ఆకట్టుకుంది. ఎస్పీబీ చరణ్, షాషా తిరుపతి వాయిస్ లు మ్యూజికల్ గా వున్నాయి. విజువల్ గా పాట అద్భుతంగా వుంది. నరేష్ అగస్త్య, రబియా ఖటూన్ కెమిస్ట్రీ హార్ట్ ఫుల్ గా వుంది. మోహన కృష్ణ ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తు న్నారు, తోట తరణి ఆర్ట్ డైరెక్టర్ కాగా మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటర్. 'మేఘాలు చెప్పిన ప్రేమ కథ' మేకర్స్ ఈ చిత్రాన్ని త్వరలో థియేటర్లలో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. తారాగణం: నరేష్ అగస్త్య, రబియా ఖాతూన్, రాధిక శరత్‌కుమార్, తనికెళ్ల భరణి, వెంకటేష్ కాకుమాను, విద్యుల్లేఖ, సుమన్, ఆమని, తులసి, చైల్డ్ ఆర్టిస్ట్ మాస్టర్ కార్తికేయ, మోహన్ రామన్ .

## '8 వసంతాలు' ప్యూర్ లవ్ స్టోరీ

### వెరీ మెమరబుల్ రోల్ చేశాను సినిమాలోని ఎమోషన్ అందరికీ కనెక్ట్ అవుతుంది: హీరోయిన్ అనంతిక సనీల్‌కుమార్

పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన '8 వసంతాలు' ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించిన కాన్సెప్ట్–సెంట్రిక్ మూవీ. అనంతిక సనీల్‌కుమార్ లీడ్ రోల్ పోషించారు. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించిన 8 వసంతాలు సోల్ ఫుల్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం జూన్ 20న వరల్డ్ వైడ్ విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ అనంతిక సనీల్‌కుమార్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

ఈ సినిమా ప్రమోషన్స్ మెటీరియల్ చూస్తుంటే ఈ కథంతా మీ చుట్టూనే ఉంటుందనిపిస్తుంది?
–ఇది విమెన్ కి సంబంధించిన కథ. కథలో అమ్మాయి పాత్ర కీలకం అయిన ప్పటికీ మిగతా పాత్రలన్నిటికీ సమానంగా ప్రాముఖ్యత వుంది. ప్రతి క్యారెక్టర్ ఇంపార్టెంట్. ప్రతి క్యారెక్టర్ కి లేయర్స్ ఉంటాయి.

మ్యాడ్ తర్వాత ఈ సినిమాని ఎంచుకోవ డానికి కారణం?
–మంచి కథ కోసం వెయిట్ చేశాను. ఈ కథలో నేను కోరుకున్న ప్రతిదీ ఉంది. నాకు యాక్షన్, బ్యూటిఫుల్ లవ్ స్టోరీ చేయాలని ఉండేది. అవన్నీ కూడా ఈ కథలోనే కుదిరాయి. ఫర్ఫార్మెన్స్ చేయడానికి చాలా మంచి స్కోప్ ఉండే క్యారెక్టర్.

కథ చదివినప్పుడు చాలా కనెక్ట్ అయ్యాను. లిటరల్ గా ఏడ్చేశాను. అంత ఎమోషనల్ చెప్తున్న కథ ఇది. నేను శుద్ధి యోగ్య పాత్రలో కనిపిస్తాను. తను ఒక రచయిత అలాగే తనకి మార్షల్ ఆర్ట్స్ నేపథ్యం కూడా ఉంటుంది.

ఈ ప్రేమ కథలో ప్రత్యేకత ఏమిటి ?
చాలా ప్యూర్ లవ్ స్టోరీ ఇది. రియల్ ఒక జీవితాన్ని చూస్తున్న అనుభూతి కలుగుతుంది. అన్ని ఏజ్ గ్రూప్స్ కి



రిలేట్ అవుతుంది.

ఈ సినిమా కోసం ఎలా ప్రిపేర్ అయ్యారు?
–నాకు బ్లాక్ బెల్ట్ వచ్చు. ఈ సినిమా కోసం కళరి ఫైట్ నేర్చుకున్నాను. అలాగే Wing Chun అనే చైనీస్ ఆర్ట్ ఫామ్ ని కూడా నేర్చుకున్నాను. దాని కోసం మూడు నెలలు అంజి మాస్టర్ దగ్గర ట్రైనింగ్ తీసుకున్నాను.

మిగతా నటీనటుల గురించి?
హను రెడ్డి వెరీ గుడ్ యాక్టర్ . చాలా ఫాస్ట్ గా నేర్చుకుంటారు. రవి కూడా చాలా మంచి యాక్టర్. ఎంత పెద్ద డైలాగ్ అయినా సులువుగా చెప్పగలరు.

డైరెక్టర్ ఫణీంద్ర గురించి
ఫణీంద్ర గారు నాకు గురువు లాంటి వారు. ఈ జర్నీలో ఎన్నో విషయాలు ఆయన నుంచి నేర్చుకున్నాను. ఆయన క్లియర్ విజన్ తో ఉంటారు. చాలా పాషనేట్ ఫిలిం మేకర్. ఆయనతో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్పీరియన్స్.

శుద్ధి అయోగ్య అనేది చాలా ఎమోషనల్ క్యారెక్టర్ కదా.. షూట్ తర్వాత ఎలా అనిపించింది?
–ఇంటికి వచ్చిన తర్వాత అద్దం చూసుకుంటే చాలా మిస్సింగ్ ఫీలింగ్ అనిపిస్తుంది. ఆ క్యారెక్టర్, బిహేవియర్ అవన్నీ నాకు గుర్తుచ్చేవి. వెరీ మెమరబుల్ క్యారెక్టర్.

మైత్రి మూవీ మేకర్స్ గురించి ?
–మైత్రి మూవీ మేకర్స్ తో వర్క్ చేయడం అద్భుతమైన ఎక్స్పీరియన్స్. నన్ను బిలీవ్ చేసి ఈ ప్రాజెక్టులో తీసుకున్నందుకు నిర్మాతలకు థాంక్స్ చెప్తున్నాను. ఈ జర్నీలో చాలా సపోర్ట్ చేశారు. ఇలాంటి సినిమాని తీయడానికి చాలా గట్స్ కావాలి.

మ్యూజిక్ గురించి?
–హేషమ్ రెండు బ్యూటీఫుల్ సాంగ్స్ ఇచ్చారు. రెండు పాటలు ఆడియన్స్ కి చాలా నచ్చాయి. బ్యాగ్రౌండ్ స్కోర్ కూడా అద్భుతంగా ఉంటుంది.


మీరు యాక్టర్ కాకపోయినా ఇంకేం అయ్యేవారు?
–పొలిటీషియన్ అవ్వాలని ఉంది నా కోరిక. అందుకే లా చదువుతున్నాను. అయితే అది ఇప్పుడు కాదు నాకు ఒక 40 ఏళ్ళు వచ్చిన తర్వాత(నవ్వుతూ)

మీకు డ్రీమ్ రోల్స్ ఉన్నాయా?
పవర్ఫుల్ అండ్ స్ట్రాంగ్ రోల్స్ చేయడానికి ఇష్టపడతాను.

## సిఎంతో సినీ పెద్దలతో భేటీ నేడే

**22వ తేదీకి బదులు ఆదివారానికి మార్పు**
**నేటి సాయంత్రంచంద్రబాబుతో ప్రముఖులు సమావేశం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుతో సినీ ఇండస్ట్రీ పెద్దల సమావేశం తేదీల్లో మార్పులు చేశారు. ఈ నెల 22వ తేదీకి బదులు ఆదివారం సీఎంతో భేటీ కావాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం నాడు సాయంత్రం 4గంటలకి అమరావతిలో సీఎం చంద్రబాబుతో తెలుగు సినీ పరిశ్రమ ప్రముఖులు భేటీ కానున్నారు. కాగా, ఈ సమావేశానికి పవన్ కళ్యాణ్ నేతృత్వం వహించబోతున్నారు.పవన్ కళ్యాణ్ సినిమా షూటింగ్ కోసం విదేశాలకు వెళ్లనున్నారు.. ఈ నేపథ్యంలో ఆదివారమే సినీ పెద్దల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ భేటీలో సినిమాల్లో తమకు ఎదురవుతున్న సమస్యలు, ఏపీలో షూటింగ్లకు పర్మిషన్, లొకేషన్ సమస్యలు, పన్నుల విధానం, సినీ పరిశ్రమ అభివృద్ధి



తదితర అంశాలపై ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది. ఏపీలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం చంద్రబాబుతో సినీ పెద్దలు సమావేశం కావడం ఇదే మొదటిసారి. ఇప్పటి వరకు సినిమావాళ్లు సీఎంను కలవకపోవడంతో ఇటీవల పవన్ కళ్యాణ్ తీవ్రంగా మండిపడిన విషయం తెలిసిందే. అలాగే, ఏపీలో థియేటర్ల పరిస్థితి.. సదుపాయాలకు సంబంధించి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఇటీవల సినిమాటోగ్రఫీ శాఖ ఆదేశాలు జారీ చేసింది. రంగంలోకి దిగిన అధికారులు.. థియేటర్లలో తనిఖీలు చేపట్టారు. మరోవైపు, రాష్ట్ర విభజన జరిగి 11 ఏళ్ళు అయినా పూర్తిగా సినీ ఇండస్ట్రీ రాలేదు.. కనీసం సింగిల్ షెడ్యూల్ సినిమా కూడా ఏపీలో తీయలేని పరిస్థితి ఏర్పడింది. ఈ పరిణామాలతో ఈ సమావేశానికి మరింత ప్రాధాన్యత చోటు చేసుకుంది. కేవలం సినిమా టిక్కెటల్ ధరలు పెంచుకునే క్రమంలో మాత్రమే కలుస్తున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. ప్రభుత్వం ఏం చెబుతుంది, సినీ ప్రముఖులు ఏం కోరతారనే అంశంపై ఉత్కంఠ కొనసాగుతుంది.

## లిప్‌లాక్‌లకు తాను దూరం

### ఓ సినిమాలో అలా నటించినా..ఎడిటింగ్‌లో కట్ అలనాటి హీరోయిన్ మధుబాల అంతరంగం

'రోజా' మూవీతో సినీ ప్రియుల హృదయాలు గెలుచుకున్న నటి మధుబాల. ఆ తరవాత జెంటిల్‌మెన్, అల్లరి ప్రియుడు వంటి సూపర్ చిత్రాల్లో మధుబాల పేరు సంపాదించుకుంది. మధుబాల ప్రస్తుతం 'కన్నప్ప' కోసం వర్క్ చేస్తున్నారు. ప్రస్తుతం సహాయ నటి పాత్రల్లో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తోన్న ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ ఆరంభంలో ఎదుర్కొన్న పలు ఇబ్బందుల గురించి మాట్లాడారు. ముఖ్యంగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినప్పుడు నటిగా తాను కొన్ని షరతులు పెట్టుకున్నానని తెలిపారు. ఒక సినిమా కోసం తాను ఆ రూల్ బ్రేక్ చేయాల్సి వచ్చిందన్నారు. తీరా చూస్తే ఆ సన్నివేశాన్ని తొలగించారని వెల్లడించారు. స్కిన్ షో లేదా ముద్దు సన్నివేశాల్లో నటించడం నాకు నచ్చేది కాదు. అందుకే కథానాయికగా ఎంట్రీ ఇచ్చిన సమయంలోనే ఆయా సన్నివేశాల్లో నటించకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఆ కారణంతోనే చాలా సినిమాలు వదులుకున్నా. అయితే, ఓ సినిమా కోసం నేను ఆ రూల్ బ్రేక్ చేయాల్సి వచ్చింది. సెట్‌లోకి అడుగుపెట్టిన తర్వాత కిస్ సీన్ చేయాలని టీమ్ చెప్పింది. నేను అందుకు అంగీకరించలేదు. కాకపోతే, ఆ



సీన్ ముఖ్యమని టీమ్ చెప్పడంతో చేసేది లేకపోయింది. దాంతో లిప్ కిస్ సీన్‌లో యాక్ట్ చేశా. అది నన్నెంతో ఇబ్బంది పెట్టింది. తీరా చూస్తే ఎడిటింగ్ సమయంలో ఆ సన్నివేశం అవసరం లేదని టీమ్ భావించింది. దాంతో సీన్‌ను తొలగించేశారు. ఆ విషయంలో దర్శకుడితో నేను ఏమీ గొడవ పడలేదు. సినిమా కోసం ఎలాంటి సన్నివేశాల్లోనైనా యాక్ట్ చేయాల్సి ఉంటుందని కొంతమంది సీనియర్ నటీమణులను చూశాక నాకు అర్థమైందని మధుబాల చెప్పారు. సల్మాన్ ఖాన్, షారుక్ ఖాన్ చిత్రాల్లో నటించే అవకాశం తనకు వచ్చిందని.. ఆడిషన్స్‌లోనూ తాను పాల్గొన్నానని ఆమె తెలిపారు. అయితే, ఆయా సినిమాలు చివరకు వేరే వాళ్లను వరించాయన్నారు. 'బాజీగర్'లో నటించే అవకాశం మొదట తనకే వచ్చిందని మధు చెప్పారు. పాత్రకు సరైన ప్రాధాన్యం లేదనే ఉద్దేశంతో తాను ఆ ఆఫర్ వదులుకున్నానన్నారు. అదే రోల్‌లో శిల్పాశెట్టి యాక్ట్ చేశారని వివరించారు.

## vసన్ నెక్ట్స్‌లో విజయవంతంగా దూసుకుపోతోన్న సుమయా రెడ్డి 'డియర్ ఉమ'

సుమయా రెడ్డి నిర్మాతగా, హీరోయిన్‌గా, రచయితగా చేసిన చిత్రం 'డియర్ ఉమ'. సమాజాన్ని మేల్కొపే ఓ కథతో సుమయా రెడ్డి చేసిన ఈ మొదటి ప్రయత్నం థియేటర్లో అందరినీ ఆకట్టుకుంది. మంచి సందేశాత్మక చిత్రంగా 'డియర్ ఉమ' నిలిచింది. నటిగా, నిర్మాతగా, కథా రచయితగా సుమయా రెడ్డికి మంచి పేరు వచ్చింది. థియేటర్లలో మంచి ఆదరణను దక్కించుకున్న ఈ చిత్రం ఇప్పుడు సన్ NXT లో ప్రసారం అవుతోంది. ఈ చిత్రం ఓటీటీలో మరింత ఎక్కువగా ట్రెండ్ అవుతోంది.

సుమయా రెడ్డి తన సొంత బ్యానర్ అయిన సుమ చిత్ర ఆర్ట్స్‌పై రచయిత, నిర్మాతగా 'డియర్ ఉమ' నిర్మించింది. ఆమె సరసన పృథ్వీ అంబర్ నటించారు. సాయి రాజేష్ మహాదేవ్ దర్శకత్వం వహించారు. ఇక ఈ మూవీకి సుయమా రెడ్డి స్క్రీన్ ప్లే, సంభాషణలు కూడా రాశారు.

కార్పొరేట్ రంగం, వైద్య రంగంలోని లోపాల్ని ఎత్తి చూపుతు తీసిన ఈ 'డియర్ ఉమ' ప్రస్తుతం అన్ని వర్గాల ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటోంది. సుమయా రెడ్డి నటన, ప్రజెన్స్, పృథ్వీ అంబర్ పోషించిన పాత్ర ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌ను మెప్పించాయి. నగేష్ లైన్ ప్రొడ్యూసర్‌గా, నితిన్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా, రాజ్ తోట సినిమాటోగ్రఫర్‌గా పని చేశారు. రధన్ ఈ చిత్రానికి మంచి సంగీతాన్ని అందించారు. ప్రస్తుతం ఈ చిత్రం సన్ నెక్ట్స్‌లో టాప్‌లో ట్రెండ్ అవుతోంది.



## కుబేర మూవీ టీజర్ విడుదలకు రంగం సిద్ధం

### హైదరాబాద్ వేదికగా నేడు గ్రాండ్ ఈవెంట్

శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం కుబేర టీజర్ విడుదలకు రంగం సిద్ధం అయ్యింది. హైదరాబాద్ వేదికగా ఆదవారం ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. వచ్చే వారం రిలీజ్ కాబోతున్న కుబేర సినిమాపై ఆడియెన్స్‌లో ఉన్న ఎక్స్‌పెక్టేషన్స్ అన్నీ ఇన్నీ కావు. ఎప్పుడెప్పుడు సినిమా రిలీజవుతుందా అని ఉత్కంఠగా వేయిట్ చేస్తున్నారు.పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కుతున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర సినిమాస్ , అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తుండగా. ఈ జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే..ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుకను వాయిదా వేసిన విషయం తెలిసిందే. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం జరగడంతో ఈ వేడుకను వాయిదా వేసుకున్నారు. తాజాగా ఈ వేడుకకి సంబంధించి కొత్త డేట్‌ని ప్రకటించారు. కుబేరా ప్రీ రిలీజ్ వేడుకను జూన్ 15న హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించ బోతున్నట్లు తెలిపారు. అలాగే ఈ మూవీ నుంచి రేపు –ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు– చిత్రయూనిట్ ప్రకటించింది. ఈ కార్యక్రమానికి చిత్రబృందంతో పాటు పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉంది. ట్రైలర్ లాంచ్‌తో సినిమాపై మరింత హైప్ పెరిగేలా ప్లాన్ చేస్తున్నారు మేకర్స్.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756